విశాలాంధ్ర

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-70	రు. 5-00
3 నెలలకు	14-00	15-00
6 నెలలకు	28-20	30-00
సంవత్సరమునకు	56-40	60-00

దినపత్రిక 15 పైసలు
ఆదివారంసంచిక 20 పైసలు
చందా వివరాలు

VISALAANDHRA Phone No. 75301

ఉదయం

Regd. No. 202

విశాలాంధ్ర

సంపుటి 22 సంచిక 85
విజయవాడ 10-6-72 శనివారం
6 పేజీలు 15 పై.

706270



కర్పూరం కాటుక
రాంబిర్ అండ్ కో., : : బొంబాయి-4
దర్బార్ గంధం, కుంకుమ తయారు చేయువారు

రాష్ట్రంలోని అగ్ని బాధితులకు తక్షణ సాయం అందించాలి

రాష్ట్రప్రభుత్వానికి, ప్రధానికి కమ్యూనిస్టునాయకులు శ్రీయుతులు శ్రీకృష్ణ, వై.వి. కృష్ణారావుల విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 9

రాష్ట్రంలోని అగ్ని బాధితులకు తక్షణ సహాయాన్ని అందించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికీ, ప్రధానికీ శ్రీయుతులు వి. శ్రీకృష్ణ, వై. వి కృష్ణారావులు నేడు విజ్ఞప్తి చేశారు.

లెజిస్లేచర్ కమ్యూనిస్టుపార్టీ తరపున వారు ఈ క్రింది పత్రికా ప్రకటనను విడుదల చేశారు:

"గత వారం మన రాష్ట్రంలోని అనేక పట్టణాలలోనూ, గ్రామాలలోనూ వరుసగా అగ్నిప్రమాదాలు సంభవించాయి. గుంటూరు తాలూకా చమళ్ళమూడి గ్రామం నుంచి హృదయవిదారక వార్తలు వచ్చాయి. ఈ అగ్నిప్రమాదాలలో కనీ వినీ ఎరుగని నష్టాలు మనుష్యులకు, ఆస్తులకు సంభవించాయి. ఈ అగ్నిప్రమాదాలలో గురైన ప్రజలకు హృదయపూర్వక సానుభూతిని వ్యక్తం చేస్తున్నాం.

"విజయవాడ, గుంటూరు, కాకినాడ, రాజమండ్రి పట్టణాలలో యింతకు ముందెన్నడూ ఎరుగని రీతిలో అగ్ని ప్రమాదాల బీభత్సం చెలరేగింది."

"రొక్కం, వస్త్ర రూపేణా సహాయాన్ని అందించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అగ్ని బాధితులను తక్షణమే ఆదుకోనవలసిందిగా ప్రజానీకానికి, రాజకీయ సంస్థలకు, ధర్మసంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

దీనివలన తాత్కాలిక సహాయం లభిస్తుంది. అయితే ఈ ప్రమాదాలు ప్రతియేడాది ఒక లక్షణంగా తయ్యారయ్యాయి. జాతీయ సంపదకు పెద్దనష్టాన్ని కలుగచేశాయి. బాధితుల బాధలు చెప్పనలవిగానివి".

"ఈ అంశాన్నిగురించిప్రభుత్వంతీవ్రంగా ఆలోచించాలి. అత్యవసర ప్రాతిపదికపై ముందు నివారణ కార్యక్రమాన్ని చేబట్టాలి. ఇలాంటి వైపరీత్యాలు జరగకుండా చేయడానికి పూరిపాకల నివాసులకు పక్కానివాసాలు కలుగజేయడానికిగాను ప్లాట్లతో కూడిన అంతస్థుల భవనాల నిర్మాణాన్ని ప్రారంభించాలి. ఈ విషయంలో జీవితభీమా కార్పొరేషన్, యితర ఆర్థిక సంస్థల నుంచి అవసరమైన నిధులు సమీకరించాలి."

"ప్రత్యేక సహాయం కొరకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలి."

"ఈ విషయంలో ఎటువంటి జాప్యం జరగకూడదు. అవసరమై ఉన్న వారికి పక్కా నివాసాలను కలుగజేసే పథకంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాం. బాధితులకు తక్షణ సహాయాన్ని అందించాలి. ప్రధాని ప్రత్యేకనిధి నుంచి అగ్ని బాధితులకు తక్షణ సహాయాన్ని అందించవలసిందిగా ప్రధానికి విజ్ఞప్తి చేస్తున్నాం."

"ఈ తీవ్ర పరిస్థితిని ఎదుర్కొనడానికి ఐక్య సహాయక కమిటీలు అవసరం."

ముగ్గురి సజీవదహనం

ఫైర్ ఆఫీసర్ ప్రకటన

విజయవాడ, జూన్ 8

నేడు భాస్కరరావుపేటలో జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు సజీవంగా కాలిపోయారని టౌన్ ఫైర్ ఆఫీసర్ చెప్పారు.

ఏడుగురి శరీరాలు మంటలకు కాలిపోయాయని వారిని ఆసుపత్రిలో ఎయిర్ కండిషన్ గదిలోపెట్టి చికిత్స చేస్తున్నారని, యిద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని ఆయన చెప్పారు.

నేటిరాత్రి ముత్యాలంపాడులో అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు కనిపించగానే అప్రమత్తంగావున్న అగ్నిమాపక దళంవారువెళ్ళి వెంటనే ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఒక యిల్లు దగ్ధమైంది.

చమళ్ళమూడి అగ్నిప్రమాద వివరాలు

రు. 20 లక్షల ఆస్తి నష్టం

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, జూన్ 9

గుంటూరు తాలూకా చమళ్ళమూడి గ్రామంలో ఈ నెల 7వ తేదీన జరిగిన భయంకర అగ్నిప్రమాదంలో ఆరుగురు సజీవ దహనం అయ్యారు. గ్రామంలో 3 వంతులు అనగా 384 ఇళ్ళు భస్మీపటలమయినవి. సుమారు ఇరవై లక్షల రూపాయల ఆస్తినష్టం కలిగింది. 6 గురు చనిపోగా మరో ఇద్దరు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో విషమకాలి ప్రమాదకర స్థితిలో వున్నారు.

7 వ తేదీ సాయంత్రం సుమారు 2-30 గంటలకు షేకొరంతో అను వారి ఇంటికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకున్నది. అదే సమయంలో తీవ్రంగా పడమర వైపునుంచి వెచ్చటి వడగాలులు వీచటం, గ్రామ చెరువులో నీరు పూర్తిగా ఎండిపోయి వున్నందున అగ్నిజ్వాలలు విజృంభించాయి. ఫలితంగా గ్రామంలో 3 వంతులు భస్మీపటలమయిపోయింది. హరిజనవాడలో మాలపల్లి, మాదిగపల్లిలో [illegible]

మృత్యువుతో పోరాటం

గ్రామంలో మర్రి బజారులోని నాగులేటి రాఘవయ్య అను 80 సంవత్సరాల వృద్ధుడు పడమటి బజారులో కొండకావూరు రత్తయ్య అను మరో వృద్ధుడు మంటల్లో నుంచి తప్పించుకొని బయటపడుటకని బయటకు పరుగెత్తిపోయి ఎదురు దెబ్బ తగిలి బోర్లాగా ముందుకుపడి మంటల్లో కాలిపోయారు.

కొడాలి సూరమ్మ అను 45 సంవత్సరాల మహిళ, ఆమె కూతురు సుబ్బాయమ్మ అను 14 సంవత్సరాల బాలిక, ఆమె రజస్వల అయినందున బయటకు కదలరాదను మూఢాచారమునకు జంకి బయటకురాక ఇంట్లో మంటల్లో కాలిపోయారు

మరణించిన నాగుబడి రాఘవయ్యతో పాటు ఎర్రావతి అను 8 సంవత్సరాల ఆయనమనుమరాలు సైతం మంటల్లో కాలిపోయింది.

గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాలలో ఎంతో ఆప్తురాలిగా వుంటూ అన్ని ప్రజాహితకార్యక్రమాలలో ముందుండి పనిచేసే శ్రీమతి కొడాలి అచ్చెమ్మ గారు సైతం మంటలోనే కాలిపోయింది. [illegible]

(మిగతా 5 వ పేజీలో)

బీహార్ శాసనమండలి నుంచి కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

పాట్నా, జూన్ 9

ప్రభుత్వేతర ప్రాథమిక పాఠశాలటీచర్ల డిమాండ్లకు సంబంధించి ప్రకటన చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందటాన్ని నిరసిస్తూ నేడు బీహారు శాసనమండలి నుంచి కమ్యూనిస్టు సభ్యులు వాకౌట్ చేశారు.

ఈ వాకౌట్‌లో జనసంఘ్, సిండికేటు టీచర్ల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

ఒక వాయిదా తీర్మానానికి సమాధానమిస్తూ రాష్ట్ర విద్యాశాఖ స్టేట్ మంత్రి, శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటనకాపి తన వద్దలేనందువల్ల, ఈ సమస్యపై ప్రకటన చేసేందుకు తన అశక్తతను వెల్లడించారు. దీనికి నిరసనగా సభ్యులు వాకౌట్ చేశారు.

ప్రభుత్వం జూన్ 12 వ తేదీన సమాధానం యివ్వవలసిందిగా అధ్యక్షస్థానంలో వున్న శ్రీ చేత్కర్ ఝా నిర్ణయించారు.

3 విమానాల కూల్చివేత

టోక్యో, జూన్ 9

ఉత్తర వియత్నాంపై నేడు 3 అమెరికా యుద్ధ విమానాలు కూల్చివేయబడ్డాయని వియత్నాం న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.

రెండు యఫ్.4 విమానాలు రాజధాని హానోయ్ హాతే ప్రాంతాలపైనా, ఒక ఎ.7 విమానాన్ని హైఫాంగ్ నగరంపైనా కూల్చివేశారు.

వ్యక్తి మృతి

కానూరు అగ్ని ప్రమాదంలో

విజయవాడ, జూన్ 9

విజయవాడ సమీపంలోని కానూరు గ్రామంలో నేటి మధ్యాహ్నం 12 గంటలకుసంభవించిన అగ్ని ప్రమాదంలో ఒకరు మృతిచెందినట్లు అనధికార వార్తలు తెలియజేస్తున్నాయి.

ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 9

విజయవాడలో నేడు రికార్డు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 114.8 ఫారన్‌హీట్ డిగ్రీలు.

రాష్ట్రంలో పలు చోట్ల అగ్ని ప్రమాదాలు

తిరువూరు, జూన్ 9

కృష్ణాజిల్లా, తిరువూరు తాలూకా కాకొలిఅర్ల గ్రామంలో యీ నెల 6వ తేదీన ఘోరమైన అగ్ని ప్రమాదం జరిగింది. 254 యిళ్ళు, పశువుల కొట్టాలు భస్మీపటలం అయి [illegible] వుంటుందని అంచనా వేస్తున్నారు.

ప్రక్కనేవున్న నెమలి గ్రామస్తులు 10½ బస్తాలు, గంపలగూడెం హెల్త్ సెంటరు డాక్టరు బస్తా బియ్యం అగ్నిబాధితులకు సహాయంగా పంపారు. అగ్నిబాధితులు తీవ్ర [illegible]

ఆకిరిపల్లిలో అగ్నిప్రమాదం

200 ఇళ్ళు దగ్ధం

నూజివీడు, జూన్ 9

[illegible] సుమారు 10-12 లక్షల నష్టం [illegible]

(మిగతా 5 వ పేజీలో)

జూన్ 15 న పారిశ్రామిక సంబంధాల దినం

జయప్రదం చేయవలసిందిగా జోశ్యభట్ల, రాజబహదూర్‌గౌడ్‌ల విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జూన్ 9

జూన్ 15న ప్రజాతంత్ర పారిశ్రామిక సంబంధాల దినాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు జోశ్యభట్ల సత్యనారాయణ, డా॥ రాజబహదూర్ గౌడ్‌లు నేడిక్కడ ఒక ప్రకటనలో అనుబంధసంఘాలన్నింటికీ విజ్ఞప్తిచేశారు.

ఆ ప్రకటనలో యిలా వుంది:

"జూన్ 15 న ప్రజాతంత్ర పారిశ్రామిక సంబంధాల దినం"గా పాటించవలసిందిగా అనుబంధసంఘాలన్నిటికీ అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ పిలుపునిచ్చింది. ఆ రోజున సభలు, ప్రదర్శనలు జరపవలసిందిగా యూనియన్లకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ సమస్యపై ఇతర కేంద్ర సంఘాలకు అనుబంధంగానున్న యూనియన్లను కూడ సమీకరించడానికి ప్రయత్నించాలి."

"పెట్టుబడిదారులను ఎదుర్కొనేందుకు తన యూనియన్ పటిష్టం కావాల్సిన అవసరం ఉన్నదని కార్మికుడు కోరుకుంటున్నాడు. సామాజిక అన్యాయానికి, పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడే సాధనమైన ప్రజాసంఘం ఉద్దేశ్యాన్ని మానవజాతికి ప్రసాదించింది. కార్మిక వర్గం, ట్రేడ్ యూనియన్ సమిష్టి సంప్రదింపుల యంత్రాంగం. సమిష్టి సంప్రదింపులపైన ఆధారపడినదే సమ్మె హక్కు."

"అందుచేత పెట్టుబడిదారుల చరిత్ర తెలుపుతున్న దేమిటంటే ట్రేడ్ యూనియన్‌ను నిర్మించే హక్కుపైన, సమ్మె హక్కుపైన పెట్టుబడిదారీ, బూర్జువా ప్రభుత్వాలు నిరంతరం దాడి చేస్తూ వచ్చాయి."

"మన దేశంలోకూడ ట్రేడ్ యూనియన్లపైన, సమ్మె హక్కుపైన నిరంతరం దాడి జరుగుతూనే ఉంది."

"మెజారిటీ కార్మికుల సభ్యత్వంతో నున్న ట్రేడ్ యూనియన్లను నిష్పక్షంగాను, వేషరతుగాను గుర్తించాలి. గుర్తింపు విషయంలో వివాదం యేర్పడినపుడు మధ్యవర్తిత్వ, ప్రశ్నార్థకమైన పద్ధతులద్వారా గాక, ప్రజాతంత్ర క్రమంద్వారా మెజారిటీని నిర్ధయించాలి."

"సమిష్టి సంప్రదింపుల హక్కు భంగం లేని విధంగా యూనియన్లకుండాలి. సమ్మె హక్కుపై నున్న ఆంక్షలన్నింటినీ తొలగించడం ద్వారానే సమిష్టి సంప్రదింపులను గ్యారంటీ చేయగలం."

"యూనియన్‌లో చేరే హక్కు, సమిష్టి సంప్రదింపులు, అవసరమైతే సమ్మెహక్కు ప్రాతిపదికపై ప్రజాతంత్ర పారిశ్రామిక సంబంధాల చట్టాన్ని, యంత్రాంగాన్ని తీసుక రావడానికి యూనియన్లు సమీకృతం కావాలి".

"ఇది మన ప్రాథమిక హక్కు. మనం దీనిని సాధించాలి."

పలు చోట్ల అగ్నిప్రమాదాలు

విజయవాడ, జూన్ 9

విజయవాడ సమీపంలోవున్న కానూరులో యీ రోజు మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగినట్లు, విజయవాడనుండి అగ్నిమాపక దళాలు వెళ్ళినట్లు ఫైర్ ఆఫీసు సిబ్బంది ద్వారా తెలిసింది.

విజయవాడకు ఉత్తరంగావున్న నున్నలో గూడా అగ్నిప్రమాదం జరిగింది. విజయవాడకు దక్షిణంగావున్న తాడేపల్లిలో ఒక గడ్డివామి తగులబడింది.

బంగ్లాదేశ్, భారత్ ప్రణాళికాసంఘాల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 9

మున్ముందు జరగబోయే ఏ వివరమైన చర్చలకైనా విశాల పరిధిరూపొందించడానికి నేడు బంగ్లాదేశ్ ప్రణాళికా సంఘ ప్రతినిధులకూ, భారతదేశ ప్రణాళికాసంఘం, ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రతినిధుల మధ్య విస్తృత సమావేశం నేడు జరిగింది. బంగ్లాదేశ్ ప్రణాళికా సంఘానికి బంగ్లాదేశ్ ఆర్థిక మంత్రి తాజుద్దీన్‌అహ్మద్ నాయకత్వం వహించారు.

ఈ రోజు మధ్యాహ్నం కూడా చర్చలు జరుగుతాయి. వచ్చే రెండు రోజులపాటు ఈ చర్చలు కొనసాగుతాయని తెలుస్తోంది.

భారత - బంగ్లా ప్రధానుల మధ్య జరిగిన ఒప్పందం ఎంత వరకు అమలు జరపడానికి అవకాశం ఉందో పరిశీలించేందుకు ఈ సమావేశం ప్రారంభమైంది. దీర్ఘ కాలిక, స్వల్పకాలిక పథకాలను రూపొందించడానికి ఈ సమావేశం జరుగుతున్నట్టు ప్లానింగు కమీషన్ సభ్యులు ప్రొఫెసర్ ఎస్. చక్రవర్తి తమ ఉపోద్ఘాతోపన్యాసంలో అన్నారు.

జీపు కొనేందుకు టీచర్లనుండి డబ్బు గుంజిన

ఖమ్మం జిల్లాపరిషత్ ఛైర్మన్‌పై విచారణ

ఖమ్మం, జూన్ 9

ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ భువనసుందరరెడ్డి స్వంత జీపు కొనే నిమిత్తమై ఉపాధ్యాయులనుండి తలా వది రూపాయలు వసూలు చేసిన విషయం "విశాలాంధ్ర" ద్వారా బయట పడగానే జిల్లాలోపెద్దసంచలనంకలిగింది. అనేకమంది ఉపాధ్యాయులు ప్రభుత్వానికి కూడా ఫిర్యాదు చేశారు, దానిపైన విచారణ జరపాలని శ్రీ ఖాదర్ ఆలీ పంచాయితీరాజ్ శాఖను కోరిన ఫలితంగా పంచాయితీరాజ్ డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎం. సి. ఎస్. ప్రసాదరావు ఖమ్మం వచ్చి యీ నెల 7, 8 తేదీలలో బహిరంగ విచారణ జరిపారు.

ఉపాధ్యాయుల సాక్ష్యం

ఛైర్మన్ గావించిన అక్రమ వసూళ్ళనుగురించి సాక్ష్యమిచ్చేందుకు వచ్చిన ఉపాధ్యాయులపై తన కిరాయి గూండా [illegible] వేయబడింది. తరువాత అధికారి స్వయంగా గ్రామాలకువెళ్ళి విచారణ జరుపుతాడని అనుకుంటున్నారు.

ఈ విచారణ జరగడం ఖమ్మం జిల్లాలో గొప్ప సంచలనం కలిగించింది. ఫలితంకోసం అనేకమంది ప్రజలు, ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు.

(వి. వి.)

ఆంధ్ర మెట్రిక్
పరీక్షా ఫలితాలు
రేపటి సంచికలో

ఆర్.టి.సి. ఉద్యోగుల వేతనాల విషయమై చర్చలు

ముఖ్యమంత్రి సమక్షంలో

హైదరాబాద్, జూన్ 9

[illegible]

(మిగతా 2 వ పేజీలో)

రాముడు "మనిషి కొంటివాడు డాక్టర్ కాలేడు"
జయన్న "దబ్బునిట్ రైట్. ఏనాటికైనా నీ అభిప్రాయన్ని మార్చుకుంటాను"
శ్రీగణేశ చిత్రాలయ
శాంతినిలయం
[illegible]
[illegible]
[illegible] B.A



నేటి రాత్రి గం. 9-30 ని. లకు [illegible] రేడియో కార్యక్రమం వివిధభారతిలో వినండి.



భాస్కరరావుపేట, కృష్ణలంక, భ్రమరాంబపురం ప్రాంతాల్లో నిన్న జరిగిన ఘోరమైన అగ్ని ప్రమాదం దృశ్యాలు.

ఆయుధాలకోసం సెంటోపై భుట్టో వత్తిడి

రావల్పిండి, జూన్ 9

రక్షణ అవసరాలకు తగిన ఆయుధాలను చైనా సరఫరాచేయలేదు. కనుక అమెరికాతోపాటు సెంటోకూటమి సభ్యులుఆయుధాలు ఇవ్వకపోతే ఆ కూటమి నుండి ఉపసంహరించుకుంటామని పాక్ అధ్యక్షుడు భుట్టో వివరించినట్లు ప్రభుత్వ ట్రస్ట్ ఆధిపత్యంలో ఉన్న పాకిస్తాన్ టైమ్స్ నిన్న తెలిపింది.

సాధారణంగా అధికారవర్గాల భావనను ఆ పత్రిక ప్రతిబింబిస్తుంది.

"పరిమిత స్థాయిలోనయినాసరే నిరంతరం" ఆయుధ సరఫరాలను తాము చేయలేమని చైనా "స్పష్టంగాతెలిపింది"అని ప్రస్తుతం భుట్టోతోపాటు విదేశపర్యటన చేస్తున్న పాకిస్తాన్ టైమ్స్ విలేకరి రాశారు. టర్కీలోని ఇజ్మీర్ నుండి వ్రాస్తూ "ఈ పరిస్థితుల్లో సెంటో ద్వారా ఆయుధ సరఫరా అవకాశం కోసం అధ్యక్షుడు భుట్టో యత్నించాల్సి ఉంటుంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత కూడా సెంటో సభ్యులు పట్టిపోయి ఉంటే ఆ సంస్థ నుండి ఆయన తప్పక ఉపసంహరించుకుంటారు" అని ఆ విలేకరి తెలిపారు.

భుట్టో ఒకప్రక్క ఈ విధంగా చెప్తున్నప్పటికీ లండన్‌లో ఇటీవల ముగిసిన సెంటో మంత్రిత్వ స్థాయీ సమావేశానికి పాక్ మంత్రి పీర్జాదా వెళ్ళారు.

చైనా యిచ్చిన ఆయుధాలుగాక పశ్చిమాసియా జలసంధిలోని అరబ్ గల్ఫ్‌దేశాలనుండి ఒక స్క్వాడ్రన్ మిరేజ్ జెట్ విమానాలు(ఫ్రాన్సులో తయారైనవి.) లీజుకు తీసుకొనడానికి మరో స్క్వాడ్రన్ కొనుగోలుకూ పాకిస్తాన్ ఒక ఒప్పందం చేసుకున్నట్లు వార్తావర్గాల కథనం.

భారత్– పాకిస్తాన్‌లకు 1965 ఆయుధ సరఫరాను అమెరికా ఎప్పటిలాగే ఉంచుతుంది.

సీటోకు స్వస్తి?

"ప్రస్తుతానికి సీటో (ఆగ్నేయాసియా సైనిక కూటమి) నుండి భుట్టో పూర్తిగా ఉపసంహరించుకో గలదు ఎందుకంటే తూర్పు పాకిస్తాన్‌ను కూడా కలిపేందుకు ఈ సంస్థలో పాకిస్తాన్ పాల్గొన్నది. దాని ఇప్పుడు ఢాకా ముజిబుర్ రహ్మాన్ అధీనంలో వుంది. అందువల్ల తనసీటో సభ్యత్వాన్ని ఇంకాపాకిస్తాన్ కొనసాగించడంఅసంమంజసంగావుంది," అనిపాకిస్తాన్ టైమ్స్ వ్రాసింది.

ఒరిస్సా రాజకీయాల్లో కొత్త మలుపు

రాజభవన్ ప్రకటన వివరాలు

భువనేశ్వర్, జూన్ 8

ఒరిస్సా మిశ్రమ ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకున్న, ఒక మంత్రి ఇద్దరు డిప్యూటీ మంత్రులతో సహా అధికార పక్షానికి చెందిన 9 మంది సభ్యుల జాబితాను రాజభవన్ విడుదల చేయటంతో రాష్ట్ర రాజకీయాలలో కొత్త మలుపు వచ్చింది.

9 మందిలో 6 గురు స్వతంత్రపార్టీకి మిగతా ముగ్గురు ఉత్కళ కాంగ్రెస్‌కు చెందినవారు.

రాష్ట్ర మంత్రి వర్గానికి మద్దతును ఉపసంహరించుకున్నామని, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసినట్లయితే దాన్ని బలపరచగలమని ఈ 9 మంది సభ్యులు స్వయంగా గవర్నర్‌కు పిటిషన్లు దాఖలు చేశారని అధికార ప్రకటన తెలియజేసింది.

స్వతంత్రపార్టీకి చెందిన కొంతమంది లెజిస్లేటర్లను రాజభవన్‌లో నిర్బంధించినట్లు స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధుమెహతా ప్రధానికి తెలియజేసిన విషయాన్ని రాజభవన్ ప్రతినిధి ప్రస్తావిస్తూ శ్రీ మధుమెహతా ఆరోపణ నిరాధారమైందని అన్నారు. స్వతంత్రపార్టీ శాసన సభ్యులను రాజభవన్‌లో నిర్బంధించే ప్రశ్నే లేదని అన్నారు.

ఇది ఇలా వుండగా కేంద్ర రేడియో సమాచారశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి నందిని శతపథి, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రిజ్‌మోహన్ మహంతీలు నేటి వుదయం రాజభవన్‌లో రాష్ట్ర గవర్నర్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

అనంతరం రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ వినాయక్ ఆచార్య (కాం) రాష్ట్ర గవర్నర్‌ను కలుసుకొని మెజారిటీ కోల్పోయిన మిశ్రమ ప్రభుత్వాన్ని తక్షణమే డిస్మిస్ చేయాలన్న తన డిమాండ్‌ను పునరుద్ఘాటించారు. రాష్ట్ర శాసన సభలో ఏకైక పెద్దపార్టీ నాయకునిగా తనను ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని ఆయన తిరిగి గవర్నర్‌కు తెలియజేశారు.

"రాష్ట్రపతి పాలన అవసరం లేదు"

న్యూఢిల్లీ, జూన్ 8

ఒరిస్సాలో రాష్ట్రపతి పాలనను విధించవలసిన అవసరం తనకు అగుపించలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్‌శర్మ నేడిక్కడ తెలియజేశారు.

రాష్ట్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిన బలం తమ పార్టీకి కలదని విలేకరులతో ఆయన అన్నారు. తమ పార్టీ ఏర్పాటుచేసే ప్రభుత్వాన్నిప్రగతిశీల భావాలుగల ప్రజలంతా బలపరచగలరని చెప్పారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిని దృష్టిలో వుంచుకొని రాష్ట్ర గవర్నర్ ఒక నిర్ణయం చేయగలరని అన్నారు.

రాష్ట్రంలో మిశ్రమ ప్రభుత్వాన్నిఏర్పాటు చేయటానికి కాంగ్రెసు ప్రయత్నిస్తుందా అని విలేకరులు ప్రశ్నింపగా, అవిషయాన్ని తరువాత పరిశీలించడం జరుగుతుందని చెప్పారు.

పార్టీ ఫిరాయింపుదార్లను కాంగ్రెస్‌లో చేర్చుకొనేందుకు ఎలాంటి ఇబ్బంది వుండదని సూచనప్రాయంగా తెలియ చేశారు.

చర్చలు

(1 వ పేజీ తరువాయి)

కూడిన ప్రతినిధివర్గం నేడు ఉదయం ముఖ్యమంత్రిని, రవాణా మంత్రిని ముఖ్యమంత్రి నివాసంలో కలుసుకుని అనేక సమస్యలపై యూనియన్ వైఖరిని వివరించారు. కార్పొరేషన్‌పక్షాన చైర్మన్ శ్రీకమాలుద్దీన్‌అహ్మద్, డిప్యూటీ చైర్మన్, ఫైనాన్స్ కార్యదర్శి శ్రీ రామేశన్, హోం శాఖ సంయుక్త కార్యదర్శి యిసుఫ్‌రామ్, జనరల్ మేనేజర్ శ్రీ కె. వి. యస్. సూర్యనారాయణ యితర కార్పొరేషన్ అధికార్లు హాజరయ్యారు.

ఆర్. టి. సి. ఉద్యోగుల వేతనాలు, అలవెన్సుల పునర్వ్యవస్థీకరణ, కార్పొరేషన్ ఆర్థిక వనరులను గురించి చర్చలు జరిగాయి.

కార్పొరేషన్‌పై పన్నులభారం విధించడం వల్ల తదితర కారణాలవల్ల కార్పొరేషన్ ఆర్థిక వనరులు తగ్గిపోయాయనీ ఈ కారణంచేత ఉద్యోగులకు తమ కనీసఅవసరాలనువదులుకోవాల్సిందిగాకోరడంలో అర్థం లేదనీ యూనియన్ నాయకులు చెప్పారు. కార్మికుల అవసరాలనుతట్టుకునేందుకువీలుగా కార్పొరేషన్ ఆర్థిక స్థితినిమెరుగుపర్చుకొనే బాధ్యత ప్రభుత్వానిది మాత్రమేనని కార్మిక నాయకులు స్పష్టీకరించారు. పాత బండ్లపైన, జంటనగరాల్లో తిరుగుతున్న బండ్లపైన పన్నుమినహాయించడం: సర్చార్జిని తగ్గించడం, వివిధ రూట్లలో ప్రైవేటు బస్సులు జొరబడటంవల్ల ఆర్. టి. సి. కి వచ్చే ఆదాయాలు తగ్గిపోకుండా నిరోధించడం, టిక్కెట్టులేని ప్రయాణీకుల్ని పట్టుకోవడం. అలాటి వారిపై జరిమానాలోసహా టిక్కెట్ ఛేర్‌లను వసూలు చేయడానికి టికెట్ ఇన్‌స్పెక్టర్లకు అధికారం ఇవ్వడం, తదితర చర్యలను చేపట్టి కార్పొరేషన్ వనరులను పెంచవచ్చని కార్మిక ప్రతినిధులు సూచించారు.

దానికి సంబంధించి అనేక విషయాలపై చర్చలు జరిగాయి.

ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతనాలు తట్టుకోవడానికివీలుగా కార్పొరేషన్ వనరులను పెంచడానికి ఏ ప్రతిపాదనలు చేయదల్చుకుందీవాటిని ఏమాత్రం ఆలశ్యంచేయకుండా వెంటనే ప్రభుత్వానికి సమర్పించాల్సిందిగా ముఖ్యమంత్రి కార్పొరేషన్ అధికార్లను ఆదేశించారు.

పరిష్కారం ఏ తేదీలోగా జరిపేది చెప్పాల్సిందిగా యూనియన్ ప్రతినిధులు కోరారు. ఇప్పటికే ఈ విషయమై ఎంతో ఆలశ్యం జరిగింది. కార్మికులు ఓర్పును కోల్పోయే స్థితిలో ఉన్నారు. సాధ్యమైనంత త్వరలో పరిష్కారం కావాలి అని యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు.

"చరిత్ర గతిని వెనక్కు త్రిప్పే సామ్రాజ్యవాదుల యత్నం భగ్నమైంది"

ప్రావ్దా స్పష్టీకరణ : కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు తెచ్చే యత్నాల పట్ల హెచ్చరిక

మాస్కో, జూన్ 9

సామ్రాజ్యవాదం తాను "కోల్పోయిన చారిత్రక చొరవ తిరిగి పుంజుకో లేకపోయింది. ప్రస్తుత ప్రపంచ పురోగతిని వెనక్కు మళ్ళించడంలో" విఫలమయింది అని ఇటీవలి ఘటనలు నిరూపించాయి అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నిన్న ఒక సుదీర్ఘ సంపాదకీయంలో స్పష్టీకరించింది.

మావోయిస్టుల గురించి పరోక్షంగా వాక ప్రస్తావిస్తూ ప్రస్తుత సామ్రాజ్యవాద ధోరణి గురించి ప్రావ్దాఇలా వ్రాసింది: "వారిని వినియోగించుకుని కమ్యూనిస్టుఉద్యమాన్ని సోషలిస్టు కుటుంబాన్ని చీల్చడానికి యత్నిస్తున్నారు. ప్రస్తుతం సామ్రాజ్యవాదం తన యత్నాలను కేంద్రీకరిస్తున్న ప్రధాన ధోరణులలో ఇదొకటి".

1969 అంతర్జాతీయ కమ్యూనిస్టు వర్కర్సు పార్టీల మహాసభ 3 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ సంపాదకీయం వ్రాయబడింది. కమ్యూనిస్టు ఉద్యమంలో జాతీయవాదాన్ని రెచ్చగొట్టడంపై అభివృద్ధి నిరోధకులు ఆశలు పెట్టుకున్నారనీ అయితే "సోవియట్ వ్యతిరేక స్వభావాన్ని సంతరించుకున్నపుడు జాతీయవాదం మరింత ప్రమాదకరమని సోదర పార్టీలు సక్రమంగా నొక్కి చెప్పాయి" అని ప్రావ్దా తెలిపింది.

1969 మహాసభ ఫలితాలు "మొత్తం మార్క్సిస్టు లెనినిస్టు లందరికీ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడే వారందరికీ హర్షణీయమైనవి"

"ఆ మహాసభ ప్రతిపాదించిన సామ్రాజ్యవాద వ్యతిరేక కార్యక్రమం ప్రాధాన్యత, దేశాల శాంతి భద్రతల రక్షణకై కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను బలోపేతం చేయడానికి ఉద్దేశించబడిన సకాలమైన నిర్ణయాలు ప్రపంచ పరిస్థితిపై దాని విశ్లేషణ సరైనవని వీటన్నిటినీ తర్వాతఘటనల క్రమం నిరూపించింది అని ప్రావ్దా తెలిపింది.

సోవియట్ ప్రజల అంతర్జాతీయ వాదంలోని అంతర్భాగమే సోవియట్ విదేశాంగ విధానం అని తెలుపుతూ ఉత్తర, వియత్నాం, దక్షిణ వియత్నాం లావోస్, కాంబోడియా దేశభక్తులకు సోవియట్ తోడ్పాటు గురించి ప్రావ్దా ఇలా చెప్పింది: "వియత్నాం ప్రజల వీరోచిత పోరాటానికి సోవియట్ ప్రజల సంఘీభావం అచంచలమైనదిగా ఉంది; అలాగే ఉంటుంది కూడా."

సోవియట్, పోలెండ్‌లతో పశ్చిమ జర్మనీ ఒప్పందాలు అమలులోకి రావడం "యూరప్‌ను శాంతి, సహకార ఖండంగా మార్చడంలో ఒక కొత్త పర్వం" అని అభివర్ణించింది.

సోవియట్ అంతర్జాతీయవర్గ దృక్పథం

మాస్కోలో నిక్సన్ సోవియట్ నాయకుల చర్చలకు గొప్ప అంతర్జాతీయ ప్రాధాన్యత ఉన్నదని తెలుపుతూ ఇలా వ్రాసింది: "సోవియట్ అమెరికా చర్చలలో సోవియట్ యూనియన్ సూత్రబద్ధమైనవర్గ, అంతర్జాతీయ వైఖరిని విదేశాలలోని కమ్యూనిస్టులు సంతృప్తితో పరిగణిస్తున్నారు."

"సూత్రబద్ధ వైఖరి, పట్టువిడుపుగల ధోరణి, ఈ రెండూ సోవియట్ విదేశాంగ విధానంలో విడదీయరాని బాంధవ్యంగల అంశాలు."

"సామ్రాజ్యవాదుల దురాక్రమణపూరిత చర్యలను త్రిప్పికొట్టడం, దీర్ఘకాలికంగా ఉన్న అంతర్జాతీయ సమస్యలకు పరిష్కారంపట్ల నిర్మాణాత్మకవైఖరి చూపడం, విభిన్న సామాజిక వ్యవస్థలుగల దేశాల మధ్య శాంతియుత సహకారం అభివృద్ధికి వాటిని బలోపేతం చేయడానికి సంసిద్ధత సోవియట్ విదేశాంగ విధానంలోని అంశాలని ప్రావ్దా వివరించింది.

ఆర్.టి.సి ఉద్యోగుల రిలే నిరాహారదీక్షలు

నిజామాబాద్ డిపోలో

హైదరాబాద్, జూన్ 8

యూనియన్ కార్యకలాపాలలో పాల్గొంటున్నారన్న ఆరోపణపై సర్వీసుల నుంచి తొలగించటం, ఉద్యోగులకు షోకాజ్ నోటీసు యివ్వటం, ఇతర డివిజన్లకు ఉద్యోగులను బదిలీ చేయటాన్ని నిరసిస్తూ నిజామాబాద్ డిపోలో గత నెల 31 వ తేదీ నుంచి రిలే నిరాహారదీక్షలు జరుగుతున్నట్టు కరీంనగర్‌జిల్లా ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఆశీర్వాదం తెలియచేశారు.

కొత్తగూడెంలో రిలే నిరాహారదీక్షలు

నాల్గవ రోజుకు చేరిక

కొత్తగూడెం, జూన్ 8

సింగరేణి కాలరీస్ కార్మికులు ప్రారంభించిన మూకుమ్మడి రిలేనిరాహార దీక్షలునేడు నాలుగవ రోజులో ప్రవేశించాయి.

అయిదవ నంబరుగనివద్ద శ్రీసర్వలింగం మరో 15మంది, పదవనంబరు గనివద్ద శ్రీ యస్.లింగయ్య మరో 7గురు, గౌతంఖనివద్ద శ్రీ రామమోహనరావు మరో 12 మంది, వర్క్‌షాపువద్ద శ్రీ రంగయ్య నేటి నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

నిరాహారదీక్ష ప్రారంభించేముందు వివిధ శిబిరాలవద్ద జరిగిన సమావేశాల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు ప్రసంగించారు.

అత్యంత ఉత్సాహంతో కార్మికులు ఈ నిరాహార దీక్షలో పాల్గొంటున్నారు.

పంచాయితీల రద్దు వార్తల్లో నిజం లేదు

హయగ్రీవాచారి ప్రకటన

హైదరాబాదు, జూన్ 8

జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితులు, గ్రామ పంచాయితీలను రద్దుచేస్తూ త్వరలోనే ఆర్డినెన్సు వెలువడగలదని కొన్ని పత్రికల్లో (విశాలాంధ్ర కాదు) వెలువడిన వార్తలలో నిజం లేదని పంచాయితీరాజ్ శాఖామంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి నేడు యిక్కడ అన్నారు.

శంభూ ప్రసాద్ మృతి

ఆంధ్రపత్రిక సంపాదకులు

మద్రాసు, జూన్ 8

ఆంధ్ర పత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభూప్రసాద్ నేటి రాత్రి యిక్కడ మరణించారు.

ఆయన వయస్సు 60 సంవత్సరాలు శ్రీ శంభూప్రసాద్ మాజీ రాజ్యసభసభ్యులు, ప్రస్తుత శాసనమండలి సభ్యులు. 1938 లో నాగేశ్వరరావు పంతులు మరణం అనంతరం ఆయన పత్రికా సంపాదకుని బాధ్యతలను స్వీకరించారు.

శ్రీ శంభూప్రసాద్ విద్యాభ్యాసం శాంతినికేతన్‌లో జరిగింది. ఆయన పి. టి. ఐ. డైరెక్టర్లలో ఒకరుగా వున్నారు.

సంతాపం

విజయవాడ, జూన్ 9

ఆంధ్రపత్రిక అధిపతి, సంపాదకులు అయిన శ్రీ శంభూప్రసాద్‌గారి అకాల మరణానికి సంతాప సూచకంగా దుర్గాకళామందిరం,విజయాపిక్చర్స్,విజయాకంబైన్స్, విజయావల్లి సిటీస్‌కు సంబంధించిన ఉద్యోగులు శ్రీ నూరెడ్డి వెంకటరత్నం అధ్యక్షతన సమావేశమై వారి కుటుంబానికి తమ గాఢ సంతాపాన్ని తెలియజేశారు.

విజయాపిక్చర్స్ జనరల్ మేనేజరు శ్రీ ధారాసత్యనారాయణ. శ్రీ శంభూప్రసాద్‌తో తమ సంస్థకుగల పరిచయం, వారి గుణగణాలను కొనియాడుతూ ప్రసంగించారు. శ్రీ శంభూప్రసాద్‌గారి అకాల మరణానికి శ్రీ దుర్గాకళామందిరం మేనేజిమెంటువారు 9, 10, 11 తేదీలు మూడురోజులు శలవు ప్రకటించుతూ సినిమా ప్రదర్శనలను నిలిపివేసినారు. మిగతాపై మూడు సంస్థలు కూడ ఈరోజు శలవు దినంగా ప్రకటించినారు.

ఢాకా, జూన్ 8

సంఘ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న 300 మందిని బంగ్లాదేశ్ పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు.

అరెస్టయినవారిలో ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొన్న వారుకూడా ఉన్నారు.

---

45 పోలీసు ఔట్ పోస్టుల ఏర్పాటుకు నిర్ణయం

బీహార్ ప్రభుత్వంచే

పాట్నా, జూన్ 9

దొంగరవాణా తదితర నేరాలను అరికట్టే నిమిత్తం కొత్తగా 45 పోలీసు ఔట్ పోస్టులను ఏర్పాటు చేయాలని బీహార్ ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు; సరిహద్దు ప్రాంతాలలో వీటిని అధికంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో అన్ని పోలీసుస్టేషన్‌లమధ్య టెలిఫోన్, వైర్‌లెస్ సంబంధాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లుకూడా ఆయన తెలిపారు. ప్రతి పోలీసుస్టేషన్‌కు ఒక వాహనాన్ని కల్పించటానికి కృషిచేయడం జరుగుతుందని చెప్పారు.

పోలీసు శాఖ బడ్జెట్ పద్దులను సభలో ప్రతిపాదిస్తూ ఆయన పై విధంగా తెలియజేశారు.

విజయవాడలో పెద్ద గాలిదుమారం

విజయవాడ, జూన్ 9

నేటి సాయంత్రం 7–15 గంటలకు విజయవాడలో పెద్ద గాలిదుమారం వీచింది. పెనుగాలితోపాటు దుమ్ము, ధూళి విపరీతంగా రేగి సుడులు తిరుగుతూ అల్లకల్లోలం గావించింది. వీధులలో జనం రక్షణకు షాపులలోకి పరుగులెత్తారు. కొంచెంసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. దాదాపు అరగంట తరువాత ఈ గాలిదుమారం తగ్గింది.

ప్రముఖ నక్సలైట్ శ్రీ సంతోషరాణా అరెస్టు

కలకత్తా, జూన్ 8

ప్రముఖ నక్సలైట్ నాయకుడు శ్రీ సంతోషరాణా ఈ రోజు తెల్లవారు ఝామున అరెస్టు అయినట్లు బెంగాల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ప్రసాద్ వి. ఏ. తెలియజేశారు. ఈ అరెస్టుతో నక్సలైట్లలోనికి ఆషిమ్ చటర్జీ వర్గం అంతా అరెస్టు అయినట్టేనని ఆయన తెలియజేశారు. ఈ వర్గంలో 12 మంది ప్రముఖులున్నారనీ, వారందరినీ ఈ వారంలోనే అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. నక్సలైట్ పార్టీ కలకత్తా జిల్లా అధ్యక్షుడు కూడా అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

"ఒక్క చారుమజుందార్ తప్ప మిగిలినవారంతా కటకటాల వెనక ఉన్నట్లే" అని ఇన్స్‌పెక్టర్ జనరల్ అన్నారు.

"కార్మికవర్గంతో కలిసి పనిచేయండి; పట్టణాలలో సమ్మెలు, ప్రదర్శనలలో పాల్గొనండి," అంటూ చారు మజుందార్ ప్లేటు ఫిరాయించడంతో చాలా మంది చారు మజుందార్‌కు ఎదురు తిరిగారని ఆయన చెప్పారు.

చైనాలోలాగా ముందు గ్రామాలలోబలం సంపాదించి తర్వాత పట్టణాలను ఆక్రమించాలని శ్రీ మజుందార్ మొదటచెప్పారు. ఇప్పటి ఈ పిలుపు మజుందార్ ఎత్తుగడల వైఫల్యానికి నిదర్శనమని చాలామంది నక్సలైట్లు అసంతృప్తిని ప్రకటిస్తున్నారు.

మంగళగిరి వద్ద అగ్నిప్రమాదం

80 ఇండ్లు దగ్ధం

మంగళగిరి, జూన్ 9

మంగళగిరికి మైలు దూరంలో వున్న నవులూరు గ్రామంలో ఈరోజు మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి ఒక డాబా, రెండు పెంకుటిళ్ళతో సహా మొత్తం 80 ఇండ్లు తగులబడిపోయాయి.

బాగా గాలులు వీస్తున్న సమయంలో ఊరి మధ్యలో బయలుదేరిన మంటలు ఊరి చివర వరకూ వెళ్ళి మధ్యలో వున్న ఇండ్లన్నింటినీ భస్మీపటలం చేసివేశాయి. ప్రజలు కట్టుబట్టలతో ప్రాణాలనే రక్షించుకొనటం గగనమయింది.

సహాయానికి గుంటూరు, విజయవాడ ఫైర్ స్టేషన్‌లకు ఫోన్ చేస్తే ఫైర్ ఇంజన్‌లు లేవనే సమాధానం వచ్చింది. ఊరిలో నీటి కొరత కారణంగా యింకా దూలాలు ఆవి రాత్రి 7 గంటల సమయం వరకు కాలుతూనే వున్నాయి.

గాలివల్ల కాలుతున్న దూలాలనుండి నిప్పు రవ్వలు వచ్చి పడతాయేమోనని ప్రజలు భయపడుతున్నారు.

కాలిపోయిన ఇండ్లన్నీ పేద ప్రజలు నివసించే ప్రాంతంలోనివి. ప్రమాదంలో మూడు గేదె దూడలు చనిపోయాయి. ధాన్యం, ఆహారాలు మొదలయినవికూడ కాలిపోయాయి. మొత్తం నష్టం లక్ష రూపాయల వరకు వుండవచ్చునని అంచనా. రు 2 వేల వరకు కరెన్సీ దగ్ధమయిందని తెలుస్తున్నది.

మంగళగిరి రైస్ మిల్లర్లు 4 బస్తాల ధాన్యం విరాళంగా డిప్యూటీ తహస్సీల్దార్‌కు అందజేశారు. అగ్ని బాధితుల సహాయకార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

దిగ్బంధనాన్ని ఉల్లంఘిస్తున్న విదేశీ నౌకలు

వియత్నాం ప్రతినిధి లీ వెల్లడి

పారిస్, జూన్ 9

అమెరికా మందుపాతరల దిగ్బంధనాన్ని ఉల్లంఘించి అనేక నౌకలు తమ రేవులలో ప్రవేశించాయని పారిస్‌లో వియత్నాం ప్రతినిధి ఎన్‌గుయెన్‌థాన్‌లీ నిన్న వెల్లడించారు.

పారిస్ శాంతి చర్చలు తిరిగి ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారని టాస్ వార్తా సంస్థ తెలిపింది. వియత్నాం సమస్యకు శాంతియుత పరిష్కారం రావాలని కాంక్షిస్తూనే పోరాడుతున్నామని అన్నారు. శాంతి చర్చలను అమెరికా భగ్నంచేస్తూ ఆ సమయంలో దురాక్రమణ యుద్ధాన్ని ఉధృతం చేస్తున్నదని లీ విమర్శించారు.

ఏప్రిల్ 10 నుండి 24 మధ్య ఉత్తర వియత్నాంలో అమెరికా విధ్వంసం చేసిన [illegible] [illegible], [illegible] ఆయన విలేకరులకు [illegible]. తమ దేశానికి [illegible] [illegible] 580 [illegible] అమెరికా [illegible].

నాపాం బాంబుల దాడిలో పసిబిడ్డల ఆక్రందన

ట్రాంగ్‌బాంగ్ (వియత్నాం), జూన్ 9

దక్షిణ వియత్నాం కీలుబొమ్మ సేనకు చెందిన ఎ.1 స్కైరైడర్ విమానాలు నిన్న ఇక్కడ నాపాం బాంబులు వదిలిపెట్టడంతో భీతావహులైన అనేకమంది పౌరులు, మహిళలు, చంటి బిడ్డలు పరిగెత్తారు.

హైవే - 1 పై జరిగిన ఈ దారుణానికి కొందరు గురికాక తప్పలేదు. శరీరానికి అంటుకున్న గాసోలిన్ మంటలతో వారు కేకలు పెట్టారు. మొత్తం ఎంతమంది సజీవ దహనమయ్యారో తెలియరాలేదు.

ఒక చంటి పాప తన బట్టలన్నీ విప్పేసి ముందుకు పరిగెత్తింది. అక్కడ అనేకమంది పిల్లలు హృదయ విదారకంగా ఏడుస్తూ, ప్రాణాలు అరచేత పట్టుకుని పరిగెడుతున్నారు.

నాపాం బాంబు వేడికి నల్లగామాడిపోయిన ఒక పసిగుడ్డును ముసలితల్లి ఎత్తుకుని సహాయం కోసం ఆర్తనాదం చేస్తోంది. విధ్వంసం అయిన ఆ ప్రాంతం నుండి ఒక వ్యక్తి తన భార్యను వీపుపై మోసుకు పోయాడు. నాపాం బాంబు దెబ్బతిని ఆమె ఒళ్ళు పూర్తిగా కాలిపోయింది.

హైవే ప్రక్కన [illegible] కాలిపోయిన కొంతమంది [illegible]. ఒక బాంబు పేలినపుడు కావోదాయి దేవాలయంనుండి 50 గజాల దూరం వరకూ మంటలువ్యాపించాయి. రాజధాని సైగాన్‌కు వాయవ్యంగా 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న [illegible] పట్టణం ట్రాంగ్‌బాంగ్‌ను పూర్తిగా ధ్వంసం చేయడానికి కీలుబొమ్మ సేన విమానాలు పెద్దయెత్తున దాడులను సాగిస్తున్నాయి. హైవే రెండు వైపులా 4 మైళ్ళు అనేక నాపాం బాంబులు విసిరారు. [illegible] [illegible] [illegible] [illegible].

పాక్ రాయబారుల సమావేశం ముగింపు

ఇజ్మీర్ (టర్కీ), జూన్ 8

రెండు రోజులపాటు ఇక్కడ జరిగిన పశ్చిమాసియా, ఆఫ్రికాలోని పాక్ రాయబారుల సమావేశం నిన్న ముగిసింది.

భుట్టో అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఢిల్లీలో శిఖరాగ్ర సమావేశానికి ముందు పాకిస్తాన్ దేశీయ, విదేశాంగ విధానాలను సమావేశం సమీక్షించింది. టర్కీ రాజధాని అంకారాకు పాక్ అధ్యక్షులు భుట్టో నేడు రానున్నారు. టర్కీ అధ్యక్షుడు సునాయ్‌తో ఆయన చర్చిస్తారు.

భుట్టో పర్యటన ముగింపు సందర్భంగా ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తారు.

బింజెజోకు ఆహ్వానం

శుక్రవారం నాడు టెహరాన్‌లో తనను కలుసుకోవలసిందిగా బెలూచిస్తాన్ గవర్నర్ యిస్ బక్స్ బింజెజో (నేషనల్ అవామీ పార్టీ)కు భుట్టో ఆహ్వానం పంపారు.

బింజెజో నేడు క్వెట్టానుండి రావల్పిండి వెళ్తారు. నేటి రాత్రి రావల్పిండిలోనే ఉండి ఉదయం టెహరాన్ వెళ్తారు.

దక్షిణ మండలంలో వనస్పతి ధరతగ్గింపు

న్యూఢిల్లీ, జూన్ 8

దక్షిణ మండలంలో [illegible] [illegible] ధర తగ్గిన దృష్ట్యా, వనస్పతి ధరను కిలో ఒక్కింటికి 10 [illegible] తగ్గించనున్నట్లు [illegible] [illegible] [illegible] ద్వారా తెలుస్తున్నది.

నాంబియాపై అంతర్జాతీయ మహాసభ

హైదరాబాదు, జూన్ 7

గత నెల 26 నుంచి 28వ తేదీ వరకు బ్రెస్సెల్స్‌లో జరిగిన 'నాంబియాపై అంతర్జాతీయ మహాసభ'కు అఖిల భారత శాంతి సంఘం, ఆఫ్రో ఆసియా సంఘీభావ కమిటీల ఆధ్వర్యాన ఒక ప్రతినిధివర్గం హాజరైంది.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు వి.కె. కృష్ణమీనన్, రషీద్దీన్‌ఖాన్ (యం. పి) మహేంద్ర సింగ్ (యం. పి) కె. యల్. మహేంద్ర (యం. యల్. సి)లలిత్‌సేన్‌లు వున్నారు.

ఇంటర్నేషనల్ కాన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ప్రపంచ శాంతి సమితి తదితర సంఘాలకు చెందిన 82 దేశాల ప్రతినిధివర్గాలు ఈ మహాసభకు హాజరయ్యాయి.

మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు నాంబియా జర్మనీ అధీనంలోవున్న ప్రాంతం అనంతరం నానాజాతి సమితి నిర్ణయంమేరకు బ్రిటిష్, దక్షిణాఫ్రికా ప్రభుత్వాల రక్షిత ప్రాంతమైంది. తరువాత ఐ. రా. స జనరల్ అసెంబ్లీ, భద్రతా సంఘం నాంబియా రక్షిత ప్రాంత స్థాయిని రద్దుచేశాయి. అయినప్పటికి ఆ దేశాన్ని దక్షిణాఫ్రికా తన వలసగానే ఇంకా పరిగణిస్తోంది. అక్కడ చౌకగా లభించే కార్మికశక్తిని దోచుకోవాలని అమెరికా, బ్రిటన్ గుత్తపెట్టుబడిదారులు ప్రయత్నిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన నిర్వహణా మండలితో సహకరించటానికి నిరాకరిస్తున్నారు.

నాంబియా ప్రజలు నైరుతి ఆఫ్రికా ప్రజలసంస్థ నాయకత్వాన విముక్తికై సాయుధ పోరాటాన్ని సాగిస్తున్నారు. దక్షిణాఫ్రికా జాతివివక్ష విధానాన్ని బలపరుస్తున్న పశ్చిమ దేశాలను అంతర్జాతీయ మహాసభ ఖండించింది. విముక్తి పోరాటానికి సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించింది.

ప్రభుత్వేతర ప్రాథమిక పాఠశాలల స్వాధీనం

బీహార్ లో

పాట్నా, జూన్ 8

బీహార్‌లో ప్రైవేటు మేనేజిమెంటు క్రిందగల ప్రాథమిక పాఠశాలలన్నింటిని స్వాధీనం చేసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే నేడు శాసనసభలో ప్రకటించారు.

"మైనారిటీ" వర్గాలవారు నిర్వహించే పాఠశాలలకు మినహాయింపు ఉంటుంది.

ప్రభుత్వ అజమాయిషీ క్రిందగల టీచర్లతో సమంగా ప్రభుత్వేతర పాఠశాలల టీచర్లకు కూడా వేతనాలు, అలవెన్సులు లభింపచేయడానికి యింకా యితరసౌకర్యాలు కల్పించడానికి ఈ చర్య తీసుకున్నామని ఆయన అన్నారు.

ఈ చర్య ద్వారా 56,000 ప్రభుత్వేతర ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఒక [illegible] [illegible] [illegible] [illegible].

జూన్ 29 న రాష్ట్ర శాసనమండలికి ఎన్నికలు

న్యూఢిల్లీ, జూన్ 8

ఆంధ్రప్రదేశ్‌శాసనమండలికిద్వైవార్షిక ఎన్నికలు జూన్ 29 న జరుగుతాయని అధికారరీత్యా ప్రకటింపడం జరిగింది.

ఎన్నికల కార్యక్రమానికి ఎన్నికల కమిషన్ తుదిరూప మిచ్చింది.

నామినేషన్లు జూన్ 19 న, స్క్రూటినీ జూన్ 20 న. ఉపసంహరణలు జూన్ 22 న, ఎన్నికలు జూన్ 29 న జరుగుతాయని ప్రకటించింది.

జార్జిరెడ్డి హత్యకేసు

ఆరుగురు నిందితులకు బెయిల్ తిరస్కృతి

హైదరాబాద్, జూన్ 9

జార్జిరెడ్డి హత్యకేసులో నిందితులైన శ్రీ అక్కాసీసింగ్ మరి ఆరుగురికి, బెయిల్ యివ్వడానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు తిరస్కరించింది. అయితే 8 వ ముద్దాయి శ్రీ యస్. సత్యనారాయణ రెడ్డి, 9 వ ముద్దాయి శ్రీ మాధవరావుకు బెయిలు మంజూరైంది.

రిసెర్చి చేస్తున్న విద్యార్థి శ్రీ జార్జిరెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో ఏప్రిల్ 14 న దారుణంగా హత్య చేయబడిన విషయం పాఠకులకు విదితమే.

కాస్ట్రో తూర్పు జర్మనీ పర్యటన

బెర్లిన్: జూన్ 9

క్యూబా ప్రధాని కాస్ట్రో నాయకత్వాన ప్రతినిధివర్గం ఒకటి తూర్పు జర్మనీలో ఈ నెల 13 నుండి పర్యటిస్తుందని టాస్ వార్తా సంస్థ తెలిపింది.

టాటాల జమీందారీ హక్కుల రద్దు బిల్లు

బీహార్ శాసనమండలి ఆమోదం

పాట్నా, జూన్ 9

జెమ్‌షెడ్‌పూర్‌లో, దానిచుట్టుపట్ల టాటాలకుగల జమీందారీ హక్కులను రద్దు చేయడానికి సంబంధించిన ఒక బిల్లును బీహార్ శాసనమండలి నేడు ఆమోదించింది.

ఈ బిల్లును శాసనసభ క్రితంలోనే ఆమోదించి వుంది.

గ్రోమికోతో షెల్వంకర్ చర్చలు

మాస్కో, జూన్ 9

సోవియట్‌యూనియన్‌లోని భారత రాయబారి డాక్టర్ కె. యస్. షెల్వంకర్, సోవియట్ విదేశాంగమంత్రి అంద్రీ గ్రోమికోతో నేడు రెండుగంటలపాటు చర్చలు జరిపారు.

ఇటీవల మాస్కోలో సోవియట్– అమెరికా నాయకుల మధ్య జరిగిన చర్చల వివరాలను గ్రోమికో భారత రాయబారికి వివరించినట్లు తెలుస్తున్నది.

కరాచీలో కార్మికుల ప్రదర్శనపై పోలీస్‌కాల్పులు

7 గురు మృతి : 10మందికి గాయాలు

కరాచీ, జూన్ 9

తమ సహచరుని బలిగొన్న పోలీసు కృత్యాలకు నిరసనగా నిన్న సాయంత్రం కరాచీలో నిరసన ప్రదర్శన జరిపిన 5000 మంది కార్మికులపై పోలీసులు కాల్పులు జరపగా 7 గురు కార్మికులుప్రాణాలు కోల్పోయారు. 10 మందికిపైగా గాయపడ్డారు.

కరాచీ టెక్స్‌టైల్ పరిశ్రమలోని 5 వేల మంది కార్మికులు సమ్మె చేశారని సోవియట్ వార్తాసంస్థ టాస్ ఇస్లామాబాద్ విలేకరి తెలిపారు.పరిశ్రమల యాజమాన్యంలో కార్మికుల ప్రాతినిధ్యానికి అవకాశం కల్పించే సంస్కరణలను భగ్నం చేయడానికి యజమానులు ప్రయత్నాలు చేశారు. దీనికి నిరసనగా కార్మికులు సమ్మె చేశారు అని టాస్ విలేకరి తెలిపారు.

మొన్న జరిగిన పోలీసు కాల్పులలో గాయపడిన కార్మికుడు నిన్న ఆస్పత్రిలో మరణించాడు. ఆగ్రహావేశాలతో నిరసన ప్రదర్శన జరుపుతున్న కార్మికులను నిరోధించడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

పోలీసులను ప్రతిఘటించేందుకు మరొక దిక్కుగా వచ్చిన ప్రదర్శకులు బారికేడ్లు నిర్మించారు. పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు సాగించారు. మరణించిన, గాయపడిన సహచరులను కార్మికులు తమ గుడిసెలకు తీసుకు వెళ్లారు.

కిసింగర్ టోకియో రాక

టోకియో, జూన్ 9

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ప్రత్యేక సలహాదారుడు హెన్రీ కిసింగర్, జపాన్ నాయకులతో చర్చలు జరిపే నిమిత్తం నేడు ఇక్కడికి వచ్చారు. ఆయన ఇక్కడ మూడు రోజులు వుంటారు.

సోవియట్‌చే కాస్మస్ 492 ప్రయోగం

మాస్కో, జూన్ 9

సోవియట్ యూనియన్ నేడు కాస్మస్ 492 ను ప్రయోగించినట్లు టాస్ తెలియజేసింది.

అంతరిక్ష పరిశోధనలు జరిపేందుకు ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. [illegible] [illegible]. ఉపగ్రహంలోని [illegible] [illegible] [illegible] టాస్ తెలియజేసింది.

శాంతి భద్రతలకు అలీఘర్ ప్రజల తోడ్పాటు

అలీఘర్, జూన్ 8

కలహాలు జరిగిన అలీఘర్ పట్టణంలో శాంతి భద్రతలు కాపాడడానికి జిల్లా అధికారులకు తమ హృదయ పూర్వక తోడ్పాటునిస్తామని పట్టణంలోని ప్రముఖ హిందువులు, ముస్లింలు హామీ ఇచ్చారు. డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు అధ్యక్షతన జరిగిన పౌర సమావేశంలో వారు పై హామీని ఇచ్చారు.

నగర ప్రముఖులతోపాటు డివిజనల్ కమీషనరు, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఈ రోజు పరిస్థితి మెరుగుపడినా 72 గంటల కర్ఫ్యూను ముందు జాగ్రత్త కోసం మరల 24 గంటలు పొడిగించారు. అయితే ఉదయం 10 గంటల నుండి, మధ్యాహ్నం 1 గంటవరకూ 3 గంటలపాటు అన్ని ప్రాంతాలలోనూ, జూన్ 8 తర్వాత మొట్టమొదటిసారిగా కర్ఫ్యూ ఎత్తివేయడం జరిగింది. కర్ఫ్యూ ఎత్తివేసిన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనా జరగలేదు.

పరిస్థితి అదుపులోకి వచ్చినట్టు జిల్లా అధికారులు ప్రకటించారు. అదేసమయంలో పరీక్షలు జూలై కు వాయిదా వేయడంవల్ల హాస్టళ్ళను ఖాళీ చేయవలసిందిగా విద్యార్థులను విశ్వవిద్యాలయాధికారులు కోరారు.

పరిస్థితి ఇదే విధంగా మామూలుగా ఉంచే రెండు,మూడు రోజుల్లో కర్ఫ్యూ ఎత్తివేస్తామని రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి తెలియజేశారు.

జూన్ 5 న రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణల సందర్భంలో విధించిన కర్ఫ్యూను 3 గంటలపాటు ఎత్తివేసిన విషయం ఆయన తెలియజేశారు.

నగరంలోని పౌరప్రాంతాలలోకర్ఫ్యూను జూన్ 6 ననే ఎత్తివేశారు.

పార్లమెంటులో ఇటీవల ఆమోదింపబడిన అలీఘర్ ముస్లిం యూనివర్శిటీ బిల్లు పట్ల ఆందోళన పూరిత వైఖరిని విడనాడవలసిందిగా రాష్ట్రంలోని, దేశంలోని ముస్లింలకు యు. పి. కాంగ్రెస్ శాసనసభాపార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. జాఫర్ విజ్ఞప్తి చేశారు. ఆయన ఇంకా ఇలా విజ్ఞప్తి చేశారు.

"విశ్వవిద్యాలయ మత ప్రాతిపదిక గుర్తింపు తప్ప మిగతా సౌకర్యాలన్నీ ముస్లింలకు ఉన్నాయి. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆమోదించిన వారి డిమాండ్ల సారాంశాన్ని చూడవలసిందని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. తమ నీడతో తామే పోట్లాడుకున్నట్టున్న వ్యర్థపోరాటాన్ని సాగించవద్దు. ఇందువల్ల ఎవరికీ ప్రయోజనం లేదు. పైగా ఇది ప్రతివారికి హానికరం."

పోలీసుల పట్ల ప్రజల దృక్పథం మారాలి

శ్రీ కరుణాకరన్ విజ్ఞప్తి

కొచ్చిన్, జూన్ 8

కష్ట కాలంలో పోలీసు తమ స్నేహితుడు అని ప్రజలలో విశ్వాసాన్ని సృష్టించడానికి ప్రజలు, పోలీసులతో కలిసి పని చేయడానికి అవసరమైన చర్యలు అన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని కేరళ హోంమంత్రి శ్రీ కె. కరుణాకరన్ నేడిక్కడ అన్నారు.

ఘటనలు జరిగిన ప్రాంతాలకి తక్షణమే వెళ్ళడానికిగాను ఆధునిక సాధనాలతో నూతన నగర పోలీసు కంట్రోల్ రూంను ప్రారంభిస్తూఆయన పై విధంగాప్రకటించారు.

ప్రజల, పోలీసుల మధ్య సంబంధాలు లేకుండా ఉండేస్థితికి స్వస్తి చెప్పాల్సిన ఆవశ్యకత ఉన్నదని ఆయన అన్నాడు.

స్వాతంత్ర్యం సాధించిన 2½ దశాబ్దాల అనంతరం కూడ పోలీసులను యింకా అనుమానాస్పదంగానే చూస్తున్నారని ఆయన విచారాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ పోలీసు బలగాన్ని ఆధునికం చేయడానికి ప్రస్తుత మేడాదిబడ్జెటులో రు.50 లక్షలుకేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు.

ఆధునికీకరణకు రు. 1 కోటి వ్యయమవుతుందని, ఇందు నిమిత్తం డబ్బుతో సహా తగిన సహాయమంతా చేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ యిచ్చిందని ఆయన తెలిపారు.

భూగరిష్టపరిమితితగ్గింపువల్లరైతాంగానికివచ్చేనష్టంఏమీలేదు

భూస్వామ్య ధనాఢ్యవర్గాలు మాత్రమే తమ మిగులుభూములు కోల్పోతారని రాష్ట్ర రైతుసంఘ వివరణ

గరిష్ట పరిమితి తగ్గింపు సమస్యపై జులై 22 న శాసనసభవద్ద జరుగనున్న ప్రదర్శనలో పాల్గొనాలని విజ్ఞప్తి

హైద్రాబాద్. జూన్ 8

భూసంస్కరణలవల్ల ముఖ్యంగా భూగరిష్ఠ పరిమితి చట్టాలవల్ల రైతాంగానికి ఏమాత్రం నష్టంలేదనీ, కేవలం భూస్వాములు మాత్రమే మిగులుభూములు కోల్పోతారని, భూస్వాముల ప్రాబల్యం బలంగావున్న యీ వ్యవస్థలో రైతాంగం నలిగిపోతున్నదని, ఈ భూస్వామ్య వ్యవస్థ రద్దయితేనేగాని రైతాంగానికి విముక్తి కలగదని, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘసాధారణ సభ్యుల సమావేశంలో సభ్యులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

రానున్న భూగరిష్ఠ పరిమితి చట్టాన్ని బలపరుస్తూ ప్రచారాందోళనలు చేయాలని, జులై 22 న హైద్రాబాద్‌లో పెద్దయెత్తున జరుగనున్న ప్రదర్శనలో వివిధ రాజకీయపార్టీలతోను, ప్రజాసంఘాలతోనూ కలసి రైతాంగమంతా పాల్గొనాలని కోరుతూ ప్రదేశ్ రైతు సంఘ సాధారణ సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశం ఈ నెల 7 వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రదేశ్ రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు అధ్యక్షతన హైద్రాబాద్‌లో జరిగింది. సమావేశానికి 40మందిసభ్యులు హాజరయ్యారు.

వ్యవసాయ భూముల అన్యాక్రాంత నిషేధపు ఆర్డినెన్సు, వ్యవసాయ భూముల గరిష్ట పరిమితికి సూచనలగూర్చి హాజరైన సభ్యులు కూలంకుషంగా చర్చించారు.

గత 4, 5 సంవత్సరాల నుండి అతి వృష్టి, అనావృష్టివల్ల పంటలు పండక రైతాంగం దెబ్బతిన్నదని, ఆర్థికంగా నష్టపోయిందని, అందువల్ల సహకార సంస్థలకు రైతులు యివ్వవలసిన అప్పుల వసూళ్ళనువాయిదా వేయాలని, బ్యాంకులు కూడా యిదివరలో యిచ్చిన బాకీలు వసూలుకాలేవని తిరిగిఅప్పులుయివ్వక పోవటంసమంజసంగా లేదని, రైతులకు ప్రభుత్వమే హామీవుండి అప్పులు యిప్పించాలని కోరుతూ తీర్మానించారు.

రానున్న గరిష్ట పరిమితి చట్టం, పరపతి సౌకర్యం గూర్చి యీ సమావేశం ఆమోదించిన తీర్మానాల పూర్తి పాఠం క్రింది విధంగా వుంది.

భూ గరిష్టపరిమితిపై తీర్మానం పూర్తిపాఠం

10 యకరాల మాగాణి, 25 యకరాల మెట్ట పరిమితికి మించి వున్న భూముల అన్యాక్రాంతాలను నిషేధించుతూ ఆర్డినెన్సు జారీచేసినందుకు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రభుత్వపు చర్యను హర్షించుతున్నది. ఈ ఆర్డినెన్సును తూట్లు పొడుచుటకు భూస్వాములు కొంతమంది ప్రభుత్వ ఉద్యోగస్తులను లోబరచుకొని ఆఫీసు రికార్డులను తారుమారు చేస్తున్నారు. పరిస్థితులను ప్రభుత్వం విచారించి తగు చర్యలను గైకొనవలెనని రైతు సంఘం కోరుచున్నది.

ఈ ఆర్డినెన్సుకు, గరిష్ట పరిమితి విధింపునకు వ్యతిరేకంగా మాజీ రెవెన్యూ మంత్రి అయిన తిమ్మారెడ్డి, కొంతమంది భూస్వాములు బాహాటంగా ప్రచారం చేస్తున్నారు. ప్రతిఘటనోద్యమాన్ని నడుపుతానని బెదిరించుతున్నారు.

ఈ ఆర్డినెన్సు వలననూ, గరిష్టపరిమితి చట్టాలవల్లనూ యావత్ రైతాంగము నష్టపోతుందని అవాస్తవిక వాదనలు చేసి రైతాంగమును గందరగోళ పరచుతున్నారు

ఈ ఆర్డినెన్సు, గరిష్ట పరిమితి చట్టమూ భూస్వాముల భూములకు మాత్రమే వర్తించుతుంది. గ్రామాలలో మొత్తంమీద కొద్దిమంది భూస్వాములు మాత్రమే నష్టపోతారు. కాని రైతాంగమునకు వీటివలన ఏ మాత్రము నష్టము కల్గదు.

భూస్వామ్య విధానం రద్దుకావాలి

ప్రస్తుతము ఆచరణలో నున్న భూస్వామ్య విధానం రద్దు అయితేనే కాని, రైతాంగము స్వేచ్ఛగా అభివృద్ధి చెందజాలదు. స్వాతంత్ర్యం వచ్చిన 24 సంవత్సరముల తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక, రాజకీయ పెత్తనం ఈ భూస్వాముల చేతులలోనే వున్నది. కాని, రైతాంగములో ఎక్కువ మంది అప్పులపాలై చితికిపోవడం, మరి కొంద మంది ఎదుగు బొదుగు లేకుండా వుండి పోవడం జరుగుతున్నవి. పరపతి సౌకర్యాలు అత్యధికభాగం భూస్వాములే అనుభవించగలుగుతున్నారు. ఎరువుల పంపకములో కూడా భూస్వాములే ఎక్కువ భాగాన్ని పొంద గలుగు తున్నారు. సామాన్య రైతాంగం వడ్డీ వ్యాపారస్తుల చేతులలోబడినలిగిపోతోంది. రైతుపండించు పంటకు గిట్టుబాటైన ధరలను నేటివరకు ఈ వ్యవస్థలో పొందగలుగలేదు.

రాజకీయంగా పంచాయతీల, సమితుల, పరిషత్తుల, శాసనసభల ప్రాతినిధ్యం అధిక భాగం భూస్వాముల చేతికే దక్కుతున్నది. మొత్తంమీద ఆర్థిక, రాజకీయ, పెత్తనం నేటివరకు యీ భూస్వామ్యవర్గం చేతుల లోనవుంటూవున్నది. రైతులు ఈభూస్వాముల పిడికిటినుండి విముక్తి పొందాలంటే భూమిమీద వీరికిగల గుత్తాధిపత్యం పోవాలి. భూస్వామ్య విధానం రద్దుఅయి, సమాజంలో రైతు కూలీల ప్రాబల్యం పెరగాలి. ఈ ఆశయం నెరవేరుటకు భూ సంస్కరణలు జరిగితీరాలి.

విశిష్ట సూచనలు

అందుకుగాను భార్య, భర్త, మైనరు పిల్లలతోసహా 5 గురు సభ్యులుగల కుటుంబాన్ని యూనిట్‌గా పరిగణించవలెను.

1 గ్యారంటీ నీటివసరులు గలిగి, ఏడా [illegible] 15 ఎకరాలు కుటుంబానికి నిర్ణయించాలి చెరకు, పసుపు, తమలపాకులు పండించు భూములకు గూడ ఈ పరిమితి వర్తిస్తుంది

2 ఒకే పంట పండు భూములకు 15 నుండి 20 ఎకరాలు.

3. అనిశ్చిత జలాధారాల క్రింద పండు భూములకు 20నుంచి 25 ఎకరాలు కుటుంబ పరిమితిగా వుండవలెను.

4. కొబ్బరి, నిమ్మ, నారింజతోటలకు 10 యకరాలు కుటుంబప్రాతిపదికనా వుండాలి.

5. గొట్టపుబావులు, లిఫ్టు ఫాయింట్సు క్రింద సాగును ప్రభుత్వం జలాధారాలుగా పరిగణించి గరిష్ఠపరిమితిని నిర్ణయించవలెను,

6. మామూలు భూముల క్రింద సాగు భూములకు అదనంగా కొంత భూమిని సీలింగు పరిమితికి మించికేటాయించవలెను.

7. మెట్ట భూములకు 25 నుంచి 54 ఎకరాల వరకు భూమిసారము వర్షపాతమును బట్టి పరిమితిని నిర్ణయించాలి.

8. కుటుంబములో 5 గురు మించి యున్నప్పుడు ప్రతి ఒక్కరికి 2-3 యకరాల వరకు అదనంగా యివ్వవచ్చును, అయితే కుటుంబానికి మొత్తం 1½ రెట్లు గరిష్ట పరిమితం మించి వుండరాదు.

9. ఆ ప్రభుత్వ భూములకు కోకో, కాఫీ, టీ, రబ్బరు తోటలకు మినహాయించిన మినహాయింపులను రద్దు చేయవలెను

10. ఈ చట్టాన్ని 1970 జనవరి 1 వ తేదీనుండి వర్తింపజేయవలెను.

ఈ చట్టాన్ని అమలు జరుపుటకు చట్టబద్ధ అధికారము కలిగిన రైతు కూలీ, రాజకీయ పార్టీ ప్రతినిధులతో కమిటీలను ఏర్పరచవలెను. వీరిలో భూ సంస్కరణలను వ్యతిరేకించినవారికి, పార్టీలకుస్థానము వుండరాదు

పంపిణీ చేసిన భూములను ఏ విధంగా గానూ, అన్యాక్రాంతము చేయరాదు.

పట్టణ ఖాళీ స్థలాల అమ్మకం నిషేధం

రాష్ట్ర ప్రభుత్వం కొన్ని మున్సిపల్ పట్టణాలలో ఖాళీ స్థలాలలోను అన్యాక్రాంతాలను నిషేధించుతూ ఆర్డినెన్సు చేసింది అందుకుప్రభుత్వాన్ని అభినందించుచున్నాము. కాని అంతటితో ఆగక పట్టణ ఆస్తులపైనకూడా గరిష్ట పరిమితి నిర్ణయించాలి గుత్త పెట్టుబడిదారుల పారిశ్రామిక, వ్యాపార సంస్థలనుకూడ స్వాధీనం చేసుకోవాలి. ఈ కార్యక్రమము అమలు జరిగినప్పుడే న్యాయం చేకూరుతుంది.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, తక్షణం భూగరిష్ట పరిమితి చట్టంచేసి ఖచ్చితంగా అమలు జరపాలని, యావత్ రైతాంగము యిందుకు మద్దతు యివ్వాలని కోరుతున్నది.

భూ గరిష్ట పరిమితి చట్టాన్ని బలపరుస్తూ రాష్ట్ర వ్యాపితంగా ప్రచారం చేసి, భూస్వాముల ప్రతిఘటనను వమ్ము చేయాలి. అందుకు గాను జూలై 22 వ తేదీ హైద్రాబాద్‌లో బ్రహ్మాండమైన ప్రదర్శన వివిధ పార్టీలతోనూ, ప్రజా సంఘాలతోనూ కలిసి జరుపవలెనని, అందులో రైతాంగము అత్యధికంగా పాల్గొనవలెనని కోరుతున్నది

అప్పుల వసూళ్ళు వాయిదా వేయాలి

గత నాలుగైదు సంవత్సరాలనుండి రాష్ట్రంలో అతివృష్టి, అనావృష్టివల్ల ఆంధ్ర తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. బ్యాంకుల నుండి, సహకార వ్యవస్థలనుండి తీసుకొనిన రుణాలు తీర్చుటకు, ప్రభుత్వపు పన్నులు చెల్లించుటకు కూడా అశక్తులై పోయినారు. ప్రభుత్వం, బ్యాంకులు, సహకార వ్యవస్థలు తమ బాకీలను రాబట్టుకొనుటకు రైతాంగమును నిర్బంధించుచున్నారు. మే 2 వ తేదీన వ్యవసాయ భూముల, అన్యాక్రాంతాల నిషేధపు ఆర్డినెన్సును ప్రభుత్వం ప్రకటించింది.

దీనిని ఆసరాగా తీసుకొని ప్రైవేటువడ్డీ వ్యాపారస్తులు, బ్యాంకులు రైతులకు పరపతి కలుగజేయుటలేదు. రైతాంగమునకు వ్యవసాయ ఖర్చులు కూడా దొరకుటలేదు. కాని ప్రభుత్వం రైతాంగము యొక్క పరిస్థితులను ఏ మాత్రము గమనించనందుకు ప్రభుత్వ చర్యను నిరసించుతూ, గతంలో పరపతి సంఘాలకు, బ్యాంకులకు, చెల్లించవలసిన అప్పులను వాయిదా వేయునట్లు చూడాలని, బ్యాంకులకు ప్రభుత్వమే హామీవుండి పరపతిని రైతులకు కలిగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సాధారణసంఘ సమావేశము కోరుతున్నది.

బస్సు చార్జీల పెంపుదలకు నిరసన

శ్రీ శ్రీహరిరావు ప్రకటన

బందరు జూన్ 9

ఆర్. టి. సి, బస్సుఛార్జీల పెంపుదల పట్ల నిరసన తెలియజేస్తూ యీ పెంపుదలను ఆపివేయాల్సిందిగా కృష్ణాజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మోదుమూడి శ్రీహరిరావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

సంవత్సరానికి రు. 20 కోట్ల ఆదాయం వస్తున్నప్పటికీ సామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేకుండా బస్సుఛార్జీలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ప్రయాణీకులకు సౌకర్యాలు మాత్రం శూన్యమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బందరు నుండి విజయవాడ ఛార్జి రు. 2-50 ఇప్పుడు రు. 2-90, యింకా ఎక్స్‌ప్రెస్ బస్సులకు రేట్లు పెంచారని ఆ ప్రకటనలో తెలిపారు.

ఆర్డినెన్సును ధిక్కరించాలట

రాజమండ్రి తాలూకా భూస్వాముల సమావేశం ప్రసంగాల తీరు

రాజమండ్రి, జూన్ 9

"భూముల గరిష్ట పరిమితి ఆర్డినెన్సును వ్యతిరేకించాలనీ, అవసరమైతే శాసనోల్లంఘనానికికూడా సిద్ధపడా"లనీ తూర్పుగోదావరి జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఏలేటి నారాయణమూర్తి ప్రసంగిస్తూ హెచ్చరించారు.

మే 29 వ తేదీన రాజమండ్రి తాలూకా భూస్వాముల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

రాష్ట్ర ప్రభుత్వం భూముల గరిష్ట పరిమితిపై ప్రకటించిన ఆర్డినెన్స్ క్రిందికి వచ్చే భూస్వాములు యీ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ తవ్వల వీరాస్వామి అధ్యక్షతవహించారు.

నెలసరి ఆదాయం ప్రాతిపదికగా అన్ని తరహాల ఆస్తులపైనా, భూకమతాల పైనా గరిష్ట పరిమితి విధించాలి తప్ప, యకరాల ప్రాతిపదికపై గరిష్ట పరిమితి విధించరాదని కోరుతూ తీర్మానించారు.

తర్వాత శ్రీ పెండ్యాల సత్యం, శ్రీ ఎస్. ఆర్. వై. రామలింగ ప్రసాద్, శ్రీ బోయినపల్లి పురుషోత్తం, కాండ్ర వీరన్న ప్రభృతులు చట్టాన్ని ధిక్కరించవలసిందిగా ఉద్బోధించారు.

నర్సరావుపేట పి.డబ్ల్యు.డి వర్కుషాపు

సామానుల కొనుగోలులో అధికార్ల కుంభకోణం

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

నరసరావుపేట, జూన్ 8

నెల రోజుల క్రితం లోగడ వేలంలో అమ్మిన పాత సామానులతోపాటు బుల్‌డోజరుకు సంబంధించిన సరికొత్త క్రేంకు షాప్టును కొందరు వర్కుషాపు అధికారులు అమ్మకము నిమిత్తం హైదరాబాదు పంపియున్నారు. ఈ విడిభాగము నంబరు 47447. ఈ విడిభాగము వుత్పత్తి ఇండియాలో లేదు, దీని విలువ సుమారు రు. 15000/-లకు పైగా వుంటుంది.

ఈ క్రేంకు షాప్టును వర్కుషాపు అధికారులు హైదరాబాదులో అమ్మకమునకు పెట్టిన సందర్భంలో అచ్చటి పోలీసు అధికారులు పట్టుకున్నట్లు తెలుస్తున్నది. ఈ కేసును మాఫీచేయించేందుకు పోలీసు వారి స్వాధీనములోయున్న క్రేంకుషాప్టును తమ పలుకుబడిద్వారా తెప్పించి వర్కుషాపులో పెట్టించేందుకు, వర్కుషాపు అధికారులు తీవ్రంగా కృషిచేస్తున్నట్లు తెలుస్తున్నది.

నరసరావుపేట పి. డబ్లుడి. వర్కుషాపు సామానుల కొనుగోలులో పాత సామానుల అమ్మకంలో అనేక కుంభకోణములకు ప్రసిద్ధి చెందినది. ఈ వర్కుషాపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ బుద్ధా రామచంద్రరావుపై లోగడ వర్కుషాపు సామానుల కొనుగోలులో రు॥ 7 లక్షలకు పైగా సంపాదించాడని నేరారోపణవుంది. దీనికి సంబంధించి ప్రస్తుతము విచారణ తంతు జరుగుతోంది.

బినామీ కంపెనీలద్వారా చేసిన కొనుగోలుకుప్రత్యక్షసాక్ష్యాధారాలున్నప్పటికీ,శ్రీరామచంద్రరావుమీద ఏవిధమైన చర్య తీసుకొనియుండలేదు. గత 4 సంవత్సరాల నుండి శ్రీ రామచంద్రరావు నరసరావుపేట వర్కుషాపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా కొనసాగుతూనే యున్నారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాజీనామా యిచ్చేందుకు కొంచెముముందుగా శ్రీ రామచంద్రరావుగార్కి ట్రాన్సుఫర్ వచ్చియున్నది శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా యిచ్చి, తాత్కాలిక అధికారంలో వున్న దశలో, శ్రీ రామచంద్రరావుగారు తనపలుకుబడిని ఉపయోగించి ట్రాన్స్‌ఫర్‌ను రద్దుచేయించుకున్నారు.

శ్రీ బుద్ధా రామచంద్రరావుగారు, వర్కుషాపుకు కావలసిన సామానుల కొనుగోలు పద్ధతిలో సరికొత్త మార్గాన్ని ప్రవేశపెట్టాడు వీరు కొనుగోలులో మచ్చుకు ఎన్నడూ టెండర్లు పిలిచిన పాపాన పోలేదు. వీరికి రిజిష్టరుకాని బినామీ కంపెనీలంటే మోజు ఎక్కువ. ఈ 5 సంవత్సరాలలో కొనుగోలు చేసిన సామానులు రేటు కాంట్రాక్టు ద్వారా వచ్చిన సామానులుకాక రు. 50 లక్షలకు పైగా కొనుగోలుచేశారు. ఈ సామానులన్నీ బినామీల కంపెనీల దగ్గరనే కొన్నారు. వీరు చేసిన కొనుగోళ్ళకు మచ్చుకు కొన్ని ఉదాహరణలు యివి :

1, గత సంవత్సరం 1-4-71 నుండి 16-12-71 వరకు 1 1/4" డయా కార్బను స్టీలు రాడ్లు 2,500 కె. జి. ల వరకు కొనుగోలు చేసియున్నారు. ఈ సైజు కార్బను స్టీలురాడ్డు కిలో ఒక్కంటికి రు. 6/- మించి ఎన్నడూ అమ్మలేదు. దీని కొనుగోలుకు యిచ్చిన రేటు కిలో రు. 18/- వరకు వున్నది. 2,500 కె. జి. ల కార్బను స్టీలు రాడ్డు ఆనాటి మార్కెట్టు ధర ప్రకారం రు. 15,000/- లకు మించదు.

కాని ఈ కొనుగోలుక్రింద రు. 45,000/- చెల్లించినట్లు బిల్లులు వున్నాయి. ఈ కొనుగోలు యావత్తు జనరల్ సప్లయిర్సు వగైరాలవద్ద కొన్నట్లు రికార్డువుంది. ఈ బినామీ కంపెనీల అడ్రసులు శ్రీ బుద్ధా రామచంద్రరావుకుతప్ప మరెవరికీ తెలుసుకోవటానికి కూడా వీలులేదు. ఈ లావాదేవీల్లో బుద్ధా రామచంద్రరావుగారి వాటా ఎంతో వీరుయిచ్చిన రేట్లనుబట్టీ తెలుసుకోవచ్చు.

ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వాన్ని మోసం చేసి, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ బుద్ధా రామచంద్రరావు మీద చర్యలు తీసుకోవటానికి ఈ ఒక్క ఉదాహరణచాలు. ప్రభుత్వం ఉన్నతస్థాయిలో విచారణకు పూనుకుంటే కొండంత ఉదాహరణలు ఎన్నైనా యివ్వవచ్చు. ఇప్పుడు జరుగుతున్న తప్పుడు తడికెల విచారణ తంతును తక్షణమే ఆపి, ఉన్నతస్థాయిలో వర్కుషాపులో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవటం అవసరం.

చేనేత కార్మికోద్యమం

(4 వ పేజీ తరువాయి)

తం గావాలి. దేశీయ ప్రత్తి వ్యాపారాన్ని - విదేశీ ఎగుమతుల - దిగుమతుల వాణిజ్యాన్ని ప్రభుత్వ అజమాయిషీక్రిందకు తేవాలి. అలా జరిగిననాడు, ప్రత్తిధర నిష్పత్తికి నిర్దిష్ట ప్రాతిపదిక లభించి, ప్రత్తి రైతులకు న్యాయమైన ధర యివ్వవచ్చు. తద్వారా, కంపోజిట్ మిల్లులకు సరఫరా కాబడుతున్న ప్రత్తి ధరల స్థాయిని నిర్ణయించేందుకు సులభం కాగలదు. ఈ విధంగా ప్రభుత్వ కాటన్ కార్పొరేషన్ విధులు పెరగటంతో బాటు, ఈ దశలో బౌళిమిల్లులను జాతీయం చేయటంవల్ల, ప్రభుత్వమే ప్రత్తిని నూలుగా తయారుచేయుటకు నిర్వహణ ఖర్చులూ, నిర్దిష్ట లాభాన్ని కలుపుకుని అటు కంపోజిట్ మిల్లులకూ - ఇటు చేనేత పరిశ్రమకూ ఒకే విధమైన ధరలకు నూలు సరఫరా చేయుటకు వీలు కల్గుతుంది. అందువల్ల, వస్త్రోత్పత్తిలో మిల్లు - చేనేత రంగాల మధ్య రేట్ల వ్యత్యాసం తొలగిపోయి, మిల్లు పోటీనుంచి కొంతవరకూ చేనేతరంగం విముక్తి కాగలదు.

ఇట్టి జాతీయకరణ విధానంవల్ల 1970 జనవరి నూలుధరల స్థాయిని కొనసాగించటం సుసాధ్యం కాగలదు. ధరల ఒడుదుడుకుల పరిస్థితి అంతరించిపోగలదు. అయితే, ప్రభుత్వం అట్టి ప్రగతిని సాధించటంద్వారా చేనేత రక్షణకు పూనుకోవటానికి సిద్ధంగాలేదని కేంద్ర డిప్యూటీమంత్రి శ్రీ జార్జి ప్రకటనవల్ల స్పష్టమవుతోంది. బౌళిమిల్లుల సమాఖ్యవారు ఒకేవిధమైన ధరలకు చేనేతవారికి నూలు సరఫరాచేయుటకు అంగీకరించారు కాబట్టి; వీరి ఔదార్యంతో నూలు ధరల సమస్య పరిష్కారమైపోతుందని శ్రీ జార్జి చెప్పటాన్నిబట్టి, బౌళిమిల్లుల వారిపై ఆదుపువుంచే చర్యలకు ఇందిరా ప్రభుత్వం సుముఖంగా లేదని తేలిపోయింది అందుచేత; బౌళిమిల్లుల జాతీయకరణకై జరిగే ఆందోళనలో చేనేత కార్మికోద్యమం నిర్వహించే క్రియాశీల పాత్రనుబట్టి, నూలు ధరల సమస్యా పరిష్కారం ఆధారపడి వుండగలదనే విషయాన్ని మనం గుర్తించాలి.

ఎందుకీ మరో - ఉన్నతస్థాయి కమిటీ

చేనేతకు రక్షణ కల్పించేందుకు చేనేత సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించుటకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటుచేయదలచినట్లు కేంద్ర మంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా పార్లమెంటులో చేసిన ప్రకటన, గతానుభవం గలవారినిగానీ, చేనేతవారినిగానీ ఏమాత్రం ముగిపించలేదు. ఈ ప్రకటన ద్వారా శ్రీ మిశ్రా చేనేత రక్షణకు గతంలో అనేకమంది ఆర్థిక నిపుణులూ,కమిటీలుచేసిన సూచనల గురించి తెలియనివారుగా నటిస్తున్నట్లు వ్యక్తమవుతోంది. చిత్తశుద్ధితో చేనేతరక్షణ కార్యక్రమాన్ని అమలుజరపాలనుకుంటే, రెండవ ప్రణాళిక ముసాయిదా రచనకు నాయకత్వం వహించిన ప్రొఫెసర్ మహలనోబిస్ కమిటీ సూచనలను స్వీకరించవచ్చు కదా ! అలానే చేనేత రక్షణ పథకాల నిర్వహణకు ప్రొఫెసర్ కార్వేకమిటీ సలహాలను పాటించవచ్చు కదా !

ఈ కమిటీల సూచనల ప్రకారం, జన బాహుళ్యం గల భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగ నిర్మూలనా దృష్టితో చేనేతవంటి ప్రధానకుటీరపరిశ్రమలమనుగడకు అభివృద్ధికీ ప్రోత్సాహం కల్పించే విధంగా, చేనేత రంగంలో పూర్తి ఉత్పత్తి శక్తిని వినియోగించేందుకు వస్త్రోత్పత్తి లక్ష్యాన్ని కేటాయించాలి. చేనేత కార్మికులు తమ ఉత్పత్తి లక్ష్యాన్ని నెరవేర్చుటకు ముడి సరకులసరఫరానూ, ధరలనూ,క్రమబద్ధం చేయాలి. జాతీయార్థిక జీవనంలో ప్రజల ఆదాయాభివృద్ధి కనువైన సంస్కరణలవల్ల చేనేత బట్ట విడుదలకు అవకాశాలు కల్పించాలి. ఇట్టి మహలనోబిస్ సూచనలతోబాటు, శ్రీ కార్వే సూచనల ప్రకారం చేనేత పరిశ్రమ రక్షణ పథకాల నిర్వాహణకు రు 130/కోట్లు కేటాయించాలనీ,చేనేత కార్మికులను దశలవారీగా సహకారోద్యమంలోకి సమీకరించాలనీ, చెప్పబడింది. ఇవికాక, ఈ నాడు సోషలిజం గురించి విరివిగా ప్రచారం జరగటాన్నిబట్టి, చేనేత రక్షణకై యిచ్చే సూచనలుముందడుగు వేస్తున్నాయి. చేనేత బట్ట విడుదలకు స్టేట్‌ట్రేడ్ పద్ధతిపై ప్రభుత్వం పూనుకోవాలని, జీవన వ్యయ ప్రమాణాన్ని బట్టి చేనేత కార్మికుల కనీస వేతన విధానాన్ని ప్రవేశ పెట్టాలనీ చేనేత ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. మరి యిన్ని సూచనలుండగా; ఈ నాడు కొత్తగా ఉన్నత స్థాయి కమిటీ నియామకంవల్ల అదనంగా ఒరిగేదేమిటి ?

పైన పేర్కొన్న సూచనలను ప్రభుత్వం పరిశీలించకుండా కొత్త కమిటీల నియామకంతో చేనేత రక్షణ సమస్యను జాప్యం చేయదలచుకున్నట్లు, బౌళి మిల్లుల జాతీయకరణ పట్ల గల వ్యతిరేక వైఖరివల్ల తేటతెల్లమవుతోంది. అంతేకాదు, అఖిల భారత చేనేత సదస్సు ఢిల్లీలో గత నెల 3 వ తేదీన జరిగిన సందర్భంగా, ప్రణాళిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం చేనేత కార్మికుల ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించగలదనీ, అయితే, చేనేత రక్షణ కార్యక్రమాన్ని కేంద్రం నిర్వహించటం సాధ్యం కాదనీ, రాష్ట్ర ప్రభుత్వాలే అందుకు సమర్థవంతంగా పనిచేస్తున్నాయనీ, చెప్పటాన్నిబట్టి, జాతీయార్థిక విధానంలో చేనేతకు సముచిత స్థానాన్ని కల్పించే నూతన వస్త్ర విధానాన్ని రూపొందించేందుకు ప్రభుత్వం సిద్ధంగాలేదని విశదం కాగలదు. భారత కమ్యూనిస్టు పార్టీ చెప్పినట్లుగా చేనేత పరిశ్రమకు జాతీయ స్థాయిలో రక్షణ కల్పించేందుకు ఈ ప్రభుత్వం ముందుకు రావటం లేదని స్పష్టమవుతోంది.

రాష్ట్ర ప్రభుత్వ చేనేత రక్షణ

పోనీ, ప్రణాళికా మంత్రి సర్టిఫికెట్టు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రక్షణ కార్యక్రమం పట్ల ఎలా వ్యవహరిస్తున్నాయో చూద్దాం ! 18వ అఖిలభారత చేనేత వారోత్సవాల సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, తూర్పు-పశ్చిమ గోదావరిజిల్లాల చేనేత సహకార ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర చేనేత మంత్రి శ్రీ.రాజారామ్ గారలు చేనేత సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వ తాఖీదుల మేరకు తాము కృషి చేయగలమనీ, విధానాలకు సంబంధించి తాము చేయగలిగిందేమీ లేదనీ, అయితే రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీ క్రిందగల చిన్న - చిన్న పథకాల నిర్వహణకు మాత్రం పూనుకోగలదని, ఇందులో భాగంగానే చేనేత కార్మికుల జీవిత భీమా పథకం వంటి ప్రోత్సాహక పథకాలున్నాయనీ వెలిబుచ్చారు. చేనేత సహకార రంగంలో మర మగ్గాల నిర్మాణానికి రిజర్వుబ్యాంకి మంజూరు చేసిన రు. 2 1/2 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వంహామీ యిచ్చింది. ప్రాథమిక చేనేత సొసైటీలకు ఇవ్వవలసిన లక్షలాది రిబేటు బకాయీలు అలానే వున్నాయి. సహకార నూలుమిల్లుల్లో ప్రభుత్వం షేర్లు - వర్కింగ్ కేపిటల్‌కు రుణాలనూ సమకూర్చింది.

అయితే ఇట్టి ప్రోత్సాహం వల్ల పరిశ్రమను ఎదుర్కొంటున్న కీలక సమస్యల పరిష్కారానికి ఎంత వరకు దోహదం కల్గుతుందనేది ప్రశ్న. కీలక సమస్యలైన ఉత్పత్తి విడుదల - ముడిసరకుల ధరలు చేనేత కార్మికుల ఆదాయం వంటివి పరిష్కారం కావాలంటే, భారత కమ్యూనిస్టు పార్టీ సూచించినట్లుగా, జాతీయ స్థాయిలో విధానాల ప్రాతిపదికకుసంబంధించివుంటుంది. పైన తెల్పిన అట్టి చేనేత రక్షణ విధానాల ప్రాతిపదికను రూపొందించే బాధ్యత కేంద్రానికి లేనట్లు ప్రణాళికామంత్రి త్రోసిపుచ్చటంతో, ఇందిరా ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన చేనేత రక్షణకు పూనుకోకుండా, ప్రస్తుతం కొనసాగుతున్న పూర్వ ప్రభుత్వ విధానాన్నే అమలు జరుపుతుందని వ్యక్తమవుతోంది.

కాబట్టి ఉన్నతస్థాయి కమిటీ నియామకం ఒక తతంగంగా తయారవుతుందనే సందేహాలు కలగటం సహజం. అంతేగాకుండా, ఇటీవల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కమిషన్ చేనేత సమస్యలపై పరిశీలన జరిపి, 1970 ధరల స్థాయిలో నూలు ధరలను స్థిరీకరించి, నూలు సరఫరాను "క్రమబద్ధం" చేయాలనీ, చేనేత మగ్గానికి రు. 500 లు, మర మగ్గానికి రు. 1500 లు పెట్టుబడి రుణాలను జాతీయ బ్యాంకులద్వారా మంజూరు చేయించాలని చేసిన సూచనలపట్ల కేంద్ర ప్రభుత్వం ఇంతవరకూ నోరు విప్పలేదు. పార్లమెంటులో మంత్రి ప్రకటించిన ఉన్నత స్థాయి కమిటీ నియామకం ప్రస్తావనకు ముందే తన పార్టీ పార్లమెంటరీ కమిషన్ సూచనలు వెల్లడైనాయి కదా ? వాటిపట్ల మౌనంవహించిన మంత్రి మరో కొత్తకమిటీ నియామకం గురించి చేసిన ప్రకటన కేవలం [illegible] మరేమిటి ? అనే సందేహం కలగకమానదు. చేనేత వార్ని ఆందోళన నుంచి పెడమార్గాన్ని పట్టించే వ్యూహంతో ఆ ప్రకటన ఉద్దేశించబడినట్లు చెప్పటం సాహసం కాదు.

బట్ట విడుదల సమస్య

చేనేత బట్ట విడుదల సమస్య మనల్ని దీర్ఘకాలంగా వేధిస్తున్నది. ఈ సమస్యా పరిష్కారానికి "స్టేట్ ట్రేడ్" ప్రాతిపదికపై మార్కెటింగ్ బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం గత అయిదారు సంవత్సరాలనుంచి డిమాండ్ చేస్తున్నది. చేనేతకు కొన్ని స్టాండర్డ్ రకాలను కేటాయించి, ఆ రకాల వస్త్రోత్పత్తులను ప్రభుత్వం విడుదల చేయాలని సూచించింది. ఇందువల్ల చేనేత రంగానికి మార్కెట్టు ఒడుదుడుకుల బెడద తప్పుతుంది. చేనేతబట్ట ధరల స్థిరీకరణకుకూడా అవకాశమేర్పడుతుంది. బట్ట విడుదల స్థంభించడంవల్ల ప్రస్తుతం ఏర్పడుతున్న చేనేత కార్మికుల నిరుద్యోగ సమస్య తొలగిపోతుంది.

కాని, చేనేత రంగంలో ప్రస్తుత నిల్వలను మాత్రం బంగ్లాదేశ్ అవసరాలమేరకు విడుదల చేయటానికి ప్రయత్నించటం మినహా, చేనేతబట్ట విడుదలకు శాశ్వత పరిష్కారమార్గాన్ని ప్రభుత్వం గుర్తించటం లేదు. అందుచేత బంగ్లాదేశ్ అవసరాలు తీరిన తర్వాత చేనేతబట్ట విడుదల సమస్య యథాతథంగా తలెత్తే అవకాశం వున్నది. అయితే, రంగుచీరలఉత్పత్తిని మరమగ్గాలు చేయరాదని నిషేధించి, వాటిని చేనేతకు కేటాయించటంవల్ల. చేనేత బట్ట విడుదల సమస్య కూడా పరిష్కారం కాగలదని చేనేత వార్ని బుజ్జగించాలని ప్రభుత్వం భావిస్తోంది. రంగు చీరల ఉత్పత్తిని చేనేతకు కేటాయించటంవల్ల మరమగ్గాల పోటీ తగ్గి మార్కెట్టులో కొంత ప్రోత్సాహం లభించినప్పటికీ, టెక్స్‌టైల్ మిల్లుల కట్‌పీసెస్ రకాల పోటీకి చేనేత రంగం తట్టుకోజాలదు. ప్రభుత్వ సహాయంతో చేనేత రంగం సాంకేతిక నైపుణ్యంతో అభివృద్ధి చెందినప్పటికీ. ఆధునిక టెక్స్‌టైల్ రంగంలోని రకాల నుంచి ప్రజాభిరుచులను మళ్ళించటం సాధ్యం కాదు. అందుచేత చేనేతబట్ట విడుదల శాశ్వత పరిష్కారంకోరూడా ప్రభుత్వ బాధ్యతకు మిక్కిలి ప్రాముఖ్యత వున్నది.

పైన తెలిపిన విధంగా, చేనేతరంగంలో కీలకసమస్యలు పరిష్కరింపబడి, చేనేత కార్మికుల వేతన విధానం అమలు జరిగితేనే తప్ప జాతీయార్థిక జీవనంలో చేనేతకు సముచిత స్థానం లభించదు. కాని, ప్రభుత్వం ఇందుకు సిద్ధంగా లేదని ఋజువైంది. కాబట్టి, చేనేత వుద్యమం తనకర్తవ్యాన్ని నిర్వహించటంద్వారానే చేనేత సమస్యలపరిష్కారాన్ని సాధించుకోకతప్పదు. ఇటీవల జరిగిన ఘటనలు చేనేత వుద్యమానికి నూతనోత్తేజాన్ని కల్పిస్తున్నాయి. చేనేత వుద్యమానికి సంఘీభావం తెల్పుతూనూ, చేనేత కార్మికుల సమైక్య కార్యాచరణనూ పెంపొందించి చేనేత రక్షణ కార్యక్రమాన్ని సాధించటం నేటి లక్ష్యంగా స్వీకరించి, ఇటీవల ప్రారంభమైన చేనేత వారి ఆందోళనోద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోవలసియున్నది. ఇందిరా ప్రగతి పెట్టుబడిదారీ ప్రయోజనాలకే పరిమితమై వుండగలదనే విషయాన్ని విస్మరించకుండా చేనేత కార్మికోద్యమం తన లక్ష్యసాధనకు పూనుకోవాలి. త్వరలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక రంగ సదస్సులో అందుకు కార్యక్రమాన్ని రూపొందించి, చేనేత వుద్యమ పటిష్టతకూ, చేనేత ప్రజా పోరాటాలకూ సమాయత్తం కావలసియున్నది.

జార్జి డిమిట్రావ్ 90 వ జన్మదినోత్సవం

వాడవాడలా జరపాల్సిందిగా ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పిలుపు

హైద్రాబాద్, జూన్ 8

విప్లవ వీరుడు, ఉత్తమ కమ్యూనిస్టు అయిన డిమిట్రావ్ 90 వ జన్మదినోత్సవాన్ని వాడవాడలా జరపవలసిందిగా పార్టీ శాఖలన్నిటికీ విజ్ఞప్తిచేస్తూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తీర్మానం ఆమోదించింది.

ఆ తీర్మానంలో యిలా వుంది :

బల్గేరియా ప్రజల ప్రియతమ నాయకుడు, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు కామ్రేడ్ జార్జి డిమిట్రావ్ 90వ జన్మదినోత్సవాన్ని భారతదేశంలో పెద్ద ఎత్తున జరపవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపిచ్చింది.

కామ్రేడ్ డిమిట్రావ్ 1882 జూన్ 18 వ తేదీన బల్గేరియాలో అతి నిరుపేద కుటుంబంలో జన్మించారు. ఆయన సోదరీ సోదరులు అయిదుగురు విప్లవోద్యమాలలో పాల్గొన్న వారే. వారిలో ఇద్దరు సోదరులు విప్లవోద్యమంలోనే ప్రాణాలర్పించారు.

ప్రెస్ కార్మికునిగా జీవితం ప్రారంభించిన డిమిట్రావ్ అతి చిన్న వయసులోనే అనేక కార్మిక పోరాటాలను నడిపి కాకలు తీరిన కార్మిక నాయకుడుగా రూపొందారు.

1902 లో బల్గేరియా సోషల్ డెమాక్రటిక్ పార్టీలో చేరారు. 1909 లో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. పార్టీలో ఉన్న అవకాశవాద ధోరణులకు వ్యతిరేకంగా అతి సునిశితమైన సిద్ధాంత పోరాటాన్ని సాగిస్తూ విప్లవ మార్క్సిస్టు ధోరణిని బలపరిచారు.

అక్టోబరు విప్లవ ప్రాధాన్యతను ప్రచారం చేసినందుకు కామ్రేడ్ డిమిట్రావ్‌కు మూడు సంవత్సరాల కారాగార శిక్షను బల్గేరియా ప్రభుత్వం విధించింది.

1921 ఫిబ్రవరిలో జరిగిన కామింటర్న్ 3 వ మహాసభలో పాల్గొన్న డిమిట్రావ్ కామ్రేడ్ లెనిన్‌తో సుదీర్ఘ చర్చలు జరిపారు.

1923 జూన్ 9న బల్గేరియాలో బడా బూర్జువా వర్గం జరిపిన కుట్ర ఫలితంగా ఫాసిస్టు ప్రభుత్వం ఏర్పడింది. అదే సంవత్సరం సెప్టెంబరులో తిరుగుబాటు జరిపేందుకు కామ్రేడు డిమిట్రావ్, కామ్రేడు కోలరోవ్‌ల నాయకత్వాన సైనిక-విప్లవకమిటీ ఏర్పాటయింది. సైనిక-విప్లవ కమిటీ నాయకత్వాన జరిగిన సాయుధపోరాటంలో కామ్రేడ్ డిమిట్రావ్ అనన్య ధైర్య సాహసాలను అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. సాయుధ విప్లవం ఓటమి పొందటంతో కామ్రేడ్

(మిగతా 4 వ పేజీలో)

రేడియో

ఆదివారం జూన్ 11

శక 1894 జ్యేష్ఠ 20

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

ఉదయం : 5-55 వందేమాతరం, ఉషోదయం, 6-02 ఆం. వా: 6-04 భక్తిరంజని; 6-40 సూక్తిముక్తావళి; 6-45 పొలంపనులు; 6-55 ప్రబోధగేయాలు; 7-02 అం. వా: 7-04 కార్యక్రమ విశేషాలు; 7-05 తె. వా: 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7-30 అమరవాణి: 7-45 హిందీ పాఠము, 8-00 హిం. వా: 8-10 అం. వా: 8-20 బొమ్మరిల్లు; 9-00 హిం. వా: 9-02అం. వా: 9-04 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 చిత్రతరంగిణి 12-30 తె. వా: 12-40 కార్మికుల కార్యక్రమం: 1-10 పసిడి పంటలు; 1-20 చిత్రతరంగిణి; 1-30 హై. రిలే: 1-59 వాతావరణ సూచన; 2-00 ఆం. వా: 2-10 అక్షర ప్రభాకరమూర్తి; 3-05 యాదవసురేంద్ర విజయం; 4-05 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 హై. రిలే: 5-56 స్థానిక ప్రకటనలు; 6-00 అం. వా: 6-05 ప్రాం. వా: 6-15 కోలాటం; 6-25 వ్యవసాయదారులకు; 6-30 కోలాటం; 6-55 కబుర్లు; 7-02 ఆం. వా: 7-04 కార్యక్రమ విశేషాలు; 7-05 తె. వా: 7-15 పంటసీమలు; 7-45 యువభారతి; 8-30 సరసవినోదిని. సమస్యాపూరణం; 8-45 హిం. వా: 9-00 అం. వా: 9-15 స్పాట్ లైట్ 9-30 జానపద గేయాలు; 9-45 రాగం, తానం, పల్లవి, 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ – (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం : 6-00 వందేమాతరం; 6-02 అం. వా; 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 సూక్తి ముక్తావళి; 6-45 వాద్యగోష్ఠి; 6-55 పాడిపంట: 7-02 అం. వా: 7-04 కార్యక్రమ వివరణ; 7-05 తె. వా; 7-15 సంగీతశిక్షణ; 7-30 అమరవాణి: 7-45 చిత్రసీమ; 8-00 హిం. వా; 8-10 అం. వా; 8-20 స్తుతిమాల; 8-30 వయొలిన్; 9-30 నగరవాణి; 9-45 గిలిగింతలు; 9-50 లలిత సంగీతం; 10-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 తె. వా; 12-40 కార్మికుల కార్యక్రమము; 1-10 చిత్రసీమ; 1-30 రంగవల్లి; 1-59 వాతావరణ సూచన; 2-00 అం. వా; 2-10 బాలవినోదం; 3-02 అం. వా; 3-04 విరామ సంగీతం; 3-05 నాటిక; 4-05 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5-30 వీణాయుగళం; 5-55 ప్రసార విశేషాలు; 6-00 అం. వా; 6-05 ప్రాం. వా; 6-15 ఉ. వా; 6-25 వ్యవసాయదారులకు; 6-30 గ్రామసీమలు; 7-00 అనగ-అనగ- కథానిక; 7-05 తె. వా; 7-15 ఇల్లూ వాకిలీ; 7-30 చిత్రసీమ; 8-00 పుస్తక పరిచయం: 8-10 ఈ మాసపుపాట; 8-15 చిత్రసీమ; 8-30 సమస్యా పూరణం; 8-45 లలిత సంగీతం; 8-45 హిం. వా. 9-00 అం. వా; 9-15 లయవిన్యాసం; 9-30 జానపద గేయాలు; 9-45 వి. రిలే; 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ – (బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం : 6-30 వందేమాతరం: 6-40 ఈశ్వర అల్లా తేరేనాం: 7-00 హిం. వా; 7-02 విరామసంగీతం; 7-05 కర్ణాటక సంగీతం: 7-20 పాశ్చాత్య సంగీతం: 7-30 నేటి కార్యక్రమము; 7-35 చిత్రసీమ; 7-45 రేడియో కళాశాల; 8-10 ఫిల్మిగానే; 8-20 నాటిక; 8-50 ఉ. వా; 9-00 మజ్లిస్; 9-30 బచ్చోం కేలియే: 10-00 హిం. వా; 10-02 వయొలిన్: 11-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం : 2-00 వాద్యసంగీత్; 2-10 హిం. వా; 2-20 స్కెచ్ (ఉర్దూ): 2-30 ఖవ్వాలియాన్: 3-00 హిం. వా; 3-02 ప్రసార సమాప్తి.

సాయంత్రం:5-30 హిందూస్థానీసంగీతం 5-45 చిత్రసీమ: 6-05 హిం. వా; 6-10 ఇంద్రధనుస్సు; 6-30 పాశ్చాత్య సంగీతం: 7-00 హిం. వా; 7-02 మా కార్యక్రమం; 7-05 జానపద గేయాలు; 7-20 ఉర్దూలో కార్యక్రమం: 7-30 ఫిల్మిగానే: 8-00 హిం. వా; 8-02 విరామ సంగీతం: 8-05 సర్గం: 8-30 ప్రాదేశిక్ సంగీత్; 8-45 హిం. వా; 9-00 నైరంగ్: 9-15 ఉ. వా: 9-30 [illegible]; 9-45 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం): 10-30 సమాప్తి.

మద్రాసు – (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం : 6-45 వందేమాతరం, మంగళధ్వని; 7-02 ఆం. వా: 7-04 విరామ సంగీతం; 7-05 తె. వా: 7-15 మద్రాసు ఎ రిలే: 7-45 సంగీత సుందరి; 8-00 హిం. వా: 8-10 ఆం. వా: 8-20 ఆటవిడుపు: 9-00 ప్రసార సమాప్తి.

11-04 [illegible]: 11-32 [illegible]; 12-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 12-30 తె. వా: 12-40 వాద్య సంగీతం: 12-50 మద్రాస్ ఎ రిలే 1-00 కార్యక్రమ వివరణ, 1-02 ఆం. వా: 1-04 పాశ్చాత్య సంగీతం: 1-30 సింగిల్ నాటిక 2-30 ప్రసార సమాప్తి.

విశాలాంధ్ర

1972 జూన్ 10 శనివారం

అగ్నిప్రమాదాలు : మురికిపేటలనిర్మూలనకార్యక్రమం

ఇటీవల ఎన్నడూ లేనంత విపరీతంగా ఈ సంవత్సరం ఎండలు మండిపోయి దేశమంతటా సుమారు వెయ్యిమందివరకు వడగాడ్పులకు మరణించారు.

ఇతర రాష్ట్రాలలో సంగతి ఏమోగాని ఆంధ్రప్రదేశ్ పలుమూలలా జూన్ మొదటివారమంతా భయంకరంగా అగ్ని ప్రమాదాలు సంభవించాయి.

ఒక్క విజయవాడలోనే కాక, అతి ఘోరమైన అగ్ని ప్రమాదాలు కృష్ణా జిల్లాలో పలుచోట్ల, గుంటూరు, గుంటూరు పరిసరాల్లో, ఏలూరులో, రాజమండ్రిలో, కాకినాడలో ఇంకా అసంఖ్యాకమైన పల్లెటూళ్ళలో సంభవించాయి. ఆస్తి నష్టం అనేక కోట్ల రూపాయ లుండవచ్చు. ప్రాణ నష్టం కూడా ఎక్కువగానే ఉంది. సుమారు 20 మంది వరకు ఈ ప్రమాదాల్లో మరణించినట్లు అనధికార అంచనా.

కనీవినీ ఎరుగనంత ప్రచండమైన గ్రీష్మమే ఈ అగ్ని ప్రమాదాలకు మూలకారణం కాగా, అగ్నిమాపక యంత్రాలు తగినన్ని లేక, ఈ యంత్రాలకు నీటి సరఫరా తగు విధంగా లేక ఈ ప్రమాదాలనుఅరికట్టడంలోనష్టాన్ని తగ్గించడంలో రాష్ట్రంలో ఉన్న అగ్నిమాపక యంత్రాంగం ఏమూలకూ సరిపోవడం లేదు.

ఉదాహరణకు విజయవాడలో ప్రస్తుతం ఉన్న అగ్నిమాపక యంత్రాల సంఖ్యగాని, వాటి శక్తి సామర్థ్యాలుగాని ఎంతమాత్రం సరిపోయే విధంగా లేవన్న విషయం నిర్వివాదం. 1966 అగ్ని ప్రమాదాల అనుభవం తరువాతనైనా ఇక్కడ అగ్నిమాపక యంత్రాంగం స్థాయి ఎందుకింత వెనుకబడిఉందో అనూహ్యమేకాదు, చాలా శోచనీయంకూడా.

అందుచే రాష్ట్రంలోని అన్ని ముఖ్యపట్టణాల్లోను అగ్నిమాపక యంత్రాంగాన్ని కనీసం రెట్టింపు చేయడం, మరింత శక్తివంతం చేయడం అవసరం. దీనికితోడు అన్ని మున్సిపల్ పట్టణాల్లోను వివిధ వార్డులకు నీళ్ళటాంకులు, హైడ్రాంట్లు ఏర్పాటు చేసి ఫైర్ ఇంజన్లకు అవసరమైన నీటిని వెతుక్కోవలసిన అవసరం లేకుండా చేయాలి. కాల్వలున్న చోట్ల మేనెలలో పట్టణాల హద్దులవరకైనా ఆ కాల్వల్లో నీరునింపాలి.

ఈ అగ్ని ప్రమాదాలన్నిటినీ పరిశీలించినప్పుడు, ముఖ్యంగా విజయవాడ, గుంటూరు, ఏలూరు, రాజమండ్రి వంటి పెద్ద పట్టణాలలో సంఘటనలు చూసినప్పుడు ఈ అగ్ని ప్రమాదాలకు ఆయా పట్టణాలలోని పేదల నివాస ప్రాంతాలే, మురికిపేటలే ఆలవాలంగా ఉన్నట్లు స్పష్టమవుతూంది.

కాలువగట్లు, మున్సిపల్ పి. డబ్ల్యుడి, ఖాళీ స్థలాలు, లేదా పట్టణ మధ్యభాగాల్లో ప్రైవేటు ఖాళీ స్థలాల్లో ఈ పేదల నివాస ప్రాంతాలు, మురికిపేటలు ఏర్పడుతున్నాయి. వీధులు, సందులు, తీర్చకుండా తాటాకుపూరిపాకలు, గుడిసెలు క్రిక్కిరిసిపోయి ఉండటం, తగిన పారిశుధ్య సౌకర్యాలు, నీటి సరఫరా లేక మురికి కూపాలుగా ఉండటంవల్ల అంటు జాడ్యాలకు, అగ్ని ప్రమాదాలకు ఇవి నిలయంగా ఉంటున్నాయి. అందుచేత అగ్ని ప్రమాదాల నివారణకు, మురికిపేటల నిర్మూలన కార్యక్రమానికి అవినాభావ సంబంధం ఉంది. ఈ విషయాన్ని మున్సిపాలిటీలు, ప్రభుత్వము మున్ముందు గుర్తించాలి.

విజయవాడలో మురికిపేటల నిర్మూలన కార్యక్రమాన్ని చేబడతామనీ, అగ్నినిరోధక గృహనిర్మాణ సామాగ్రిని పెద్ద యెత్తున సరఫరా చేస్తామనీ, అగ్నిమాపక యంత్రాలస్థాయిని పెంచుతామనీ మంత్రివర్యులు లోగడ అనేక వాగ్దానాలు చేశారు. కాని ఎన్నికల వాగ్దానాలకు ఎటువంటిగతి పడుతున్నదో వీటికి కూడా అటువంటి గతే పట్టింది. అందుచే మరల తిరిగి అగ్నిప్రమాదాలు యింత పెద్ద ఎత్తున జరగడానికి ఎన్ని సాకులు చెప్పినా ప్రధాన బాధ్యత ప్రభుత్వానిదే. కాబట్టి యిప్పటికైనా మురికిపేటల నిర్మూలనకు, అగ్ని ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ఖచ్చితమైన కార్యక్రమం చేపట్టాలి.

పట్టణాలలోని ఖాళీ స్థలాలను స్వాధీనం చేసుకొనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పుడు చేపట్టింది గనుక మురికిపేటల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆ స్థలాల్లో పేద ప్రజలకు గృహ నిర్మాణాన్ని పెద్ద ఎత్తున ప్రభుత్వం చేపట్టాలి. తరతరాలుగా పేదలు నివసిస్తున్న మున్సిపల్, పి. డబ్ల్యు. డి. స్థలాల్లో వారికి పట్టాలు యిచ్చి వారి గృహ నిర్మాణానికి అగ్ని నిరోధక సామాగ్రిని సరఫరా చేయాలి. అందుకు అవసరమైన ఋణాలను, సబ్సిడీలను యివ్వాలి.

పట్టణాలలో గృహ నిర్మాణానికి అనువైన పెద్ద పెద్ద ప్రయివేటు ఖాళీ స్థలాలేగాక, హిందూ దేవాదాయ, ధర్మాదాయ సంస్థలకు, వక్ఫులకు చెందిన ఖాళీస్థలాలు, భూములు చాలా వున్నాయి. ఇటువంటి స్థలాల్లోకూడా పేదలకు గృహవసతి నిర్మించాలి. చాలా కాలంగా ఇళ్ళ స్థలాల్లో ఉన్న వారికి ఉచితంగా పట్టాలుమంజూరుచేసి, వారిగృహనిర్మాణానికి సహాయం చేయాలి.

ఈవిధంగా పట్టణాలలో పేద ప్రజలకు పెద్ద ఎత్తున గృహ వసతి నిర్మాణాన్ని ప్రారంభించనంతవరకు మురికిపేటల సమస్య, తత్ఫలితమైన అగ్నిప్రమాదాల విపత్తు మన పట్టణాలకు తప్పదు.

ధనస్వామ్య వ్యవస్థకు మురికిపేటలు [illegible] నానుడి. ఈ ధనస్వామ్యంలో లక్షలు కోట్లు ఆస్తులు ప్రోగు చేసుకొని ఆకాశాన్నంటే హర్మ్యాలు, విశాల భవనాలు ఒక వైపున నిర్మించుకుంటూ ఆ హర్మ్యాల ప్రక్కనే అంటు జాడ్యాలకు, అజ్ఞానానికి, అనారోగ్యానికి, అగ్ని ప్రమాదాలకు ఆలవాలమైన మురికిపేటలు [illegible] లేస్తాయి. మురికిపేట లున్నంతవరకు [illegible] అంటుజాడ్యాలు, అగ్ని ప్రమాదాలు ఈ ఆకాశ హర్మ్యాలను, విశాల భవనాలను చుట్టుముట్టుతూనే ఉంటాయి.

మురికిపేటల నిర్మూలన, పేదప్రజలకు గృహ వసతి నిర్మాణం దేశ పునర్నిర్మాణ కార్యక్రమంలో ఒక ముఖ్య భాగం [illegible] ఎంతవరకు గుర్తించలేకపోతే అంతవరకు ఆ దేశ [illegible] ప్రగతికూడా అంతంతమాత్రంగానే ఉండక తప్పదు.

చేనేతరంగంలో తీవ్రరూపం దాల్చుతున్న సంక్షోభం

చేనేత కార్మికోద్యమం తన లక్ష్య సాధనకు పూనుకోవాలి

చేనేత రంగంలో చిరకాలంగా పెంపొందుతున్న సంక్షోభం నానాటికీ తీవ్రతరూపం దాల్చుతోంది. ముఖ్యంగా చేనేతకు నూలు, రంగులు రసాయనాల ధరల భారం పెరగటంవల్లా, బట్టవిక్రయాల క్షీణించటం వల్లా పరిస్థితి విషమించింది. చేనేత కార్మికుల మజూరీలు తగ్గిపోయి జీవనవ్యయం పెరిగి, వచ్చిన ఆదాయాలు చాలక అప్పుల బెడదకు లోనై, తీర్చే అవకాశంలేక, ఇతర గ్రామాలకు వలసలు పోవటం దినవస్తులతో కృశించిపోవటం, కొన్ని ప్రాంతాల్లో చివరకు ఆకలిమరణాలకు కూడా గురికావటం వంటి విపత్కర పరిణామం కొనసాగుతోంది.

దేశవ్యాప్తంగా చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఇక్కట్లు గురించి భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తన తీవ్ర ఆందోళనను ప్రకటించింది. చేనేత పరిశ్రమకు జాతీయ స్థాయిలో రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జౌళి పరిశ్రమను జాతీయం చేయటంద్వారా, టెక్స్‌టైల్ గుత్తపెట్టుబడిదార్లను అదుపులో వుంచి, చేనేత సమస్యల పరిష్కారాన్ని సాధించవచ్చునని తెలిపింది.

కేంద్ర మంత్రి వింత వాదన

అలానే, రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఇద్. ఏ. అహమ్మద్, చేనేత రక్షణకై ప్రభుత్వాన్ని ప్రశ్నించగా, చేనేత కార్మికుల సమస్యలను పూర్తిగా పరిశీలించేందుకు, రిజర్వుబ్యాంకు, ప్రణాళికా సంఘం – విదేశ వాణిజ్యశాఖ, కేంద్ర ఆర్థికశాఖ చేనేత పారిశ్రామికుల ప్రతినిధులతో ఉన్నతస్థాయి కమిటీని నియమించినట్లు కేంద్ర మంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా ప్రకటించారు. చేనేతవారికి "సాధ్యమైనంత సహాయం" చేయటం ప్రభుత్వ విధానమని మంత్రి తెలిపారు. చేనేత రంగంలో నిల్వవున్న బట్టను ఏ విధంగా మార్కెట్టు సౌకర్యాలు కలిగించాలో ప్రభుత్వం యోచిస్తున్నట్లున్నూ, బంగ్లాదేశ్ అవసరాలదృష్ట్యా రానున్న ఆర్డర్లను చేనేతబట్ట విక్రయాలకై వినియోగించగలమనీ, వివరించారు. అదే సందర్భంగా నూలు ధరలు చుక్కలంటుతున్నాయనే ఆందోళనతో శ్రీ మిశ్రా ఏకీభవించకుండా, పైగా ఈ సంవత్సరం ప్రత్తిపంట బాగా వున్నందున నూలుధరలు తగ్గుముఖం పడుతున్నాయనీ, త్వరలోనే పరిస్థితి మరింత ఆశాజనకంగా వుండగలదనీ వింతవాదన చేశారు.

ఇందుకు భిన్నంగా, మహరాష్ట్ర చేనేతశాఖామంత్రి శ్రీ జి. రాజారామ్, నూలుధరలు పెరుగుదల వాస్తవమేననీ, ఇందువల్ల సంభవించిన చేనేతవారి దుస్థితి తమ దృష్టికి వచ్చిందనీ, రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ఆంధ్ర ప్రదేశ్ చేనేతసంఘ ఉపాధ్యక్షులు శ్రీ పుత్సల సత్యనారాయణ మెమోరాండం ఇచ్చిన సందర్భంగా చెప్పారు.

ఈ విధంగా, పార్లమెంటు సమావేశాలు జరుగుతూన్న సమయంలో చేనేత సమస్యల పరిష్కారావశ్యకతకు ప్రాముఖ్యం కలిగింది. అయితే, కేంద్ర ప్రభుత్వం తరపున శ్రీ యల్. యన్. మిశ్రా తెలిపిన పైఖరిని బట్టి బంగ్లాదేశ్ అవసరాలమేరకు చేనేతబట్ట నిల్వలను విడుదల చేస్తే తమ కర్తవ్యం తీరిపోతుందనే భావం వ్యక్తమవుతోంది. ఆతర్వాత, పైన తెలిపినఉన్నతస్థాయి కమిటీ సూచనలలో నెమ్మదిగా ఆలోచించుకోవచ్చుననే అలసత్వం గోచరిస్తోంది. అందుచేత సమస్యాపరిష్కారం పట్ల. ఇంతవరకూ జరిగిన కృషినీ, గత పంచవర్ష ప్రణాళికలలో ఇవ్వబడిన హామీలూ, ప్రస్తుత ప్రభుత్వ విధానాలను పరిశీలించి, చేనేత [illegible] విధులకు నిర్వహించాల్సి వున్నది.

నూలు ధరల సమస్య

చేనేత రక్షణకు ముఖ్యచర్యగా, నూలు ధరలను అదుపులో పెట్టాలని, క్రమబద్ధంగా నూలు సరఫరా చేయాలని, రెండవ పంచవర్ష ప్రణాళికలోనే ప్రభుత్వాన్ని ఆదేశించబడింది. ధరలఅదుపుకై కంట్రోళ్ళు, సబ్సిడీలవంటిపద్ధతులు ఆచరణయోగ్యమని సూచించబడింది. చేనేత రంగంలో ఈ ప్రణాళికా సూత్రాలను ఖచ్చితంగా అమలుపర్చడం జరుగుతుందని నాటి ప్రభుత్వం స్పష్టంచేసింది. కాని కీర్తిశేషులు శ్రీ నెహ్రూ, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మంత్రివర్గాలు ఈ వాగ్దానాలను విస్మరించాయి. పైగా, జౌళి పరిశ్రమలో గుత్తపెట్టుబడిదార్ల లాభాల దుర్దాహానికి ఆ ప్రభుత్వాలు దాసోహం చేశాయి. పర్యవసానంగా నూలుధరల పెరుగుదల కొనసాగింది, జౌళి యజమానులు నూలుధరలు పెంపకంతో చేనేతను విపరీతంగా దోచుకున్నారు, ఈవిధంగా, రెండు, మూడు పంచవర్ష ప్రణాళికల కాలం గడిచిపోయింది.

శ్రీ

అల్లక తాతాచార్యులు

సంయుక్త కార్యదర్శి,

రాష్ట్ర చేనేత సంఘం.

ఇపుడు శ్రీ శాస్త్రి అనంతరం శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వం కూడా యీ ధరల సమస్యను పట్టించుకోలేదు. సోషలిజంకొరకు పాటుపడతామని ప్రకటించుకున్న ఈ ప్రభుత్వం కూడా పూర్వ ప్రభుత్వాలు అమలుజరిపిన టెక్స్‌టైల్ విధానాన్ని మార్చేందుకు పూనుకోలేదు."

1969 లో కాంగ్రెస్ విభజన తర్వాత బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాలరద్దు, కొన్ని రాజ్యాంగ సవరణలువంటి ముఖ్య చర్యలు ఇందిరా ప్రభుత్వం తీసుకున్నప్పటికీ, దాదాపు రెండుకోట్ల ప్రజలకు జీవనోపాధి కల్పించే చేనేత రక్షణ సమస్యను గురించి ఆలోచించలేదు. జౌళిమిల్లుల గుత్త పెట్టుబడిదార్లను అదుపులో వుంచేందుకు ఎట్టిప్రగతిశీల చర్యలకూపూనుకోలేదు. చిత్రమేమంటే సరిగ్గా యీ కాలంలోనే నూలు ధరల పెరుగుదల పూర్వవేగాన్ని మించిపోయింది.

అయితే ఎట్టకేలకు ప్రత్తి వ్యాపారంలో "కొన్ని అంక్షలు" విధించటంద్వారా అటు ప్రత్తి పండించే రైతులకూ, ఇటు చేనేతవారికీ ప్రయోజనం లభింపగలదనీ, ఈ చర్య ఇందిరా ప్రగతికి తార్కాణమనీ చెప్పుకున్నారు. కాని. పత్తి వ్యాపారంలో అంక్షలవల్ల ప్రత్తి రైతులకుగాని, చేనేతవార్కిగానీ, ఎట్టి ప్రయోజనం చేకూరలేదు. ప్రత్తికి గిట్టుబాటుధర లభ్యం కావటంలేదని రైతులు ఆందోళన చేస్తూనే వున్నారు. చేనేతవారు నూలు ధరలకు తట్టుకోలేక పరిస్థితి నానాటికీ విషమించటంవల్ల, ప్రభుత్వానికి టెలిగ్రాములు యివ్వటం నిరసన ప్రదర్శనలూ నిరాహారదీక్షలూ జరుపక తప్పడంలేదు.

పైగా ప్రత్తి వ్యాపారంలో విధించిన అంక్షల వల్ల గుత్త పెట్టుబడిదార్లు ప్రత్తి కొనుగోలును ఆపివేసి నూలుకొరతను సృష్టించటంద్వారా, నూలు ధరలు పెంచే వ్యూహాన్ని పన్నుతున్నారు. ప్రత్తి వ్యాపారంలో గల తమ పెట్టుబడులను నైలాన్‌వంటి దారాల ఉత్పత్తులకూ, రేయాన్స్ బట్టల ఉత్పత్తి లకూ మళ్ళించి అధిక లాభార్జనకు పూనుకోవటంవల్ల ప్రత్తినూలు కొరత ధరల పెరుగుదల మరింత తీవ్రతరమై దిక్కుతోచని పరిస్థితి సంభవించే ప్రమాదం ముంచుకొస్తోంది.

ఇందుకు ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోకుండా పెట్టుబడిదార్లు గిట్టుబాటు కావటంలేదనే పేరుతో మూసివేసిన జౌళిమిల్లులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని మాత్రం హెచ్చరిస్తూ కాలక్షేపం చేస్తున్నది. ఇందువల్ల, భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి పేర్కొన్న జౌళిమిల్లుల జాతీయకరణ లక్ష్యాన్ని పెట్టుబడిదార్లు దెబ్బతీసే అవకాశ మేర్పడుతుంది. జౌళిపెట్టుబడిదార్లు తమపెట్టుబడులను యితర రంగాలకు మళ్ళించే సావకాశాన్నిచ్చే ప్రభుత్వపైఖరి, నూలు ధరల సమస్యా పరిష్కారానికి ప్రయోజనకరం గాబోదు. అందుచేత, జౌళిమిల్లుల జాతీయకరణకు సత్వర చర్యలు తీసుకోవలసి వున్నది.

పూర్వ ప్రభుత్వాలకన్నా – ఇందిరా ప్రభుత్వం ప్రత్తివ్యాపారంలో అంక్షలు విధించిన ఘనతను చాటుకున్నప్పటికీ, నూలు ధరల సమస్యా పరిష్కారంలో పాత విధానానికేఅంకితమై, గుత్త పెట్టుబడిదార్ల రక్షణకే కట్టుబడివున్నట్లు చెప్పక తప్పదు. అందుచేతనే, ఈ సంవత్సరం ప్రత్తిపంట బాగా పండినందువల్ల నూలు ధరల సమస్య పరిష్కారం కాగలదనే వింతవాదనతో చేనేతవారి కళ్ళనీళ్ళను తుడిచేందుకు శ్రీ యల్. యన్. మిశ్రా ప్రయత్నిస్తున్నారని విశదమవుతోంది.

కాబట్టి, నూలుధరల సమస్య భారత కమ్యూనిస్టు పార్టీ చెప్పిన జౌళిమిల్లుల జాతీయకరణపైనే ఆధారపడి, చేనేత ఉద్యమం సాధించుకోవలసిన సమస్యగానే యిప్పటికే మనముందున్నది. నూలు ధరలు నిర్దిష్ట ప్రాతిపదికపై 1970 జనవరి స్థాయిలో స్థిరీకరించాలంటే, ప్రత్తి వ్యాపారంలో విధించిన అంక్షలతోబాటు, ప్రభుత్వ బాధ్యతలు మరింత విస్తృ

(మిగతా 3 వ పేజీలో)

ఖమ్మంజిల్లాలో లారీప్రమాదాలు

ఖమ్మం, జూన్ 9

ఇటీవలి కాలంలో ఖమ్మంజిల్లాలో లారీ ప్రమాదాలు తరచుగా జరిగిపోతున్నవి. ప్రమాదం జరిగినతరువాత లారీలను ఆపకుండా వేగంగా తోలుకెళ్ళడం పరిపాటై పోయింది.

ఈ నెల 20 వ తేదీ ఉదయం 8 గంటల సమయంలో ఖమ్మంనుంచి వరంగల్‌వైపు వెళుతున్న లారీ, ఖమ్మానికి సమీపంలోని వీరులాపురంగ్రామంవద్ద షేక్ మహమ్మద్ అలీ అనే పేదరైతుకు చెందిన ఒక [illegible] దున్నే గిత్త రోడ్డుమీద పడుతుండగా గుద్దుకుని వెంటనే మరణించింది. దాని వెంట వస్తున్న మహమ్మద్ అలీ తప్పుకొని ప్రాణాలను కాపాడుకున్నాడు. చనిపోయిన గిత్త 8 వందల రూపాయిలు ఖరీదు చేస్తుంది. లారీ [illegible] రంగులోవుండి 3524 నంబరు కలిగివున్నదని, దానిపై [illegible] ఇంగ్లీషు అక్షరాలను కనుగొని [illegible] ఖమ్మం రూరల్ పోలీసులకు రిపోర్టు చేయగానే పోలీసులువెళ్ళి చనిపోయిన గిత్తను పంచనామా జరిపారు.

ఇటీవలనే ఖమ్మానికి సమీపంలోని [illegible] గ్రామానికి చెందిన ఒక రైతు బండిని ఒక లారీ గుద్దుకొని బండి విరిగిపోయింది. ఎద్దు చనిపోయింది. పోలీసులకు రిపోర్టు చేయడం జరిగింది. ఇంతవరకు లారీ ఆచూకీ దొరకలేదు. ఖమ్మంజిల్లాలో ఇలాంటి లారీ ప్రమాదాలు ఇటీవలికాలంలో అధికమవుతున్నాయి. ఇప్పుడైనా పోలీసులు తగిన జాగరూకత వహించాలని ప్రజలు ఆందోళన చేస్తున్నారు.

పులిపాటి మృతి

తెనాలి, జూన్ 8

ప్రముఖ రంగస్థల నటుడు శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు నిన్న మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు, 50 సంవత్సరాలుగా ఆయన రంగస్థల అనుభవంతో ప్రఖ్యాతి గాంచారు. నటశేఖర వంటి అనేక బిరుదులు పొందారు.

అంతర్జాతీయ బాలల దినోత్సవం

గుంటూరు బ్రాంచి ఇస్కస్ ఆధ్వర్యాన

గుంటూరు, జూన్ 9

అంతర్జాతీయ బాలల దినోత్సవ సందర్భంగా ఇస్కస్ గుంటూరు శాఖ ఈ నెల 2, 3 తేదీలలో చిత్రలేఖనం, పాటలు, క్యారమ్స్, జ్ఞాపకశక్తి, కండ్లకు గంతలు కట్టి నిర్వహించు పోటీలను 10 సంవత్సరాల లోపువారికి 10 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలోపు బాలబాలికల మధ్య నిర్వహించారు.

వివిధ పోటీలలో 108 మంది బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంలో 4వ తేదీ సాయంత్రం ఇస్కస్ కార్యాలయం వేదికపైన బహుమతి ప్రదానోత్సవ సభ జరిగింది. ఇస్కస్ ఉపాధ్యక్షులు శ్రీమతి ఎ. కమలాదేవి అధ్యక్షత వహించారు.

కుమారి జి. జానకీదేవి వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంచారు.

కుమారి యస్. మంగాదేవి అంతర్జాతీయ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ 1949 వ సంవత్సరంలో అంతర్జాతీయ మహిళా మహాసభ సమావేశమై జూన్ 1 వ తేదీన అంతర్జాతీయ బాలల దినోత్సవం జరపాలని నిర్ణయించారని అప్పటి నుండి ప్రతి సంవత్సరం 1 వ తేదీన ప్రపంచమంతటా బాలల దినోత్సవాలు జరుపుతున్నారని తెలియజేసి పసిపాపల అభివృద్ధికై [illegible] ప్రముఖంగా గుర్తించిన మహోన్నత శక్తి సోవియట్ సోషలిస్టు యూనియన్ అని అన్నారు.

శ్రీమతి కమలాదేవి మాట్లాడుతూ రష్యా మున్నగు సోషలిస్టు దేశాలలో పిల్లల అభివృద్ధికి ప్రభుత్వాలు అద్వితీయమైన కృషి చేస్తున్నాయని, కాని భారతదేశంలో [illegible] తప్ప పిల్లల అభివృద్ధికి జరుగుతున్న కృషిశూన్యమని అన్నారు.

చిత్రలేఖనం పోటీలలో న్యాయనిర్ణేతలుగా కుమారి ఎస్. మంగాదేవి, శ్రీ వి. మాధవ్ ప్రసాద్‌లు వ్యవహరించారు.

పాటల పోటీలకు కుమారి జి. జానకీదేవి, కుమారి యస్. మంగాదేవి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

క్యారమ్స్ పోటీలను శ్రీ పెమ్మరాజు భాస్కరరావు నిర్వహించగా, కండ్లకు గంతలు గట్టుకొని పోటీలను ఇస్కస్ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీ అమర్‌నాథ్ నిర్వహించారు.

బహుమతీసభ అనంతరం సోవియట్ విద్యాలయాలు, అక్టోబరు మహావిప్లవం అను పలు చిత్రాలను ప్రదర్శించారు.

అంతర్జాతీయ బాలల దినోత్సవం జరుపుటకు ఇస్కస్ కార్యదర్శి శ్రీ బి. జయరావు కన్వీనర్‌గా కార్యక్రమం నిర్వహించారు.

టెలిఫోన్ లైన్‌స్టాఫ్ యూనియన్ ఎన్నికలు

గుంటూరులో

గుంటూరు, జూన్ 9

ఆల్ ఇండియా టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ లైన్‌స్టాఫ్, 4 తరగతి ఉద్యోగుల డివిజన్ [illegible] గుంటూరు బ్రాంచి వార్షిక సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

సమావేశానికి శ్రీ యమ్. సి. అల్లాబక్షు అధ్యక్షత వహించారు.

1972-73 సంవత్సరమునకు ఈ క్రింది వారిని ఆఫీస్ బేరర్లుగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీ కె. సోమశేఖరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు టి. రామయ్య, యస్. కె. ఖాసింపీరా, ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి. హెచ్. గురవయ్య, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు సి. [illegible], యస్. [illegible], కోశాధికారిగా శ్రీ టి. వి. సుబ్బయ్య, సహాయకోశాధికారిగా శ్రీ బి. వెంకట్రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ వి. ప్రభాకరరావు ఎన్నికైనారు.

వీరుగాక మరో నలుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో [illegible] పోస్టల్, టెలిగ్రాఫ్ డిపార్టుమెంటులలో మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు ప్రముఖంగా ప్రయత్నించినా, కాని వారి ప్రయత్నాలు వమ్మయినాయి.

లారీక్రిందపడి ఆంధ్ర పేపరు మిల్లు కార్మికుని మృతి

రాజమండ్రి, జూన్ 9

ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్సు చిప్పర్ సెక్షన్‌లో చిప్పర్‌గా పనిచేయుచున్న వెంకటేశం అనే కార్మికుడు యీ నెల 6వ తేదీ తెల్లవారుఝామున లారీ క్రిందపడి మరణించాడు. మిల్లు ఆవరణలో ఒక లారీని వెనక్కి నడుపుతుండగా డ్యూటీలోవున్న వెంకటేశం ఆ లారీ క్రిందపడి మరణించడం జరిగింది.

పేపరు మిల్సులో కాంట్రాక్టు కార్మికులందరికి ఇ. ఎస్. ఐ. స్కీము అమలుజరపడంలేదు. ఇ. ఎస్. ఐ. స్కీము క్రిందకిరాని కార్మికులలో వెంకటేశం ఒకడు. చిరకాలంగా కాంట్రాక్టు కార్మికులందరికీ ఇ. ఎస్. ఐ స్కీమును అమలు జరపాలని ఆంధ్రాపేపర్‌మిల్సు వర్కర్స్ యూనియన్ చేసిన ఆందోళన ఫలితంగా మేనేజిమెంటు ఒక ఒప్పందం ద్వారా ఇటీవల కాంట్రాక్టు కార్మికులందరికీ ఇ.ఎస్.ఐ స్కీమును అమలుజరపడానికి అంగీకరించింది. కాని కొందరికి మాత్రమే వర్తింపచేయడం జరిగింది.

మేనేజిమెంటు సాగిస్తున్న తాత్సారానికి నిరసనగా నిన్న ఉదయం 6 గంటలనుండి మిల్లులోని కార్మికులు, సిబ్బంది ఏకగ్రీవంగా సమ్మెను సాగిస్తున్నారు.

ఆంధ్రా పేపరుమిల్లు వర్కర్సు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి, శ్రీ ఎ. వి. రమణయ్య వెంటనే కలుగచేసుకుని, మేనేజిమెంటుతో సంప్రదింపులు జరిపారు

ఒప్పందం ఫలితంగా మిల్లు మేనేజిమెంటు లారీ ప్రమాదానికి గురయి మరణించిన వెంకటేశానికి వర్క్‌మెన్ కంపెన్సేషన్ క్రింద రు. 7000/- (ఏడువేలు) లేబరు కమీషనరు వద్ద డిపాజిటు చేయడానికి, ఇ. ఎస్. ఐ. స్కీము క్రిందకి ఇంతవరకూ రాని కార్మికు లందరికీ దానిని వర్తింపచేసేందుకు సత్వర చర్యలు తీసుకోవడానికీ, ప్రతి లారీకి ఒక క్లీనరుని నియమించడానికీ అంగీకరించారు

మిల్లు కార్మికులు, సిబ్బంది అగ్రిమెంటు అనంతరం నిన్న రాత్రి డ్యూటీలకు వెళ్లారు.

ఆంధ్రసారస్వతసమితి వార్షిక ఉత్సవాలు

మచిలీపట్నంలో

మచిలీపట్నం, జూన్ 9

ఈ నెల 10, 11 తేదీలలో మచిలీపట్టణంలో ఆంధ్రసారస్వత సమితి 6 వ వార్షికోత్సవ సభలు జరుగుతాయి. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన, రచయితల సమావేశం, కవి సమ్మేళనం జరుగుతాయి.

డిమిట్రావ్ జన్మదినోత్సవం

(3 వ పేజీ తరువాయి)

డిమిట్రావ్ విదేశాలలో దీర్ఘకాల ప్రవాస జీవితం గడపవలసి వచ్చింది.

ఈ దశలోనే ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడుగా, మార్క్సిస్టు సిద్ధాంత వేత్తగా ఆయన గణుతికెక్కారు.

1929 లో కొమింటర్న్ ఎగ్జిక్యూటివ్ బాధ్యుడుగా బెర్లిన్‌ను కేంద్రంగా చేసుకుని పని చేయటం ప్రారంభించారు. 25 సోదర కమ్యూనిస్టు పార్టీలతో ఆయన సంబంధాలు ఏర్పరచుకుని ఫాసిజానికి వ్యతిరేకంగా, యుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా నిర్విరామ కృషిసల్పారు.

1932వ సంవత్సరం 9వ తేదీన కామ్రేడ్ డిమిట్రావ్‌ను జర్మనీ ఫాసిస్టు ప్రభుత్వం రీచ్‌స్టాగ్ పార్లమెంటు దహన ఉదంతంపై అక్రమ ఆరోపణతో అరెస్టుచేసారు. లీప్జిగ్ విచారణలో గోరింగ్, గోబెల్స్ వాదనలను తుత్తునియలుచేస్తూ మొత్తం కోర్టువిచారణను ఫాసిజంపై విచారణగా మార్చి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఆదర్శాలను ఆశయాలను ప్రపంచానికి చాటిచెప్పారు. మహోన్నత కమ్యూనిస్టుగా, లెనినిస్టుగా ప్రపంచ ప్రజలముందు కామ్రేడ్ డిమిట్రావ్ నిలబడ్డారు. ఆయన చూపిన అద్భుత ధైర్య సాహసాలు, వాదనాపటిమ, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఉత్తేజపరచాయి.

యావత్ ప్రజాతంత్రవాదుల నిరంతర ఆందోళన ఫలితంగా కామ్రేడ్ డిమిట్రావ్ 1934 లో విడుదల అయ్యారు.

1935 లో కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయి, ఫాసిజానికి వ్యతిరేకంగా, ప్రజా ఐక్య సంఘటన, ప్రజా ప్రభుత్వాల ఏర్పాటుకు అనవరత కృషి సల్పారు.

సామ్రాజ్యవాద దురాక్రమణకు వ్యతిరేకంగా శాంతిని కాపాడేందుకు సోవియట్ యూనియన్, ఎఱ్ఱసైన్యం, పెట్టుబడిదారీ దేశాలలోని కార్మికవర్గం, రైతాంగం, ఇతర కష్టజీవులు, వలస, అర్ధవలసదేశాలలోని ప్రజానీకం మధ్య విశాల ఐక్యతను సాధించేందుకు కామ్రేడ్ డిమిట్రావ్ మహోన్నత కృషిసల్పారు.

బల్గేరియా ప్రధాన మంత్రిగా బల్గేరియాలో సోషలిస్టు సమాజానికి పునాదులు వేసి కామ్రేడ్ డిమిట్రావ్ 1949 జూలైలో మరణించారు.

విప్లవ వీరుడు, ఉత్తమ కమ్యూనిస్టు అయిన కామ్రేడ్ డిమిట్రావ్ 90 వ జన్మ దినోత్సవాన్ని వాడవాడలా జరపవలసిందిగా ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి చేస్తున్నది.

లేఖలు

ఇళ్ళ స్థలాల పంపకంలో జాప్యం

మహాశయా!

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇటీవల నెల్లూరు జిల్లాలో పర్యటించినపుడు తీవ్రమైన భూసంస్కరణలు వెంటనే అమలు జరిగిపోతాయన్నట్లు ఉపన్యాసాలు సాగించారు.

ఇళ్ళ స్థలాల పంపకంలో ప్రభుత్వ జాప్యం క్షమించరానిదిగా వుంది. ఆరేడు సంవత్సరాల నుండి ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ యిళ్ళ స్థలాలకు పట్టాలు యివ్వనీయకుండా భూస్వాములు అనేక ఆటంకాలు కలుగజేస్తున్నారు.

లంచాలతో అధికారులను లోబరచుకొని ఫైళ్ళు కనుపించనీయకుండా చేస్తూ, అక్విజిషన్ ప్రతిపాదనలో విపరీత జాప్యం చేస్తున్నారు.

తలదాచుకొనుటకు జానెడు స్థలంలేక వేలాది కుటుంబాలు నానా బాధలు పడుతున్నాయి. హరిజనులు, గిరిజనులుకాక యితర కులాలకు చెందిన అనేకమంది పేదలు వున్నారు.

కనుక రెండు మాసాలకు మించకుండా అక్విజిషన్ ప్రతిపాదనలు పూర్తి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవాలి. బంజరు భూములు పేదలకు పంచాలని శాసనసభ ఏనాడో నిర్ణయించేసినా, ఆచరణలో అనేక చోట్ల బంజరు పేదలకు దక్కకుండా పేదలను కోర్టులపాలు చేస్తున్నారు.

భూస్వాములకు తోడ్పడుతున్న ప్రభుత్వ విధానాలను వదులుకొని పేదలకు యిళ్ళ స్థలాలు యిప్పించాల్సివుంది.

ఇట్లు,
గునుపాటి రామచంద్రయ్య
నెల్లూరు.

శ్రీశైలం ప్రాజెక్టు 4 వ తరగతి ఉద్యోగుల రిట్రెంచ్‌మెంట్ ఆపాలి

మహాశయా!

శ్రీశైలం ప్రాజెక్టులో ప్రస్తుతం 70మంది నాలుగవ తరగతి ఉద్యోగులను రిట్రెంచ్ చేయనున్నట్లు వదంతులు బయలుదేరాయి.

ఇక్కడ రిట్రెంచ్ కాబోయే ప్రతి 4 వ తరగతి ఉద్యోగి 5 నుండి 9 సంవత్సరాల సర్వీసుగలిగి ప్రొబేషనరీ అప్రూవ్ అయిన వారే. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వీరిని ఉద్యోగం నుండి తీసివేయరాదనే విషయాన్ని గుర్తించి యిక్కడ వీరికి ఉద్యోగాలు లేక పోయినచో మరొక చోటికి(బదిలీ)ఏర్పాట్లయినా చేసి జీవనోపాధి కలిగించాల్సిందిగా కోరుతున్నాను.

ఇట్లు,
టి. బాలకొండయ్య,
మాజీ అధ్యక్షులు
శ్రీశైలం ప్రాజెక్టు కాంపీ నాల్గవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్.

శ్రీ కంతం జోగిరాజు రాజీనామా

ఐ. యల్. టి. డి. వర్కర్సు ఫెడరేషన్ సభ్యత్వానికి

రాజమండ్రి, జూన్ 9

ఐ. యల్. టి. డి. వర్కర్స్ ఫెడరేషన్ (మార్క్సిస్టుల సంస్థ) కమిటీ సభ్యత్వానికి, సాధారణ సభ్యత్వానికి శ్రీ కంతం జోగిరాజు యీ నెల 3 వ తేదీన రాజీనామా చేశారు.

ఫెడరేషన్ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, ఆ సంస్థలో తన సభ్యత్వానికి రాజీనామా యిచ్చి, మాతృ సంస్థయైన ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి. డి. కంపెనీ వర్కర్స్ యూనియన్‌లో సభ్యుడుగా చేరాలని నిర్ణయించుకున్నారు.

శ్రీ జోగిరాజు ఐ.ఎల్.టి.డి. కంపెనీ రాజమండ్రి బ్రాంచి కాంటీన్ కమిటీలో కూడా సభ్యులు. (వి. వి.)

సభలు–సమావేశాలు

నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈనెల 16 వ తేదీ ఉదయం 8 గంటలకు సూర్యాపేటలో జరుగుతుందని జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ధర్మభిక్షం తెలియజేస్తున్నారు.

ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం

— వావిలాల గోపాలకృష్ణయ్య

శ్రీ ప్రకాశం పంతులు ముమ్మూర్తుల ఆంధ్ర స్వరూపులు. గర్భదారిద్ర్యంలో జన్మించారు. వేలు, లక్షలు గడించారు. మహోన్నత పదవులు అందుకున్నారు. గాంధీజీ ప్రబోధంతో స్వాతంత్ర్య సమరంలోకి దూకారు. గాంధీజీ బోధించిన ఐచ్ఛిక దారిద్ర్యాన్ని తెచ్చిపెట్టుకున్నారు. లక్షలార్జించేవారిష్టపడు పదవిని తృణప్రాయంగాత్యజించినారు.

స్వరాజ్య పత్రికతో దేశభక్తి, త్యాగం, సాహసం ముఖ్యంగా దక్షిణ భారతంలో వెదజల్లారు. దిగ్దంతులైన రచయితలను తయారుచేశారు. స్వరాజ్యపార్టీలో శాసన సభలకు వెళ్ళారు.

సైమన్ కమీషను మద్రాసు వస్తే బహిష్కరించి, ప్రతిఘటించి తుపాకి గురికి గుండె ఎదురొడ్డారు. మద్రాసు నగరాన్ని శ్రీమతి దుర్గాబాయి, తను ఉప్పు సత్యాగ్రహంలో ఉర్రూతలూపారు.

1936 లో ఎన్నికలలో ఆంధ్రలో శాసన సభ స్థానాల్ని కాంగ్రెసు కైవసం చేసుకున్నారు. రెవిన్యూ మంత్రిగా జమీందారీ రద్దు నివేదిక తయారు చేశారు. జమీందార్లకు రామరక్షగా వున్న జి. ఓ. లు కనబడలేదని అధికారులు దాచటానికి ఎత్తువేస్తే, అవి అన్ని రద్దు అయినట్లు జి. వో. యివ్వమనటంతో అన్నింటిని బయటకు లాగి, తమ పరిపాలనా దక్షతను చాటారు.

1946 లో మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. ఉత్పత్తిదారుల సహకార సంఘాలు ఏర్పరచారు. ప్రజల భాషలో పరిపాలన జరుగవలెనని ప్రతిపాదించి, జిల్లా స్థాయిలో పూర్తిగా గోదావరిలో తెలుగు, తంజావూరులో తమిళం, మలబారులో మళయాళం భాషలలో పరిపాలన జరగాలని ఆదేశించారు. గాంధీజీ సిద్ధాంతాల ననుసరించి మరకలను వ్యతిరేకించారు. రాష్ట్రం అంతటా మద్యనిషేధం అమలు జరిపారు. ఫిర్కా అభివృద్ధి పథకం తయారు చేసి పంచవర్ష ప్రణాళికలోని జాతీయ విస్తరణ సాభివృద్ధి కార్యక్రమాలకు, పంచాయతీరాజ్ వ్యవస్థకు ప్రాతిపదికవేశారు. చివరకు ఆయనను దింపివేశారు. అయినా జంకనిమేరునగ ధీరుడు ప్రకాశం పంతులు.

1952 మద్రాసు శాసనసభలో మైనారిటీని మెజారిటీగాచేసి ముఖ్యమంత్రి గా రాజాజీ ప్రభుత్వంఏర్పడినప్పుడు, గవర్నరు ప్రసంగాన్ని అడ్డగించి [illegible] లేవనిచేసిన ప్రసంగం శ్రీ ప్రకాశం రాజకీయ సాహసానికి మచ్చుతునక.

ఆంధ్రరాష్ట్ర అవతరణతర్వాత ఆంధ్రకేసరిఆంధ్రప్రభుత్వముఖ్యమంత్రి అయ్యారు. ఖైదీలందరినీ వదిలివేశారు. కృష్ణాబ్యారేజి, నందికొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, తుంగభద్ర ఎగువకాలువ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సాధించారు. ఆంధ్ర ముఖ్యమంత్రిగా పదిరూపాయలలోపు వున్న భూమిశిస్తును రద్దుచేస్తూ ప్రకటించారు. విశాలాంధ్ర నిర్మాణానికి అనాటి హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు కలసి పునాదులు వేశారు.

ప్రజలే తాను, తానే ప్రజలుగా ఆంధ్ర జీవితంలో ఆంధ్రప్రజల హృదయాలలో లీనమయిపోయారు. సాహసానికి, త్యాగానికి, కొనితెచ్చుకున్న దరిద్రానికి దేశభక్తికి మూర్తిభవించిన ఆంధ్రకేసరి గతించినా, ఆంధ్రభూమిలో [illegible] యుగాలలో [illegible] ఆరాధ్య, [illegible], [illegible], ఆంధ్రదేశం. నాటి [illegible] జరుపుకుంటున్నాం. [illegible]

కేరళ సమస్యల పరిష్కృతికి కేంద్రంపై ప్రజాందోళన

కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి పిలుపు

కొచ్చిన్, జూన్ 8

విదేశీ తోటల ప్రత్యేకించి కన్నన్ దేవన్ తోటల జాతీయకరణతోసహా కేరళ ఎదుర్కొంటున్న సమస్యలపట్ల కేంద్రం దృష్టిని ఆకర్షించడానికి, కేంద్రానికి వ్యతిరేకంగా విశ్రమించకుండా ప్రజాందోళనను సాగించాల్సిన ఆవశ్యకత ఉన్నదని కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి నొక్కి చెప్పింది.

మూడు రోజులపాటు జరిగిన సమితి సమావేశం గత రాత్రితో ముగిసింది.

రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిన బిల్లును ఆమోదించడంలో కేంద్రం చేస్తున్న జాప్యానికి సమితి నిరసన తెలియజేసింది. కేరళ నుంచి బ్రిటిష్ పెట్టుబడిని తీసివేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కమ్యూనిస్టు సమితి కోరింది.

కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా జీడిపప్పు ఫ్యాక్టరీలను కేంద్ర రంగంలో జీడిపప్పు కార్పొరేషన్ నడుపుతున్నదని సమితి విమర్శించింది.

ముడి జీడిపప్పును పంపిణీ చేసే విషయంలో కేరళ ప్రభుత్వం చేసిన సూచనను జీడిపప్పు కార్పొరేషన్ ఇంకా అమలు జరపలేదని సమితి తెలియజేసింది.

ఈ ఏడాదిలోనే మరొక 25 జీడిపప్పు ఫ్యాక్టరీలను స్వాధీనం చేసుకోడానికి అవసరమైన డబ్బును మంజూరు చేయవలసిందిగా కేంద్రాన్ని కోరింది.

కొబ్బరి పీచు పరిశ్రమను పునరుజ్జీవింప జేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సూచించిన పథకాన్ని అమలుజరిపి తద్వారా లక్షలాదిగా ఉన్న కొబ్బరి పీచు కార్మికులలో దారిద్ర్యాన్ని తొలగించడానికి తోడ్పడాలని కేంద్రాన్ని సమితి కోరింది.

పేరుకొని పోయిన నిల్వలను వదిలించడానికి రాష్ట్రం నుంచి చేనేత వస్త్రాలను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని సమితి కోరింది. చేనేత పరిశ్రమను పునర్వ్యవస్థీకరించాలని, నూలు ధరను అదుపు చేయాలని కోరింది.

పై డిమాండ్ల సాధనకు యువజన సంఘాలు, రాజకీయ పార్టీలు, ఇతర సంస్థల సహకారంతో ఆందోళనను సాగించాలని సమితి నిర్ణయించింది.

మార్క్సిస్టు పార్టీకి విజ్ఞప్తి

'భూ ఆక్రమణ ఆందోళన' కు స్వస్తి చెప్పి, కేరళ భూసంస్కరణల చట్టాన్ని అమలు జరపడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా మార్క్సిస్టు పార్టీకి కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి చేసింది.

ఈ ఆందోళన రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నదని, భూసంస్కరణల అమలును అడ్డుకొన్నదని సమితి తెలిపింది.

భూ సంస్కరణల అమలుకు పోరాడుతున్న రాజకీయ పార్టీలను చీల్చాలని మార్క్సిస్టుపార్టీ ప్రయత్నిస్తున్నదని సమితి విమర్శించింది.

పోలీసు చర్యలు

వార్తాపత్రిక సంపాదకునిపై మాత్రమే కాదు-ఎవరిపైనఅయినా పోలీసులు నీచమైన పద్ధతులు వినియోగించడాన్ని కేరళ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యస్. ఇ. బలరాం నేడిక్కడ ఖండించారు.

ఫొటో స్టాట్ వ్యవహారం అనంతరం నవాబ్ పక్ష పత్రిక సంపాదకులు శ్రీ టి. ఎ. రాజేంద్రను అరెస్టుచేసి నీచ ప్రవర్తన సాగించారన్న ఆరోపణలపై శ్రీ బలరాం వ్యాఖ్యానిస్తూ పై విధంగా అన్నారు. సంపాదకుడి పట్ల పోలీసుల ప్రవర్తన సక్రమంగానే ఉంటుందని హోంమంత్రి కరుణాకరన్ తనకు హామీ యిచ్చారని శ్రీబలరాం తెలిపారు.

ఫొటోస్టాట్‌ను ప్రచురించేహక్కు వార్తాపత్రికకు ఉన్నదని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ బలరాం చెప్పారు.

ఆ విషయంపై నిష్పాక్షిక దర్యాప్తును కోరుతున్న కేరళ వర్కింగ్ జర్నలిస్టులను బలపరుస్తారా? అని ప్రశ్నించగా పూర్తి తోడ్పాటు నిస్తామని ఆయన అన్నారు.

మైనారిటీలలో భయోత్పాతం కలిగించే యత్నాలు

మైనారిటీల రాజ్యాంగబద్ధ హక్కులు [illegible] గింపబడరాదని, విద్యాసంస్థలను జాతీయం చేస్తారని మైనారిటీలలో భయోత్పాతం కలిగించడానికి కొన్ని రాజకీయపార్టీలు చేస్తున్న యత్నాలను "రాజకీయ [illegible]"గా శ్రీ యస్. ఇ. బలరాం అభివర్ణించారు.

రాజ్యాంగంలో మైనారిటీలకున్న రక్షణలను కాపాడడానికి కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

విద్యాసంస్థల జాతీయకరణ [illegible] ఆమోదించిన రాజకీయ కార్యక్రమంలో ఆ సమస్యలేదని ఆయన అన్నారు.

మైనారిటీ [illegible] ఉన్నదని [illegible].

స్వార్థపర రాజకీయ [illegible] పడవద్దని మైనారిటీలను కేరళ [illegible] విన్నవించుకొంది.

ప్రణాళికా వ్యత్యాసం

పట్ల హక్కుం

జాతీయాభివృద్ధి మండలి ఆమోదించిన ఐదవ పంచవర్ష ప్రణాళికా దృక్పథంపట్ల కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి తన అసంతృప్తి వ్యక్తం చేసింది. [illegible] చేయడానికి, గుత్త పెట్టుబడిదారులను అదుపు చేయడానికి కాలపరిమితి కార్యక్రమాన్ని జాతీయాభివృద్ధి మండలి నిర్ణయించనందుకు సమితి విచారాన్ని వ్యక్తం చేసింది.

సమగ్ర భూసంస్కరణలు తీసుకరావాలని, గుత్తపెట్టుబడులు, జౌళి, పంచదార, ఖాద్యతైలాలు, విదేశీ నూనె కంపెనీలు, విదేశీ బ్యాంకులను జాతీయంచేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేసింది

ఆహార ధాన్యాలతోసహా వినిమయ సరకుల యావత్తు టోకు వాణిజ్యాన్ని జాతీయం చేయాలని కూడా కోరింది.

ప్రణాళికా పత్రంలో అలాంటి మార్పులను డిమాండ్ చేస్తూ ఆందోళన చేయవలసిందిగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేసింది.

జాతీయ విధానాలలో మౌలిక మార్పులకు తమ పార్టీ నిలబడిందని ఆయన అన్నారు.

ఎడారిమాదిగపల్లెలో అగ్నిప్రమాదం

80 ఇళ్లు దగ్ధం

పరుచూరు, జూన్ 8

ఒంగోలుజిల్లా పరుచూరు సమితి ఏరియాలో గర్నెపూడి గ్రామశివారు యెడారి మాదిగపల్లెలో యీ నెల 7 వ తేదీన సంభవించిన అగ్ని ప్రమాదం వలన సుమారు 80 యిళ్లు తగలబడినవి. ఈ విషయం తెలిసిన వెంటనే పరుచూరు పంచాయతీ సమితి బి. డి. ఓ శ్రీ యం. రామచంద్రరావు తమ ఆఫీసువద్దనున్న నీళ్ళ టాంకరును అచటకుపంపి మంటలనుఅదుపులోకి తెచ్చినారు. సుమారు 300 మంది నిరాశ్రయులయినారుమొత్తంరు.40,000/-లు ఆస్తి నష్టం సంభవించింది. ఇండ్లు కోల్పోయిన వారు అంతా హరిజన కుటుంబములకు చెందినవారు.

ఈ విషయము తెలిసిన వెంటనే చీరాల తాలూకా తహశీలుదారు ప్రమాదం జరిగిన స్థలం సందర్శించి పేద హరిజనులను పరామర్శ చేసి, త్వరలో ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం చేస్తామని చెప్పినారు. నిన్నటి నుండి గ్రామ సర్పంచ్ శ్రీ పి. రామానుజయ్య మరి కొందరు గ్రామ పెద్దల సహకారంతో నిరాశ్రయులైన హరిజనులకు భోజన ఏర్పాటు చేస్తున్నారు.

మాజీరాజులకు తాత్కాలిక అలవెన్సులు: శ్రీ భూపేష్ విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 9

మాజీ రాజులకు తాత్కాలిక అలవెన్సులు చెల్లించే పథకాన్ని అమలుపరచే ముందు ప్రభుత్వం పార్లమెంటు అనుమతి పొందాలని, రాజ్యసభలోని కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా నిన్న డిమాండ్ చేశారు.

శ్రీ భూపేష్‌గుప్తా నిన్న ఒక ప్రకటనలో యీ డిమాండ్ చేశారు.

"పార్లమెంటు నిరవధికంగా వాయిదా పడిన తరువాత వెంటనే యీ సమస్యపై నిర్ణయం తీసుకొన్న ప్రభుత్వ చర్యలను ఆయన ఖండించారు.

మాజీ రాజులకు తాత్కాలిక అలవెన్సు చెల్లించడానికి కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకం అని భూపేష్‌గుప్తా స్పష్టంచేశారు.

ఈ అలవెన్సులను పార్లమెంటులో వ్యతిరేకించే హక్కు కమ్యూనిస్టుపార్టీకి వుందని కూడా స్పష్టంచేశారు.

ప్రభుత్వం మాజీ రాజులపట్ల యిలాంటి ఔదార్యం ప్రకటించనవసరం లేదు. పైగా వారి భవనాలను, పట్టణ ప్రాంత ఆస్తులను స్వాధీనం చేసుకోవడం అవసరం." అని ఆయన ప్రకటించారు.

మాజీ రాజాలకు నష్టపరిహారం

మంత్రివర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 7

రాజ్యాంగ సవరణ ద్వారా రాజభరణాలు రద్దు చేయబడిన ఒకప్పటి మాజీ రాజాలకు ఇచ్చే నష్టపరిహారం విషయమై కేంద్ర మంత్రివర్గం నేడొక నిర్ణయం చేసి [illegible] అతి హెచ్చు [illegible] నష్టపరిహారం, [illegible] ఇచ్చే ప్రాతిపదికపై ఈ నష్టపరిహార [illegible] ఉంటుందని తెలుస్తున్నది. అతి హెచ్చు నష్టపరిహారం ఖరనానికి పది లక్షలు మించి ఉండదని తెలియవచ్చింది.

విజయవాడ సమీపంలోని పటమటలో జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయిన గేదె

గుంటూరులో మున్సిపల్ నీటి గొట్టాల కొరత

గుంటూరు, జూన్ 7

అగ్నిప్రమాదాలు ఏర్పడినప్పుడు ఫైర్ ఇంజన్లకు నీటి సరఫరాకై ఉపయోగించే మున్సిపల్ నీటిగొట్టాలు పట్టణంలో కొరతగా వున్నాయి. పట్టణంలో దిగువ ప్రాంతంలో 17, ఎగువప్రాంతంలో14 గొట్టాలువున్నాయి. గతంలో ఎప్పుడో ఏర్పాటు చేసిన ఈ గొట్టాలలో ప్రస్తుతం కొరిటిపాడులో వున్న ఒక గొట్టం మాత్రమే ఉపయోగకరంగా వున్నది. మిగిలిన వాటిలో సమయానికి నీరు రాకపోవటం, తదితర సాంకేతిక కారణాంవల్ల సరిగా పనిచేయటంలేదు.

పట్టణంలో జనాభా విపరీతంగా పెరిగిపోయినందువల్ల కనీసం మరో 100 నీటి గొట్టాలను మున్సిపాలిటి ఏర్పాటు చేయవలసి వుంటుంది.

అలాగే ఫైర్‌ఇంజన్ల కొరత కూడా వున్నది.

బ్రహ్మానందరెడ్డిస్టేడియంలోఫైర్‌స్టేషన్‌కు అన్ని ఏర్పాట్లు చేసి చివరకు ఆ పథకాన్నే వదిలివేశారు,

ఇటీవల గుంటూరులో జరిగిన వివిధఅగ్ని ప్రమాదాలలో మొత్తంరు. 56 లక్షల 4వేల ఆస్తినష్టం సంభవించింది. ఈ ప్రమాదాలు శివరాంనగర్, లక్ష్మినారాయణపురం, భారతపేట. కొరిటిపాడు, మిర్చియార్డు, కాకుమాని వారితోట. రాం రెడ్డితోటలలో జరిగాయి.

ఫైర్‌సర్వీసుల డైరెక్టర్ విజయవాడ పయనం

హైదరాబాద్, జూన్ 8

విజయవాడలో నేడు నాల్గవరోజు అగ్ని ప్రమాదాలు సంభవించినట్లు ఇక్కడికి వార్త అందటంతో రాష్ట్ర ఫైర్ సర్వీసుల డైరెక్టర్ శ్రీ యం. ఇ. రెడ్డి నేటి సాయంత్రం యిక్కడనుండి విజయవాడకు బయలుదేరి వెళ్ళారు.

యం.పి. జనసంఘం నాయకత్వంపై వ్యతిరేకత

లక్నో, జూన్ 6

జనసంఘం నాయకత్వానికి వ్యతిరేకంగా శ్రీ యం. యల్. సోంధీ లేవదీసిన తిరుగుబాటు ప్రభావం ఉత్తర ప్రదేశ్ శాఖపై కూడా పడింది.

రాష్ట్ర స్థాయిలో ఈ తిరుగుబాటు యింకా నిర్దిష్ట రూపం దాల్చవలసి ఉన్నప్పటికీ,వివిధ జిల్లా శాఖలలో నాయకత్వంపై వ్యతిరేకత వేగిరంగా పెరుగుతున్నది.

[illegible] జిల్లా జనసంఘం మాజీ అధ్యక్షులు శ్రీ గోవర్ధనం నిగం, ఆల్డర్‌మెన్ శ్రీ బి. ఆర్. శుక్లా నాయకత్వాన తిరుగుబాటుదార్ల కార్యకలాపాలు ఉధృతంగా నున్నాయి. ఈమాసంలో జనసంఘం అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయ్ కాన్పూరు రానున్న సందర్భంగా నల్ల జెండాప్రదర్శన జరపడానికి తిరుగుబాటుదార్లు నిర్ణయించారు.

ఆర్. యస్. యస్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా రాష్ట్ర జనసంఘం ప్రముఖనాయకులు మాజీశాసనసభ్యులు [illegible] డి. కపూర్ [illegible].

ఈ తిరుగుబాటు, జనసంఘం శాసనసభా పార్టీకి కూడా ప్రాకింది. శ్రీ [illegible] స్వామి నాయకత్వాన [illegible] పరిమితి ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఉద్యమం సాగించడానికి జనసంఘం సెనారిటీ శాసనసభ్యులు [illegible] ఏర్పాటు చేయగా, [illegible] మిత అనుకూల సమితిలో శ్రీ [illegible] చేరారు.

చమళ్ళమూడి

(1 వ పేజీ తరువాయి)

యంత్రాలను అధికారులు పంపలేనందున ఇంతటి భయంకర ప్రమాదం సంభవించింది.

చమళ్ళమూడి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పీపాలతో నీళ్ళు బళ్ళపై తెచ్చి రాత్రి 10 గంటలవరకు కృషిచేయగా మంటలను అదుపు చేయగలిగారు.

రాత్రి 11 గంటల ప్రాంతాన ఒక అగ్నిమాపక యంత్రం గుంటూరునుంచి చమళ్ళమూడి వెళ్ళింది. జిల్లా కమ్యూనిస్టునాయకులు శ్రీ మల్లయ్యలింగం ఎంతో తీవ్రంగా ప్రయత్నించి రాత్రి 12 గంటలకు మున్సిపల్ నీళ్ళ టాంకును చమళ్ళమూడికి పంపగలిగారు.

సహాయ కార్యక్రమాలు

8 వ తేదీ ఉదయం పయనీర్ ఆటో మొబైల్సు మేనేజింగ్ పార్టనర్ శ్రీ చుక్కపల్లి శంకరరావు తదితరులు ఇచ్చిన విరాళంతో పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ గోగినేని సూర్యనారాయణ, యువజన సంఘ కార్యదర్శి వేములకొండ చంద్రం భోజన సామాగ్రి,వంటచేసేడి వారిని లారీలో చమళ్ళమూడికి తీసుకెళ్ళారు.

చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు బళ్ళపై పీపాలతో మంచినీళ్ళు భోజనం తీసుకొచ్చి గ్రామస్థులను ఆదుకుంటున్నారు.

వీరితోపాటు గ్రామంలోని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు శ్రీయుతులు డి. రామమూర్తి, కమాండర్ నారాయణ, కె. బైరాగి, ఎ. రామారావు గ్రామసర్పంచి అయినంపూడి రామకృష్ణలు, శ్రీ కె. తిరపతయ్య, చింతపల్లిపాడు మాజీ సర్పంచ్ శ్రీ మన్నవ తిరపతయ్య పార్టీ కార్యకర్తలు గ్రామస్థులతోపాటు వుండి సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఈ దారుణ విషాదకర సంఘటన తెలియగానే జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు శ్రీమతి కనపర్తి సరస్వతి, జిల్లా విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. నాగేశ్వరరావు, పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. కోటేశ్వరరావు, పట్టణ హోటలు కార్మిక సంఘ నాయకులు శ్రీ కె. చెన్నయ్య చమళ్ళమూడి వెళ్ళి నిర్వాసితులను పరామర్శించారు.

గుంటూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విశ్వంకరరావు వెంకటరత్నం గ్రామానికి వెళ్ళి తమ సానుభూతి తెలియచేశారు.

చుట్టుప్రక్కల గ్రామాలనుంచి,గుంటూరు నుంచి, వేలాదిమంది ప్రజలు చమళ్ళమూడివెళ్ళి ఈ దారుణ దృశ్యాలను చూచి, గ్రామస్థులను పలకరించలేక నిర్విణ్ణులవు తున్నారు.

గ్రామంలో ఎక్కడ చూచినా కాలి బూడిదైన కప్పులు, చచ్చిపోయిన పశువులు, కాలిపోయిన చెట్లు, సర్వమూకోల్పోయి దైన్యం వదలి దైన్యంగా వున్న గ్రామ ప్రజలతో చమళ్ళమూడి హృదయవిదారకంగా కనపిస్తున్నది.

మంత్రి పర్యటన

రాత్రి ఏడుగంటలకు మంత్రి శ్రీ మండలి కృష్ణారావు గ్రామానికి వచ్చి అగ్నిబాధితులను పరామర్శించారు. ఇళ్ళు కోల్పోయిన వారికి యింటికి రు. 100 యివ్వాలని పి. ఆర్. ఓ కు చెప్పారు.

హరిజనులకు ఎల్. ఐ. సి. స్కీముక్రింద యింటికి రు. 1800 అప్పుపై ఇళ్ళు నిర్మించి యిస్తామని యిళ్ళ స్థలాలు లేనివారికి ప్లాట్లు తీసుకొని నిర్మించి యిస్తామని మంత్రి వాగ్దానం చేశారు.

ఎల్. ఐ. సి. అప్పు పొందటానికి రు 11 వాటా ధనంగా 50 మందికి [illegible] రు550 శ్రీ [illegible] విరాళంగా ఇచ్చారు. [illegible] ఎం. ఎల్. ఎ. శ్రీగద్దె వెంకటరత్నం రు 330 వాగ్దానం చేశారు.

[illegible] ద్వారా గ్రామానికి నీరు సప్లయి చేయాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, గ్రామ సర్పంచ్ శ్రీ అయినంపూడి రామకృష్ణయ్య చేసిన సూచనను మంత్రి అంగీకరించారు. నీరు సప్లయి చేస్తామనిఆర్.డి.ఓ. అన్నారు.

అగ్ని బాధితులకు భోజనం ఏర్పాట్లు

శ్రీ కోనంకి శేషయ్యచే

విజయవాడ, జూన్ 8

[illegible] అగ్నిబాధితులకు, [illegible] శ్రీ కోనంకి శేషయ్య [illegible].

భోజన ఏర్పాట్లు [illegible] కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నిర్వహించారు.

అగ్నిప్రమాదాలు

(1 వ పేజీ తరువాయి)

సహా మొత్తం 200 ఇళ్ళు దగ్ధమయ్యాయి.

మంటలలో చిక్కుకొని 4 సంవత్సరాల బాలిక మరణించింది. పెద్ద సంఖ్యలో పశువులు మంటలలో చిక్కుకొని మరణించాయి. ప్రజలు కట్టుబట్టలతో మాత్రమే బయట పడ్డారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి

నూజివీడు తాలూకా ఆకిరిపల్లి ,మల్లవల్లి గ్రామాలలో సంభవించిన అగ్ని ప్రమాదాలలో నిరాశ్రయులైన వారికి తక్షణ సహాయాన్ని అందజేయవలసిందిగా ప్రభుత్వానికి తాలూకా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి చేసింది.

జొన్నాడలో

ఆలమూరు, జూన్ 8

తూర్పు గోదావరిజిల్లా ఆలమూరు తాలూకా జొన్నాడ గ్రామంలో 6-7 తేదీలలో రెండుసార్లు పెద్ద అగ్నిప్రమాదాలు సంభవించాయి.

6 వ తేదీన ప్రమాదంలో గ్రామంలో పెంకుటిళ్ళతోసహా 300 ఇండ్లు తగులబడిపోయాయి. చాకలిపేట, హరిజనపేట, అరుంధతిపేట, శెట్టిబలిజపేట పూర్తిగా ధ్వంసమయిపోయాయి. ధాన్యం, బియ్యం,పొగాకు, డబ్బు మొత్తం 3 లక్షల రూపాయల విలువైన ఆస్తి నష్టమయింది.

7 వ తేదీన లయిల్ దుకాణంలో జరిగిన దారుణమైన అగ్నిప్రమాదం కారణంగా ఒక బాలుడు ప్రాణాపాయస్థితిలో ఉన్నాడు.

మోటారు సైకిలు, పెద్ద రూపాయల బ్యాగ్, 6 సైకిళ్ళు, ఒక రిక్షా అగ్నికి ఆహుతి అయ్యాయి. నేరే ఒకరికి తీవ్రమైన గాయాలు ఏర్పడ్డాయి. మంటలు వాటికిఅవే ఆరిపోయేదాకా తగులబడ్డాయి.

తెనాలి, తెలప్రోలులలో 225 యిళ్లు దగ్ధం

తెనాలి, జూన్ 9

గుంటూరుజిల్లా తెనాలిపాండురంగపేటలో నిన్నమధ్యాహ్నం రెండు దాదాలతోసహా 125 యిళ్ళు అగ్నిప్రమాదానికి గురయ్యాయి. అకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించడంతో యిళ్ళలోని వారెవరూ సామాన్లు ఏమీ తెచ్చుకోకుండా కట్టు బట్టలతో బయట పడ్డారు.

సుమారు 200 కుటుంబాలు తమసర్వస్వం కోల్పోయారు. సుమారు ఏడెనిమిది వందల మంది నిర్వాసితులై పోయారు. పేటలోని పెద్దలు బాధితులకు భోజనం ఏర్పాట్లు చేశారు. నేడు ఇస్లాంపేటలో కూడా ఒక యిల్లు కాలి పోయింది.

తెలప్రోలులో

తెనాలి సమీపంలోని తెలప్రోలులో ఈ నెల 7 వ తేదీన 100 యిళ్ళు బుగ్గి అయిపోయాయి. సుమారు 250 కుటుంబాలకు నిలువ నీడ లేకుండా పోయింది.

నెలవాడలో

252 ఇళ్ళు దగ్ధం

విశాఖపట్నం, జూన్ 9

విశాఖజిల్లా నెల్లిమర్ల పంచాయతీ సమితి లోని నెలవాడ గ్రామంలో ఈ నెల 7 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంలో 250 పూరిళ్ళు, 2 పెంకుటిళ్ళు దగ్ధమై పోయాయి. ఆస్తినష్టం లక్ష రూపాయలు వుంటుందని అంచనావేయబడింది. దాదాపు 300 కుటుంబాలు వారు నిరాశ్రయులయ్యారు.

అగ్ని బాధితుల సహాయార్థం సమితి అధ్యక్షులు శ్రీ డి. యస్. వి. వి. రామరాజు 2 బస్తాల బియ్యం సరఫరా చేశారు.

ఈ సంవత్సరం తీవ్రమైన వడగాల్పులు, ఎండలు, నీటిఎద్దడితో ఈ ప్రాంత ప్రజలు బాధపడుతున్నారు.

అగ్ని బాధితులకు భోజనాల ఏర్పాటు

కొత్త మాధవరావు ప్రభృతులచే

విజయవాడ, జూన్ 9

ఈనెల 6 వ తేదీ విజయవాడ పట్టణం లోని సిరిపురం, దానవపేట, ఉప్పేట, [illegible] సంట, [illegible]నగర్‌లలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన ప్రజలకు శ్రీ కొత్త మాధవరావు, ఆయన మిత్రులు కలిసి [illegible] 6 వ తేదీ రాత్రి, 7 వ తేదీ మధ్యాహ్నం 1,000 మందికిపైగా ప్రజలకు భోజనాలు ఏర్పాటుచేశారు.

అదిలాబాద్ జిల్లాలో కరువు పరిస్థితులు

శ్రీ నర్సయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 7

అదిలాబాద్ జిల్లాలోని లక్సెట్టిపేట, సిర్పూరు, ఆసిఫాబాద్, ఉట్నూరు తాలూకాలలో తీవ్ర కరువు పరిస్థితు లేర్పడినదృష్ట్యా అప్పుల వసూళ్ళు నిలుపుదల చేయాలని, శిస్తు రెమిషన్ ప్రకటించాలని జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ పి. నర్సయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

గత సంవత్సరం గిరిజన కార్పొరేషన్ ద్వారా గిరిజనులకు రు. 150 ప్రభుత్వ అప్పులివ్వటం జరిగింది. ఈ సంవత్సరమేర్పడిన తీవ్ర కరువు పరిస్థితిదృష్ట్యా అప్పుల వసూళ్ళను సత్వరమే నిలుపుదల చేయాలని కోరారు. గిరిజన కార్పొరేషన్ మేనేజరు అప్పులను నిర్బంధంగా వసూలు చేయటంపట్ల శ్రీ నర్సయ్య తీవ్ర నిరసనను తెలిపారు.

బకాయిలు చెల్లించనిచో వారి పశువులను జప్తు చేస్తామని మేనేజరు బెదరిస్తున్నారు. మేనేజరు బెదరింపులకు గిరిజనులు భయపడి పశువులను అమ్మిలేదా, ప్రైవేట్ వడ్డీ వ్యాపారులకు తాకట్టు పెట్టి బకాయిలను చెల్లించటం జరుగుతూంది. ఈ విషయంలో సత్వరమే జోక్యం చేసుకొని బకాయిల వసూళ్ళను నిలుపు చేయాలని ఆయన కోరారు.

తీవ్ర కరువు పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే కరువు పనులు మొదలుపెట్టి గిరిజనులను కాపాడాలని ఆయన కోరారు.

గ్రోమికో ఫ్రాన్స్ పర్యటన

మాస్కో, జూన్ 8

ఫ్రాన్సు ప్రభుత్వ ఆహ్వానంపై జూన్ 12 నుండి 15 వరకు సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో ఫ్రాన్సులో అధికార పర్యటన జరుపుతారని టాస్ నిన్న తెలిపింది.

గోపాలగౌడ మృతి

బెంగుళూరు, జూన్ 9

గత ఆరు నెలలుగా అస్వస్థులుగా వున్న సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎస్. గోపాలగౌడ నేడుదయం యిక్కడ మరణించారు.

స్థానిక విక్టోరియా ఆస్పత్రిలో నేడుదయం 9 గంటలకు ఆయన మరణించారు.

గత కొంత కాలంగా ఆయన రక్తపు పోటుతో బాధపడుతున్నారు. ఆరు నెలల క్రితం ఆయన ఆస్పత్రిలో చేరారు. ఆయన వయస్సు 49 సంవత్సరాలు.

శ్రీ గౌడ వైద్య ఖర్చులను భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

మురికివాడలలో అంతస్తుల భవనాలు

ఇద్దరి యం. పి. ల సూచన

విజయవాడ, జూన్ 8

విజయవాడ పట్టణంలో అగ్ని ప్రమాదాల దృష్ట్యా మద్రాసులో మాదిరిగానే యిక్కడ కూడా మురికివాడలలో అంతస్తుల భవనాలను నిర్మించే విషయాన్ని ఆలోచించాలని ప్రభుత్వాన్ని పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు కె. యల్. యన్. ప్రసాద్, యం. అంకినీడులు నేడిక్కడ ఒక ప్రకటనలో కోరారు.

మురికివాడలలో నివసించేవారికి గృహాలు కట్టించేందుకు ఆర్థిక సహాయానికై కేంద్రాన్ని కోరవలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి వారు సూచించారు.

కేరళ మార్క్సిస్టు కోసం ఆంధ్రపోలీసుల గాలింపు

హైదరాబాదు, జూన్ 8

కేరళ మార్క్సిస్టు పార్టీ కార్యకర్త శ్రీ పి. వి. రామచంద్రన్ అనంతపురంజిల్లాలోని గుత్తి, తాడిపత్రి రైల్వేలైను, (మద్రాసు-బొంబాయి లైను) ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ పోలీసులుగాలిస్తున్నారు. పూనా నుండి, పాలఘాట్‌కు తీసుకుపోతుండగా పోలీసు కస్టడిలోనుండి గత ఆదివారం నాడు తప్పించుకొని పారిపోయినట్టు తెలుస్తున్నది.

ఈ రామచంద్రన్ ఒకహత్యకేసులోను, దొంగతనం కేసులోను ఉన్నట్టు పోలీసులు తెలియజేస్తున్నారు. అప్పర్‌బెర్త్‌పైన పెట్టుకొన్న ప్లాస్టిక్ బ్యాగ్‌లో రు. 2,450లు, తాను ఒక నేపాలీపిల్లతో తీయించుకొన్న ఫోటో, రెండు బ్యాంకు అకౌంట్ బుక్స్, తదితర పేపర్లను తీసుకొని శ్రీ రామచంద్రన్ భజరంగభలి అని పారిపోయినట్లు పోలీసులు చెప్పుతున్నారు.

నోటీసు

1. గ్యారిసన్ ఇంజనీర్, జలహల్లి. బెంగుళూరు-14 వారి ఆఫీసులో స్వీపరుగా పనిచేస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా, పెనుకొండ తాలూకా, [illegible] గ్రామానికి చెందిన శ్రీ [illegible] M E S 143072 జలహల్లిలో ఏప్రిల్ 2-6-1971 నుండి రావటంలేదు. అతని రికార్డు ప్రకారం తాత్కాలిక అడ్రస్‌లోగాని, శాశ్వత అడ్రస్‌లోగాని పోలీసులకు ఆచూకీ దొరకలేదు.

2. రికార్డుల ప్రకారం అతని శాశ్వత చిరునామాకు పంపిన ఉత్తరములు పోస్టలు అధికారులచే తిరిగి పంపబడినవి.

ఈ నోటీసు ప్రచురించిన తేదీనుండి ఒకనెల రోజులలో గ్యారిసన్ ఇంజనీర్, జలహల్లి వారికి రిపోర్టు రానిచో అతను డ్యూటీనుంచి మానివేసిన తేదీనుండి ఉద్యోగము నుండి తీసివేసినట్లుగా పరిగణించబడును.

గ్యారిసన్ ఇంజనీర్
జలహల్లి

Davp-683 (243)/72

EDUCATIONAL

Andhra University
NOTIFICATION

The University Colleges at Waltair and the University Post-graduate Centre at Guntur will reopen on Ist July, 1972. Applications in the prescribed forms for admission to **Arts, Science, Commerce and Law** courses should be sent to the Principales concerned on or befors 20th June, 1972. For each course a separate application form should be used with separate registraion fee. The forms can be had by candidates from the Principals of the affiliated colleges where they have previously studied or from the offices of the Principals of the respective University colleges. Requisitions for forms by post should be sent separately for each course and should each be accompanied by a self addressed envelope (10"x4") with stamps worth Re. 0-40 paise including Bungala Desh Stamp affixed there on.

COURSES OF STUDY:

I. University Colleges of Arts. Commerce and Law, Waltair.

1. M. A. History, Ancient It ndian History, Archaeology Mathematics, Philosophy, English Language and Literature, Hindi Language and Literature, sanskrit Language and Literature, Telugu Language and Literature, Anthropology, Applied Economics, Economics, Politics, Public Administration, Psychology, Social Work and Sociology.
2. Bachelor of Library Science (B. L. Sc.)
3. M. Com., and M. B. A.,
4. B- L., B. G. L., and M. L.,
5. Diplomas in (i) Co-oporation and Rural Studies, (ii) Play Writing, (iii) Play Direction, (iv) Acting, (v) Hindi, (vi) Sanskrit, (vii) Russian and (viii) French.

The B. G. L, ; degree course and all the diploma courses except that in Co-operation and Rural Studies are part-time evening courses.

II. University Colleges of Science and Technology, Waltair.

1. M. Sc.
   Applied Mathematics, Physics, Chemistry, Botany, Zoology, Geology, Nuclear Phisics, Bio-chemistry, Geography and Statistics.
2. M. Sc. (Tech):
   Applied Physics, Geo-physics, Meteorology and Oceanography, Applied Geology and Electronics.
3. Diploma course in Apllied Statistics:
   (Part-time Evening course).

III. Andhra University Post-graduate Centre, Guntur:

1. M. A.
   Mathematics, History, Ancient Indian History and Archaeology, Economics, English Language and Literature, Telugu Language and Literature.
2. M Sc.:
   Physics, Chemistry, Botany and Zoology.
3. M. Com.

RESERCH FACILITIES:

Research facilities leading to Ph. D. Degree are available in all the three colleges the last date for recipt of applications for admininssion into Ph. D., Course is 15th July, 1972 and forms of applications will be supplied on requisition.

There is only limited accommodation in the Univercity Hostels.

Principal,
A. U. Colleges of Arts, Commerce and Law,
Waltair.

Principal,
A. U. Colleges of Science and Technology,
Waltair.

Principal,
Andhra University Post-graduate Centre,
Guntur.

Note : A separate Notification will be issued calling for applications for admininssion to Engeneering, Technology and Pharmacy courses.

వియత్నాంకోస్తాప్రాంతంలో దాడులు తీవ్రతరం

సైగాన్, జూన్ 8

దక్షిణ వియత్నాం కోస్తా ప్రాంతంలోని రాష్ట్రంలో విముక్తియోధుల దాడులు తీవ్రతరమయ్యాయి.

బిన్‌దిన్ రాష్ట్రంలోని పాంగ్‌థాన్ గ్రామం నుండి కీలుబొమ్మ సైన్యాలనుపాలద్రోలటమే కాక పూమే- అన్‌నాన్‌ల మధ్య ప్రధానరహదారిని విముక్తి యోధులు విచ్ఛిన్నంచేశారు.

బిన్‌దిన్ రాష్ట్రంలోని ఉత్తర ప్రాంతమంతా యిప్పటికే విముక్తి యోధుల అధీనంలో వున్నది.

బిన్‌దిన్ రాష్ట్రాన్ని ఆనుకొని వున్న మరోరాష్ట్రం పూయెన్‌లో ట్రాంగ్‌ప్రే స్థావరంపై విముక్తియోధులు నిన్నదాడి చేశారు. ఈ స్థావరం పరిస్థితి వివరాలు. ఇంకా అందలేదు అయితే కీలుబొమ్మ సైన్యాలు ఈ స్థావరంనుండి ఖాళీచేసినట్లు కొన్ని వార్తలు తెలుపుతున్నాయి.

సైగాన్ చేరువలో

సైగాన్‌కు పశ్చిమంగా 45 కిలో మీటర్ల దూరంలోవున్నట్రాంగ్‌దాంగ్‌వద్ద కీలుబొమ్మ ప్రభుత్వసైన్యాలపై విముక్తియోధులు దాడి చేశారు.

సైగాన్‌కు ఉత్తరంగావున్న అన్‌లాక్ పట్టణానికి వాయువ్యంగావున్న హైవేవన్ మార్గాన్ని విముక్తియోధులు బంద్‌చేశారు.

సెంట్రల్ హైలాంప్స్‌లో రాజధాని కొంటూమ్, యింకా ఉత్తరంగా వున్న హ్యూనగరాలపై విముక్తి వీరులు తిరిగి దాడిచేస్తారనే ఉద్దేశంతో కీలుబొమ్మ సైన్యాలు సమీకృతమవుతున్నాయని సైనిక ప్రతినిధి చెప్పారు. అయితే కొంటుమ్ చుట్టుప్రక్కల పోరాటం జరుగుతున్నది నగరానికి ఉత్తరంగావున్న విముక్తియోధుల స్థావరాలపై అమెరికా బి-52 విమానాలు పెద్దయెత్తున బాంబుదాడులు జరిపాయి.

అచ్యుతమీనన్ ఇంటిలో దొంగతనం

తిరువనంతపురం, జూన్ 6

కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ ఇంటిలో ఈరోజు తెల్లవారుజామున దొంగతనం జరిగింది ఆయనఅధికార భవనంలోకి దొంగలు ప్రవేశించి ఒక ట్రాన్సిస్టరూ, ఒక నూరురూపాయల నోటు తీసుకుపోయినట్లు తెలుస్తోంది.

ఈ సందర్భంలో ఇద్దరుఅనుమానితులను ప్రశ్నించడం జరిగిందనీ, దర్యాప్తు జరుపుతున్నట్టు తిరువనంతపురం నగర పోలీసు కమిషనర్ వెలువరించిన ప్రకటనలో తెలియజేయబడింది. పోలీసు కుక్కలను ఉపయోగిస్తున్నట్టు ఈ ప్రకటన తెలియజేసింది. వేలిముద్రల నిపుణుల సాయంకూడా తీసుకుంటున్నారు.

4 వ అణు విద్యుత్ కేంద్ర నిర్మాణానికి నిర్ణయం

లక్నో, జూన్ 7

బులంద్‌షార్‌కు 50 మైళ్ళ దూరంలో గంగానది ఒడ్డున నరోరావద్ద రు. 1100 కోట్లఖర్చుతో 4 వ అణు విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తారు.

అణుశక్తి కమిషన్ సిఫారసులను పరిశీలించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం పై మేరకు నిర్ణయం తీసుకొని, ఆ విషయాన్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి కూడా తెలిపింది.

ప్రధాని శ్రీమతి గాంధీ త్వరలో పై విషయమై లాంఛనప్రాయంగా ప్రకటనచేస్తారు.

నరోరా అణువిద్యుత్ కేంద్ర నిర్మాణం పూర్తిగావడంతో ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ కొరత తీరుతుంది.

డిగ్రీలు తీసుకొనేందుకు ఇంజనీరింగు విద్యార్థుల నిరాకరణ

అనంతపురం, జూన్ 6

ఇంజనీరింగు కాలేజీ వార్షికోత్సవ సందర్భంలో విద్య పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీలనుయివ్వడం జరిగింది అయితేడిగ్రీలు తీసుకోవడానికి ప్యాసైన వారిలో ఒక్క విద్యార్థి గూడా హాజరు కాలేదు.

ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ఈ వార్షికోత్సవ సందర్భంలో డిగ్రీలు యిచ్చారు. ఏఒక్క విద్యార్థీ హాజరు కాకపోవడంతో ప్రిన్సిపాల్ వాటిని తీసుకొన్నారు. డిగ్రీలు విద్యార్థులకు పోస్టులో పంపుతామని ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. రెడ్డి ప్రసంగిస్తూ అన్నారు.

విజయవాడ ప్రజాశక్తినగర్‌లో అగ్నిప్రమాదం జరిగిన సందర్భంగా మంచినీటికై గంటల తరబడి వేచియున్న ప్రజలు

పార్లమెంట్ కమిటీచే రైల్వే వర్క్‌షాపు సందర్శన

హైదరాబాద్, జూన్ 7

పార్లమెంటు సభ్యులు శ్రీ ఆర్. కె. సిన్హా అధ్యక్షతనగల రైల్వే కన్వెన్షన్‌కమిటీ సభ్యులు నిన్న ఉదయం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన లాలాగూడ వర్క్‌షాపును స్క్రాప్‌డిపోను చూశారు.

ఈ కమిటీలో వున్న మిగిలిన పార్లమెంటు సభ్యులు శ్రీ మద్ది సుదర్శనం, ఎ బి. వాజ్‌పాయ్, టి. వి. ఆనందన్, పితాంబర్‌దాసు, హెచ్.డి. మాలవ్యా, ఎం. కళ్యాణసుందరం. ఎం. దేవికన్‌లు వున్నారు.

చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ హెచ్. ఆర్. చోప్రా తదితర అధికారులు మొత్తం వర్క్‌షాపును చూపించారు. తరువాత సవివరమైన చర్చలు జరిపారు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ థామస్ ఈ కమిటీ సభ్యులకు విందిచ్చారు.

ఐరాసలో అరబ్ దేశాల ఫిర్యాదు

ఐరాస, జూన్ 8

లెబనాన్‌పై ఇజ్రాయిల్ తన బెదిరింపులను కొనసాగిస్తున్న దృష్ట్యా పశ్చిమాసియా పరిస్థితి ప్రమాదకరంగా తయారయిందని 18 అరబ్ దేశాలు నిన్న ఐరాసకు ఫిర్యాదు చేశాయి.

జూన్ నెలకు భద్రతా సంఘం అధ్యక్షులయిన లాజర్ మాజసోవ్ (యుగోస్లావియా రాయబారి)కి ఫిర్యాదు అందజేశారు.

గత కొద్ది రోజులుగా ఇజ్రాయిల్ తమ గగన తలాన్ని అతిక్రమించిందని లెబనాన్ నిన్న ఐరాసలో ఫిర్యాదు చేసిందని టాస్ వార్తా సంస్థ తెలిపింది.

ఐరాసకు పాక్ లేఖ

ఐరాస, జూన్ 8

జమ్మూకాశ్మీర్‌లో కాల్పుల విరమణరేఖ ప్రక్కన భారతభూభాగంలో ఐరాససైనికపరిశీలకులచే కార్యక్రమాలను తిరిగిప్రారంభించేటట్లు చేయాలని పాకిస్తాన్ ఐ. రా. స. ను కోరింది.

పాక్ శాశ్వత ప్రతినిధి ఈ విషయమై ఐ. రా. స. ప్రధాన కార్యదర్శికి ఒక లేఖ వ్రాశారు.

బాల్మెర్‌లారె కంపెనీ స్వాధీనం

బొంబాయి, జూన్ 6

బాల్మెర్‌లారె కంపెనీ మేనేజిమెంటును ఇండియన్ ఆయిల్ అనుబంధసంస్థ అయిన ఇండో- బర్మా పెట్రోలియం కంపెనీ ఒక ఒప్పందం మేరకు నేడు స్వాధీనం చేసుకున్నదని ఇండియన్ ఆయిల్ సంస్థ ప్రకటించింది.

బాల్మెర్ కంపెనీలో ఇదివరకే ఇండో- బర్మా పెట్రోలియం కంపెనీకి చాలా ఎక్కువ వాటాలువున్నాయి. ఇపుడు జరిగిన ఒప్పందం తరువాత ఈ కంపెనీలోని 3/4 వంతుల వాటాలు ఇండో - బర్మా పెట్రోలియం కంపెనీ క్రిందికి వచ్చాయి.

నిరుద్యోగులకు ఉపాధి పథకం

హైదరాబాద్, జూన్ 8

నిరుద్యోగులుగావున్న అనేక మందికి ఉపాధికల్పించే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది.

ఈ విషయాన్ని నిన్న పత్రికా గోష్టిలో ఆర్థిక మంత్రి శ్రీ ఎ. భగవంతరావు ప్రకటిస్తూ యీ పథకానికి రు. 15 కోట్లు వ్యయమవుతుందన్నారు. ఈ ఖర్చులో వీవర్లకు రు. 25 లక్షలు, గొర్రెల కాపర్లకు రు. 20 నుండి 25 లక్షలు, మత్స్యకారులకు రు. 20 లక్షలు. గీత కార్మికులకు రు. 25 నుండి 30 లక్షలు వ్యయమవుతుంది.

ఈ రు. 15 కోట్లను ఎలా సేకరించాలన్నది ప్రభుత్వ పరిశీలనలో వున్నదని శ్రీ భగవంతరావు అన్నారు. రాష్ట్రంలో రు. 15 కోట్లు లభించే అవకాశం లేకపోతే మొత్తం సమస్యను ప్రధానమంత్రివద్ద వుంచటం జరుగుతుందని తెలిపారు.

శాంతి చర్చలకై థో డిమాండ్

పారిస్, జూన్ 8

మే 4 న అమెరికా, కీలుబొమ్మ ప్రభుత్వాలు భగ్నంచేసిన శాంతిచర్చలు తిరిగి ప్రారంభించాలని వియత్నాం వర్కర్స్‌పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు నిన్న ఇక్కడ డిమాండ్ చేశారు.

దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ 3 వ వార్షికోత్సవం సందర్భంగా ఒక పత్రికాగోష్టిలో ఆయన మాట్లాడారు.

అమెరికాతో ప్రైవేటు చర్చల కొనసాగింపుకు ఆయన సుముఖత తెలిపారు. నూతన ప్రతిపాదనలను అమెరికా చెయ్యాలని చెప్పారు.

కేరళ ప్రభుత్వం పనితీరుపట్ల సంతృప్తి

కొచ్చిన్, జూన్ 7

కేరళలో ఐక్యసంఘటన - కాంగ్రెసు పార్టీల మంత్రివర్గం పనితీరుపట్ల కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ యన్. కె. కృష్ణన్ సంతృప్తిని ప్రకటించారు.

కేరళ కమ్యూనిస్టుసమితి రెండు రోజుల సమావేశంలో పాల్గొని ఢిల్లీ వెళుతున్న శ్రీ కృష్ణన్ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ మంత్రివర్గ భాగస్వామ్యపార్టీల మధ్య చీలికలు తీసుకురావటం ద్వారా ప్రభుత్వాన్ని కూలద్రోయాలని మార్క్సిస్టు పార్టీ యితర పార్టీలు చేసిన ప్రయత్నాలు విజయవంతం కాలేదని ఆయన అన్నారు.

అమెరికా, యూరప్‌లలో ఏంజెలా పర్యటన

న్యూయార్క్, జూన్ 8

తన విడుదలకై ప్రపంచ వ్యాప్తంగా పోరాటం సాగించిన సంస్థల ప్రతినిధులను కలుసుకునేందుకు అమెరికా ప్రజా నాయకురాలు కుమారి ఏంజెలా డేవిస్ త్వరలో అమెరికా, యూరప్‌లలో పర్యటించనున్నారని టాస్ వార్తాసంస్థ తెలిపింది

కాలిఫోర్నియాలోని శాన్‌జోస్‌లో ప్రస్తుతం ఆమె వుంటున్నారు. నిన్న శాన్‌జోస్ లోనే ఏంజెలా పై ప్రకటన చేశారు.

అమెరికా, యూరప్‌లలో పర్యటన అనంతరం అమెరికాలో రాజకీయ ఖైదీలను గురించి అభ్యుదయవాదుల హక్కుల రక్షణకు ఒక సంస్థ ఏర్పాటు చేయగలనని ఏంజెలా డేవిస్ ప్రకటించారు.

కేంద్రంపై సిండికేట్ కార్యదర్శి విమర్శ

పూనా, జూన్ 8

ఒరిస్సాలో మంత్రివర్గాన్ని కూలద్రోయడానికి ఒరిస్సాముఖ్యమంత్రి ప్రభుత్వంనుంచి ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ కేంద్రంలోని అధికార పార్టీ అనైతిక పద్ధతులకు దిగజారుతున్నదని సిండికేట్ కార్యదర్శి శ్రీ రవీంద్రవర్మ నేడిక్కడ ఒక పత్రికా గోష్టిలో విమర్శించారు.

తమిళనాడ్, గోవాలలో కూడా ఇదే విధమైన ప్రయత్నాలు సాగుతున్నాయని ఆయన అన్నారు.

ఫిరాయింపులపై ప్రతిపాదించిన బిల్లును కేంద్ర ప్రభుత్వంలోనే పెట్టి ఉంచిందని, అన్ని రాష్ట్రాలలోనూ కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ బిల్లును లోక్‌సభ ఎదుటకు తీసుకవస్తారని ఆయన చెప్పారు.

డి. యస్. ఆర్. కాలేజి, భీమవరం

కాలేజి 28-6-72 న తిరిగి ప్రారంభించబడును

చెప్పబడు కోర్సులు :

I పగలు కోర్సు :
- (i) పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు: ఎకనమిక్స్, సోషల్ వర్క్‌లలో యం. ఎ. యం. ఎ. సోషల్ వర్క్‌కు ఏ గ్రాడ్యుయేట్ అయినా దరఖాస్తు చేయవచ్చును. ఎకనమిక్స్‌కు ఎకనమిక్స్ గ్రాడ్యుయేట్లు మాత్రమే దరఖాస్తు చేయాలి.
- (ii) బి. ఎ; బి. కాం; బి. యస్. సి. మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు.
- (iii) రెండు సంవత్సరాల ఇంటర్ మీడియేట్.

II సాయంత్రపు కోర్సులు:
- (i) బి. ఎ, బి. కాం. లలో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు.
- (ii) రెండు సంవత్సరాల ఇంటర్ మీడియెట్ (ఆర్ట్సులో మాత్రమే)

నిర్ణీత ఫారములో దరఖాస్తులు 19—6—72 నుండి తీసుకొనబడును. దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ కొరకు రు. 5/– స్వయంగా చెల్లించిగాని లేదా మనియార్డరు చేసిగాని కాలేజి ఆఫీసునుండి పొందవచ్చును. (పోస్టలు ఆర్డర్లు లేక స్టాంపులు అంగీకరించబడవు) స్వంత చిరునామా కల్గిన 10"×4" సైజు కవరుకు 50 పైసల స్టాంపులు అంటించి, ఏ కోర్సులోకి చేరవలెనో తెలియపరుస్తూ పంపాలి. అభ్యర్థులు ఒక గ్రూపు లేక కోర్సుకంటె ఎక్కువ దరఖాస్తు చేయదలంచినట్లయితే అభ్యర్థులు విడివిడిగా దరఖాస్తులు పెట్టుకోవాలి. అన్ని కోర్సులకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ 15—7—1972.

భీమవరం,
1—6—1972.

యం. రామకృష్ణారెడ్డి
ప్రిన్సిపాల్

నేడే (10-6-72) ఉదయం ఆటతో ప్రారంభం! గుడివాడ - భాస్కర్‌టాకీస్‌లో

2 వ వారం
క్రైం చిత్రాలనిర్మాణంలో రికార్డు సృష్టించి, సంచలాన్ని కలిగించి, విజయ విహారము చేస్తున్న సరికొత్త తరహా చిత్రం!
SR
యస్.ఆర్.కంబైన్స్
దర్శకత్వం: కె.యస్.ఆర్.దాస్
నిర్మాతలు: యస్.వి.సుబ్బరాజు-ఎమ్.కె.రాధ
ANNAPURNA అన్నపూర్ణా రిలీజ్
హంతకులు దేవాంతకులు
Rama Rao Arts
కథ : విజయబాపినీడు
మాటలు: దాసరి నారాయణరావు
కెమెరా: కన్నప్ప W.I.C.A.
సంగీతం: సత్యం
కళ: చలం
ఎడిటింగ్: నాయని మహేశ్వరరావు

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ,పబ్లిషర్ అండ్ ఎడిటర్ ... వెంకటేశ్వరరావు, ఎడిటర్ ... ముద్రణ: స్వతంత్ర ప్రింటర్స్, విజయవాడ-2... 1138/57